RNI Reg-No. 69176/96

# నేటి మనదేశం

తెలుగు దినపత్రిక

Published from Hyderabad, CIRCULATED THROUGHOUT TELANGANA STATE

సంపుటి :31 సంచిక 332 హైదరాబాద్ సంపాదకులు: కె.యస్.రంగశాయి సోమవారం 6-7-2026 పేజీలు :12 వెల: 1-00

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మరుతువు, జ్యేష్ఠ మాసం, తిథి॥షష్ఠి ఉ॥9.38, పూ.భా. మ॥12.55, వర్జ్యం రా॥10.28 - 12.03, దుర్ముహూర్తం మ॥12.29-1.21, శుభ సమయం మ॥1.30-3.00, రాహుకాలం ఉ॥7.30-9.00, సూర్యోదయం ఉ॥ 5.31, సూర్యాస్తమయం సా॥ 6.34 గం॥

## కేసీఆర్‌కు వారం రోజులు కాళేశ్వరం అప్పగిస్తే తెలంగాణ మొత్తానికి నీరు: కేటీఆర్



**భూపాలపల్లి, జులై 5:** కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి లక్ష క్యూసెక్కుల నీరు వృథాగా కిందికి పోతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బీడు భూములకు నీరు ఇవ్వాలని కేసీఆర్ ఆలోచన చేశారన్నారు. మహారాష్ట్రకు వెళ్లి అక్కడి ప్రభుత్వాన్ని ఒప్పించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించామని చెప్పారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్నెపల్లి పంప్‌హౌస్‌ను కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సందర్శించింది. అంతకుముందు పలుచోట్ల కేటీఆర్ కాన్వాయ్‌ను పోలీసులు అడ్డగించడంతో వారితో బీఆర్ఎస్ నేతలు వాగ్వాదానికి దిగారు. పంప్‌హౌస్‌ను పరిశీలించిన అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. "ఎన్నో అడ్డంకులు దాటుకుని కన్నెపల్లి పంప్‌హౌస్ వద్దకు వచ్చాం. రాజకీయంగా విమర్శించడానికి ఇక్కడికి రాలేదు. కేసీఆర్ నాలుగేళ్లలో 141 టీఎంసీల నిల్వ సామర్థ్యంతో కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేశారు. ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలు మినహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు ఈ ప్రాజెక్టు ద్వారా నీరు ఇవ్వొచ్చు. వర్షం పడకపోయినా కన్నెపల్లి వద్ద నీరు ఉంటుంది. కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టును వారం రోజులు అప్పగిస్తే తెలంగాణ మొత్తానికి నీరు అందిస్తారు. కన్నెపల్లికి రైతులు వచ్చి చూసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు.

## 'మెట్రో'పై తీసుకున్న నిర్ణయాల అమలేది?

### - కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ లేఖలు



**హైదరాబాద్, జులై 5:** హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుపై కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, మనోహర్‌లాల్ ఖట్టర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి వేర్వేరుగా లేఖలు రాశారు. గత నెల 23, 24 తేదీల్లో జరిగిన సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు అమలు కావడం లేదని వారి దృష్టికి తీసుకెళ్లారు. మెట్రో రైలుపై అధ్యయన బాధ్యతలు కేంద్ర ప్రభుత్వ నోడల్ ఏజెన్సీ ఎస్‌బీఐ క్యాప్స్‌కు అప్పగించాలని కోరారు. దీనికి సంబంధించిన షరతులు, విధివిధానాలను వెంటనే ఖరారు చేయాలన్నారు. మెట్రో మొదటి దశ స్వాధీనం, రెండో దశకు అనుమతుల్లో జాప్యం జరుగుతోందని కేంద్రమంత్రులకు రాసిన లేఖలో సీఎం పేర్కొన్నారు. ఈ జాప్యం వల్ల మెట్రో ఫేజ్-1 నిర్వహణలో రోజువారీ ఇబ్బందులు, అనిశ్చితి ఎదురవుతున్నాయన్నారు. ఫేజ్-2 డీపీఆర్‌ల ఆమోదం, నిధుల సమీకరణ ప్రక్రియలు ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. దీని ఫలితంగా ప్రాజెక్టు అమలు మరింత ఆలస్యం కావడంతో పాటు వ్యయం గణనీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు. కేంద్రమంత్రులు వ్యక్తిగతంగా చొరవ తీసుకోవాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు.

## ఉత్తర తెలంగాణకు రయ్ రయ్..!

### -ఎన్‌హెచ్-44ను కలిపే ప్రాజెక్టులో చకచకా పిల్లర్ల నిర్మాణం
### -క్షేత్రస్థాయిలో హెచ్‌ఎండీఏ పరిశీలన -త్వరలో శామీర్‌పేట కారిడార్ ప్రారంభం



**హైదరాబాద్, జులై 5:** హైదరాబాద్ ట్రాఫిక్ కష్టాలు తీర్చడంతోపాటు ఉత్తర తెలంగాణ జిల్లాలకు వేగవంతమైన ప్రయాణం కోసం ప్రభుత్వం చేపట్టిన రెండు భారీ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణ పనులు షురూ అయ్యాయి. ప్రస్తుతం ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, సిద్దిపేట జిల్లాల నుంచి నగర శివార్లకు చేరుకోవడం కన్నా... అక్కడి నుంచి నగరంలోని ప్రధాన ప్రాంతాలకు వెళ్లాలంటే చుక్కలు కనబడుతున్నాయి. ఐదారు కిలోమీటర్ల ప్రయాణానికి గంట, గంటన్నర పైనే పడుతోంది. శామీర్‌పేట, హకీంపేట మీదుగా సికింద్రాబాద్ వైపు వచ్చే వాహనాదారులు పీక్ అవర్‌లో నరకం చవిచూస్తున్నారు. ఈ రెండు కారిడార్ల నిర్మాణంతో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. ఇటీవల పనులు ప్రారంభం కావడంతో హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ ఆదేశాలతో అధికారుల బృందం పనులను మీడియాతో కలిసి శనివారం పరిశీలించింది. ఆయా ఏజెన్సీల ప్రతినిధులతో అధికారులు సమీక్షించారు. నిర్దేశించిన సమయంలో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ రెండు కారిడార్లతో ప్రయాణ సమయం 45-60 నిమిషాల నుంచి 10-15 నిమిషాలకు తగ్గనుంది. శామీర్‌పేట పరిసర ప్రాంతాలు అభివృద్ధి దిశగా దూసుకుపోనున్నాయి. సికింద్రాబాద్, కంటోన్మెంట్, శామీర్‌పేట ప్రాంతాలకు ఈ ప్రాజెక్టులు గేమ్ ఛేంజర్లుగా నిలుస్తాయని అధికారులు చెబుతున్నారు.

**భూగర్భ సొరంగ మార్గంతో..**

ఎంతో రద్దీగా ఉండే ప్యారడైజ్ జంక్షన్ నుంచి బాలంరాయ్ జంక్షన్, రాజీవ్‌గాంధీ విగ్రహం జంక్షన్, బేగంపేట రన్‌వే ఏరియా, బోయినపల్లి చెక్‌పోస్టు, డెయిరీఫాం వరకు 5.3 కి.మీ. కారిడార్ నిర్మిస్తున్నారు. ఇందులో 4.6 కి.మీ. మేర ఎలివేటెడ్ కారిడార్, బేగంపేట ఎయిర్‌పోర్టు రన్‌వే, విమానాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం లేకుండా 600 మీటర్ల భూగర్భ సొరంగ మార్గం ఉంది. ప్రస్తుతం పిల్లర్ల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే 20 పిల్లర్లు, 6 వయోడక్ట్‌ల పనులు చేపట్టారు. ఎయిర్‌పోర్టు వద్ద అండర్ టన్నెల్ పనులు చేపట్టేందుకు బాలంరాయ్ వద్ద ఏర్పాట్లు చేస్తున్నారు. రెండేళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ కారిడార్ కోసం ప్రభుత్వం భూసేకరణతో కలిపి రూ.1,487 కోట్లు వెచ్చిస్తోంది. ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట వరకు 18.14 కి.మీ.ల మరో ఎలివేటెడ్ కారిడార్‌కు సంబం ధించిన పనులు త్వరలో ఊపందుకోను న్నాయి. తిరుమలగిరి, అల్వాల్, హకీంపేట మీదుగా శామీర్‌పేట వద్ద ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుకు దీనిని అనుసంధానిస్తారు. ఇందులో 1.3 కి.మీ.ల ఓపెన్ అండర్‌పాస్ రానుంది. ఇది టివోలీ జంక్షన్, జనరల్ చౌదరి రోడ్డు, సికింద్రాబాద్ క్లబ్ జంక్షన్, విక్రంపురి వరకు కొనసాగుతుంది. అండర్‌పాస్‌కు ఇరువైపులా రెండు లేన్ల సర్వీసు రోడ్లు రానున్నాయి. అండర్‌పాస్ ముగిసిన తర్వాత అక్కడ నుంచి మళ్లీ ఫ్లైఓవర్ ప్రారంభమవుతుంది. హకీం పేట ఎయిర్‌పోర్టు వద్ద 400 మీటర్ల మేరకు అండర్ టన్నెల్, తూంకుంట వద్ద వీయూపీ చేపడుతున్నారు. రెండేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. దీనికోసం రూ.4,263 కోట్లు వెచ్చిస్తున్నారు.

## కమీషన్ల కోసమే ప్రాజెక్టుల నిర్మాణం

### -బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్




**హైదరాబాద్, జులై 5:** బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టులను రైతుల కోసం కాకుండా కమీషన్ల కోసమే నిర్మించిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. పదేళ్లలో ప్రాజెక్టుల పేరిట రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేశారన్నారు. కాళేశ్వరం డిజైన్ చేసింది.. కట్టింది.. కూలింది.. ఆ పార్టీ హయాంలోనేనని చెప్పారు. బీఆర్ఎస్ నేతలు కాళేశ్వరం పేరిట రూ.లక్ష కోట్లు నాశనం చేసి ఇప్పుడు నాటకాలాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన తప్పిదాల వల్లే మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు పనికిరాకుండా పోయాయన్నారు. సచివాలయంలో జలవనరులశాఖ అధికారులతో కలిసి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. "మూడు బ్యారేజీల్లో నీరు నిల్వ చేయొద్దని ఎన్‌డీఎస్‌ఏ చెప్పింది. ఫౌండేషన్‌లో లోపాలు ఉన్నాయని నిపుణులు తెలిపారు. నీరు నిల్వ చేస్తే మేడిగడ్డ కొట్టుకుపోతుందని.. భద్రాచలంతో పాటు పలు గ్రామాలు మునిగిపోతాయని ఇంజినీర్లు చెప్పారు. బీఆర్ఎస్ నేతల కక్కుర్తితో రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగింది. కమీషన్ల కోసమే ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చారు. ఎక్కువ ఖర్చు చేస్తే ఎక్కువ కమీషన్లు వస్తాయని భావించారు. ప్రాజెక్టు సరిగా నిర్మించి ఉంటే వినియోగించేందుకు మాకు అభ్యంతరం లేదు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గేట్లు దింపే పరిస్థితి లేదు. గేట్లు దింపి నీరు నిల్వ చేయకుండా ఎత్తిపోయలేం. ప్రాణహిత- చేవెళ్లపై రూ.11వేల కోట్లు ఖర్చు చేశాక ప్రాజెక్టును మార్చారు. రీడిజైనింగ్ చేసిన కొత్త ప్రాజెక్టు పూర్తికి రూ.1.20లక్షల కోట్లు అవసరమని కాగ్ ఆనాడే చెప్పింది" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు




## పనిలో ఉంటే.. పట్టేస్తున్నారు!

### -ఆపరేషన్ ముస్కాన్‌పై ఎస్పీ శరత్‌చంద్ర పవార్

**మిర్యాలగూడ, జులై 5:** బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలనే ఉద్దేశంతో పాటు బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రభుత్వం ఏటా 'ఆపరేషన్ స్మైల్', 'ఆపరేషన్ ముస్కాన్' పేరిట ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుంది. ఏటా జులై నెలలో ఆపరేషన్ ముస్కాన్‌ను నెల రోజుల పాటు నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం జిల్లాలో ఇప్పటికే ప్రారంభం కాగా ప్రత్యేక బృందాలు తనిఖీలు ముమ్మరం చేశాయి. జిల్లాలో 2015 నుంచి ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా ఈ ఏడాది జనవరి వరకు 23 కార్యక్రమాలు నిర్వహించగా మొత్తం 3,045 మంది బాల కార్మికులకు విముక్తి కలిగించారు. వీరిలో అత్యధికంగా బాలురు 2,476 మంది ఉండగా బాలికలు 569 మంది ఉన్నారు. ఆయా తనిఖీలో భాగంగా మొత్తం 980 కేసులు సైతం నమోదయ్యాయి. నెల రోజుల పాటు కొనసాగనున్న ఆపరేషన్ ముస్కాన్ కోసం పోలీస్, బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. డివిజన్ స్థాయిలో ఉండే ఈ కమిటీలో**(మిగతా 2లో)**

## గోదావరి పరివాహక ప్రాంత ప్రజల భద్రతలో రాజీ పడబోం

### -మంత్రి సీతక్క



**హైదరాబాద్, జులై 5:** కాళేశ్వరం అంశంపై బీఆర్ఎస్ డ్రామాలాడుతోందని మంత్రి సీతక్క విమర్శించారు. ఈ విషయంలో మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు, భద్రతే తమ ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమన్నారు. "మేడిగడ్డ బ్యారేజ్ అంశంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎస్ఏ) నివేదికనే ప్రభుత్వం అనుసరిస్తోంది. నిపుణులు అనుమతి ఇస్తేనే నీటిని ఎత్తిపోస్తాం. కాళేశ్వరం నిర్మాణంలో అనేక లోపాలు, అవినీతి కారణంగానే ఈ పరిస్థితి తలెత్తింది. మేడిగడ్డలో ప్రమాదం జరిగితే గోదావరి పరివాహక ప్రాంత గ్రామాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతుంది. రైతుల పేరుతో ప్రజలను బీఆర్ఎస్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోంది. గోదావరి పరివాహక ప్రాంత ప్రజల భద్రతలో ప్రభుత్వం ఎలాంటి రాజీపడబోదు. బీఆర్ఎస్ నేతలకు చిత్తశుద్ధి ఉంటే నిపుణుల కమిటీ ముందు వాదనలు వినిపించాలి" అని సీతక్క అన్నారు.

## హైవేపై ఘోర ప్రమాదం

### - నలుగురి మృతి




**చిట్యాల,జులై 5:** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందగా, ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. చెన్నై నుంచి హైదరాబాద్‌కు కారులో ఐదుగురు ప్రయాణిస్తుండగా.. పెద్దకాపర్తి శివారుకు రాగానే వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ఒడిశాకి చెందిన అర్షియా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు కారును బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా నుజ్జునుజ్జవడంతో అందులో ప్రయాణిస్తున్న నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారు డ్రైవింగ్ చేస్తున్న వీవీ ప్రసాద్ తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న చిట్యాల పోలీసులు, సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని క్రేన్ సాయంతో ధ్వంసమైన కారును తొలగించి, అందులో ఇరుక్కుపోయిన మృతదేహాలను అతి కష్టంమీద బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను నల్గొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో ప్రసాద్ భార్య, కుమారుడు, కుమార్తెతో పాటు ఆయన స్నేహితుడు ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. మృతుల వద్ద లభించిన ఆధార్ కార్డులు, ఇతర గుర్తింపు పత్రాల ఆధారంగా వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కాకినాడకు చెందిన వారు కాగా ప్రస్తుతం హైదరాబాద్ లోని నివాసం ఉంటున్నారని తెలిసింది. ఈ ఘటనపై చిట్యాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదంతో జాతీయ రహదారిపై కొంతసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడగా.. పోలీసులు, ఎన్‌హెచ్ఏఐ సిబ్బంది రాకపోకలను పునరుద్ధరించారు.

## పాక్ రక్షణ మంత్రికి మతి భ్రమించింది!

### -భారత్ స్ట్రాంగ్ కౌంటర్



**ఢిల్లీ,జులై 5:** పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్‌కు భారత్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. ఆయనకు మతి స్థిమితం లేదని, అందుకే ఏవేవో మాట్లాడుతున్నాడని వ్యాఖ్యానించింది. ఇటీవల ద్వీపదేశం సీషెల్స్‌లో పర్యటించిన ప్రధాని మోదీ.. ఆ దేశ అత్యున్నత ' గార్డియన్ ఆఫ్ ది బ్లూ హారిజన్' పురస్కారం అందుకున్న సంగతి తెలిసిందే. దీనిపై ఖవాజా ఆసిఫ్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అది రూపొందించుకున్న గౌరవం (కావాలని ఇప్పించుకున్న అవార్డు) అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. దీనిపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఆయనకు పనేం లేదని, అవగాహనలేని అంశాలపై అర్థరహితమైన వ్యాఖ్యలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నాడని వ్యాఖ్యానించింది. మతి భ్రమించి మాట్లాడుతున్నాడని విదేశాంగ శాఖకు చెందిన ఉన్నతాధికారులు కౌంటర్ ఇచ్చారు. ఇతరులపై అసూయ ఎప్పటికీ మంచి చేయదని, చెడును ప్రేరేపిస్తుందని అన్నారు. ముఖ్యంగా విద్వేషపూరిత ప్రసంగాలకు అలవాటు పడినవారిలో ఇది మరింత ఎక్కువగా ఉంటుందని చెప్పారు.

## ముంబయి అతలాకుతలం..!

### -ముకేశ్ అంబానీ కాన్వాయ్‌కి తప్పిన ప్రమాదం



**ముంబయి,జులై 5:** భారీ వర్షాలతో ముంబయి అతలాకుతలమైంది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. ఇంకా వర్షం కురిసే అవకాశం ఉండటంతో వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) అక్కడి ప్రజలను కోరింది. గడిచిన 24 గంటల్లో పలు చోట్ల 20 సెం.మీ వర్షపాతం నమోదు కాగా.. కొన్ని లోతట్టు ప్రాంతాల్లో 30 సెం.మీ వర్షపాతం నమోదైంది. మరోవైపు ముంబయిలోని కొన్ని ప్రాంతాల్లో మెట్రో, ప్రజా రవాణా సేవలు యథాతథంగా కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు. అయితే, మెట్రో సేవల్లో అంతరాయం ఏర్పడినట్లు స్థానికులు చెబుతున్నారు. వర్షం కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే హెల్ప్‌లైన్ నంబర్ 1916కి ఫోన్ చేసి చెప్పాలని బీఎంసీ అధికారులు సూచించారు. సముద్ర తీరప్రాంతంలో నివసించే ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. సముద్రపు అలలు 4.19 మీటర్ల ఎత్తున ఎగసిపడే అవకాశం ఉందని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. థానె, పాల్ఘర్, నవీ ముంబయి, పుణె ప్రాంతాల్లో పరిస్థితులు అధ్వానంగా తయారయ్యాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. మరికొన్ని చోట్ల రహదారులు నీట మునిగిపోయాయి. జలదిగ్బంధంలో చిక్కుకున్న వారిని అధికారులు, సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. విక్రోలిలో అత్యధికంగా 31.06 వర్షపాతం నమోదైంది.

**ముకేశ్ అంబానీ కాన్వాయ్ ఎదుట కూలిన వృక్షం**

ప్రముఖ వ్యాపార వేత్త ముకేశ్ అంబానీ భద్రతా కాన్వాయ్‌కి ప్రమాదం తప్పింది. పశ్చిమ శివారులోని బంద్రా ప్రాంతంలో ఓ భారీ వృక్షం కాన్వాయ్ ఎదుట కూలిపోయింది. దీంతో కాసేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అప్రమత్తమైన అధికారులు చెట్టును తొలగించి.. ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## నవజాత శిశువు మృతిపై ఆందోళన

### -అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



**జహీరాబాద్,జులై 5:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో నవజాత శిశువు మృతి చెందింది. ప్రసూతి సమయంలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే బిడ్డ ప్రాణాలు కోల్పోయినట్లు ఆరోపిస్తూ బాధిత కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. ఝరాసంగం మండలం పొట్‌పల్లికి చెందిన గర్భిణి మనోహరను మొదటి కాన్పు కోసం కుటుంబ సభ్యులు ఏరియా ఆసుపత్రిలో ఆదివారం చేర్పించారు. సాధారణ ప్రసవం జరిగినప్పటికీ.. శిశువు పుట్టగానే వైద్యులు, సిబ్బంది పట్టించుకోకుండా జాప్యం చేశారని బంధువులు ఆరోపించారు. బిడ్డ ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది పడుతున్నప్పుడు ఆక్సిజన్ పెట్టాలని కోరినా.. కాలయాపన చేయడంతోనే వైద్యం అందక చనిపోయిందన్నారు. విషయం తెలుసుకున్న జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ శివకుమార్ ఆసుపత్రికి చేరుకొని ఘటనపై ఆరా తీశారు. బాధిత కుటుంబంతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండకపోవడాన్ని తప్పుబడుతూ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. శిశువు మృతికి కారకులను గుర్తించి చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలోని వైద్యుల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు.

# రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలొస్తున్నాయ్...!

## - ఇక దళారుల దందాకు చెక్

**చిత్తూరు, జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రైవేట్ వ్యక్తులు, దళారుల దందా అరికట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఆయా జిల్లాల్లో భూములు, ఇతర ఆస్తుల క్రయ, విక్రయాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలున్నాయి. ఆయా రిజిస్ట్రేషన్ కార్యాలయాల వెలుపల ఉండే దళారులు చేసే అనధికార మామూళ్ల వసూళ్లతో వినియోగదారులు నష్టపోవడంతో పాటు, ప్రభుత్వ ఆదాయానికి కూడా భారీగా గండి పడుతోంది. వీటిని అధిగమించి, కక్షిదారులకు పారదర్శకత, అవినీతి రహిత సేవలు అందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాలతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ కొత్తగా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలు (ఆర్ఎస్‌కే) తీసుకొచ్చే ఆలోచన చేసింది. ఇందుకు సంబంధించి కార్యాచరణ కూడా మొదలైంది.

**ప్రభుత్వానికి ఆదాయ వనరు**

ప్రభుత్వానికి ఆదాయం అందించే శాఖల్లో స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖ ఒకటి. ఆయా జిల్లాల్లోని సబ్ రిజిస్ట్రారు కార్యాలయాల పరిధిలో ఏటా వేలాది రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. ఈ క్రమంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రైవేట్ వ్యక్తులు, దళారుల ప్రమేయం ఎక్కువగా ఉందని ప్రభుత్వం గుర్తించింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం ఎక్కువ కావడానికి సిబ్బంది కొరత కూడా కారణంగా తెలుస్తోంది. దీంతో రిజిస్ట్రేషన్లకు వచ్చే ఆయా ఆస్తుల వాస్తవికత, ప్రభుత్వ విలువ, మార్కెట్ విలువ తదితర అంశాలను ధ్రువీకరించేందుకు వీలుకాకుండా పోతోంది. వాస్తవానికి వివాదాస్పద ఆస్తుల క్రయ, విక్రయాలకు ఆయా సబ్ రిజిస్ట్రార్లు గాని, సబ్ రిజిస్ట్రార్ అనుమతించిన అధికారి గానీ నేరుగా ఆయా ఆస్తుల వద్దకు వెళ్లి తనిఖీ చేయాలి. తమ తనిఖీల్లో సంబంధిత ఆస్తుల వివరాలన్నీ సక్రమంగా ఉంటేనే ఆస్తుల క్రయ,విక్రయాలను చేయాల్సి ఉంటుంది. లేనిపక్షంలో వాటిని పెండింగ్ లో పెట్టే అధికారం సంబంధిత రిజిస్ట్రార్లకు ఉంది. అయితే ప్రస్తుతం ఎదురవుతున్న సిబ్బంది కొరత కారణంగా అలాంటి తనిఖీలు చేస్తున్న దాఖలాలు చేతి వేళ్ళ మీదనే లెక్కించుకోవచ్చు. సిబ్బంది కొరత, సమయాభావాల కారణంగా సబ్ రిజిస్ట్రార్లు సైతం దళారులు, డాక్యుమెంట్ రైటర్లు తయారుచేసిన క్రయ, విక్రయాల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించకుండానే మొక్కుబడిగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇలాంటి వాటికి చెక్ పెట్టడానికే ప్రభుత్వం ఆర్ఎస్‌కే వ్యవస్థను తీసుకొస్తోంది .



**కొత్త వ్యవస్థ పనితీరిలా..**

సరికొత్తగా ఏర్పాటు చేయనున్న రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల్లో పబ్లిక్ డాక్యుమెంట్ సిస్టమ్ ద్వారా దస్తావేజులు తయారు చేస్తారు. చలానా రూపంలో చెల్లింపులకు వీలుంటుంది. రిజిస్ట్రేషన్ల కోసం స్లాట్ బుక్ చేస్తారు. క్రయ, విక్రయదారులు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి కేవైసీ వంటివి పూర్తి చేసుకుంటే రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభంగా పూర్తయ్యే వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్య పద్ధతిలో వీటిని నిర్వహించాల్సి ఉంటుంది. భాగస్వామిని ఎంపిక చేసి సిబ్బందిని నియమించే పనిలో సంబంధిత శాఖాధికారులు బిజీగా ఉన్నారు. త్వరలోనే ఈ వ్యవస్థ కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. ఈ వ్యవస్థ ప్రారంభమైతే ఒక్కో దస్తావేజు తయారీకి గరిష్టంగా రూ.2 వేలు వరకు వసూలు చేయనున్నారు. అదే క్రమంలో అవినీతి అక్రమాలకు చెక్ పెట్టడంతో పాటు, కక్షిదారులు, అధికారులకు సమయం ఆదాయే అవకాశం ఉంటుంది.

# మెగా రక్తదాన శిబిరం విజయవంతం



**పలమనేరు, జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఐఎంఏ పలమనేరు బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆదివారం సాయిరాం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం అత్యంత విజయవంతంగా నిర్వహించారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ ఎన్‌హెచ్ఆర్ సిసిఎఫ్, హెల్పింగ్ హ్యాండ్స్ సహకారంతో నిర్వహించిన ఈ సేవా కార్యక్రమానికి వైద్యులు, యువత, స్వచ్ఛంద సేవకులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, ప్రజలు విశేషంగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉదయం ప్రారంభమైన ఈ రక్తదాన శిబిరంలో ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం విశేషంగా నిలిచిందన్నారు. ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసూతి సమయంలో అధిక రక్తస్రావానికి గురయ్యే మహిళలు, క్యాన్సర్, థలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ప్రతి యూనిట్ రక్తం ప్రాణాధారంగా నిలుస్తుందని వివరించారు. కార్యక్రమానికి ఐఎంఏ పలమనేరు బ్రాంచ్ అధ్యక్షులు డా.ఇ.యుగంధర్ నాయకత్వం వహించారు. భవిష్యత్తులో కూడా మరింత పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ఐఎంఏ పలమనేరు బ్రాంచ్ ముందుకు సాగుతోందని డా.ఇ.యుగంధర్ తెలిపారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి రక్తదాతకు, వైద్యులకు, స్వచ్ఛంద సేవకులకు, సహకరించిన సంస్థలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు సమిష్టి కృషి అవసరం

## - తులసినాథం నాయుడు



**పలమనేరు,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలుగు భాషా సంస్కృతుల పరిరక్షణకు అందరూ సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పి.తులసినాథం నాయుడు అన్నారు. ఆదివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరం నాల్గవ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు భాషా రక్షణకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. అభివృద్ధి చెందిన దేశాలన్నింటిలో మాతృభాషా మాధ్యమంలోనే విద్యా బోధన సాగుతోందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు మాధ్యమాన్ని పునరుద్ధరించాలన్నారు. తమిళనాడు తరహాలో భాషా సంస్కృతల రక్షణకు ప్రభుత్వాలు కృషి చేసినప్పుడే మనగలుగుతాయన్నారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ రజనీ బృందం చేసిన నృత్యాలు అందరిని అలరించాయి. జాతీయస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరచిన 50 మంది విద్యార్థులకు,100కు పైగా పద్యాలు చెప్పిన 15 మంది విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బంగారు పతకాలు, జ్ఞాపికలు, పుస్తకాలు బహుమతులుగా అందించారు. నృత్యం చేసిన వారిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పుష్ప, కోశాధికారి పైనేని మురళి, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, మాధవరెడ్డి, విమల, నీలిమ, గిరిధర మూర్తి, పురంధర్, నరసింహులు, నవీన్, జయలక్ష్మి, రమ్య, ఇందిర, రాజశేఖర్, తిమ్మప్ప నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలలో ప్రవేశానికి అడ్మిషన్లు

**పలమనేరు,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పాలిటెక్నిక్ కాలేజీ సమీపం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎం.ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. 2026-2027 విద్యా సంవత్సరానికి గాను 5 తరగతి, జూనియర్ ఇంటర్ ప్రవేశాల కోసం వోసిబి1, ఎస్టి బి1, బీసీ-సి-4 ఐదవ తరగతిలో 6 సీట్లు ఖాళీలు ఉన్నాయని, జీతీ. ఎంఈసి నందు ఎస్సీ-18, బిసి-4 ఎస్టి-3, బిసి-1, ఓసి-1 మొత్తం ఖాళీలు జేఆర్. ఎంఈసి నందు 27 ఖాళీలు ఉన్నాయని విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం పాఠశాల కార్యాలయాన్ని సంప్రదించాలి సూచించారు.

# దక్షిణ భారత ఫార్మకాలజీ క్విజ్‌లో ప్రతిభకు పట్టం

## - 'ఆర్ఎక్స్ రేస్-2026' విజేతలకు బహుమతులు
## - విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే వేదిక: డా.నితిన్ నాగర్కర్



**చిత్తూరు,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** వైద్య విద్యార్థుల్లో ఫార్మకాలజీపై శాస్త్రీయ అవగాహన, విశ్లేషణాత్మక ఆలోచన పెంపొందించే లక్ష్యంతో అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఏఐఎంఎస్ఆర్)లో నిర్వహించిన 'ఆర్ఎక్స్ రేస్-2026' దక్షిణ భారత ఫార్మకాలజీ క్విజ్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి చెందిన 51 జట్లు పోటీపడగా, బెంగళూరులోని పీఈఎస్ మెడికల్ కాలేజీ తొలి బహుమతిని కైవసం చేసుకుంది. బెంగళూరులోని పీఈఎస్ మెడికల్ కాలేజీ జట్టు తొలి బహుమతిని, బెంగుళూరులోని ఎంవిజి మెడికల్ కాలేజీ జట్టు ద్వితీయ బహుమతిని, పీఈఎస్ మెడికల్ కాలేజీ మరో జట్టు తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నాయి. బహుమతి ప్రదానోత్సవా నికి ది అపోలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ (డా.) నితిన్ ఎం. నాగర్కర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలను అభినందించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫార్మకాలజీ క్లినికల్ మెడిసిన్‌కు పునాదిగా నిలిచే ప్రధాన విభాగమని పేర్కొన్నారు. దక్షిణ భారత స్థాయి పోటీలు విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, క్లినికల్ ఆలోచనా విధానం, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. మందుల సురక్షిత వినియోగం, వాటి దుష్ప్రభావాలపై సమగ్ర అవగాహన ప్రతి వైద్యునికి అత్యవసరమని సూచిం చారు. ఫార్మకాలజీ విభాగాధిపతి డా. సచిదానంద అడిగా ఎం.ఎన్. మాట్లాడుతూ, పాఠ్యపుస్తకాలకు అతీతంగా విజ్ఞానా న్ని పెంపొందించడం, క్లినికల్ ఆలోచనా విధానాన్ని పెంపొందించడం లక్ష్యంగా దక్షిణ భారత రాష్ట్రాలకు చెందిన ద్వితీయ ఎంబీబీఎస్ విద్యార్థుల కోసం ఈ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఫార్మకాలజీ పాఠ్యాంశంపై నిర్వహించిన ప్రిలిమినరీ ఎంసీక్యూ పరీక్షలో ప్రతిభ కనబరిచిన ఆరు జట్లు తుది రౌండ్‌కు అర్హత సాధించాయని, అనంతరం విజేతలను ఎంపిక చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ఏఐఎంఎస్ ఆర్ డీన్ డా. రమ్యా రామకృష్ణన్, అసోసియేట్ డీన్ (రిసెర్చ్) డా. ఉషా ఎస్. అడిగ, ఫార్మకాలజీ విభాగాధిపతి డా. సచిదానంద అడిగా ఎం.ఎన్., ప్రొఫెసర్ డా. ఎస్. శివచంద్ర రాజు, నిర్వహణ కమిటీ సభ్యులు డా. మహ్మద్ అబ్రార్, డా. గంధం రవి, డా. భవ్య లేఖ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేతో ఉంగుటూరు ఎమ్మెల్యే భేటీ



**పలమనేరు,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** శాసనసభ్యులు అమర్నాథరెడ్డిని ఆయన స్వగృహంలో పశ్చిమగోదావరి జిల్లా ఉంగుటూరు శాసనసభ్యులు, జనసేన పార్టీ జిల్లా అబ్జర్వర్ ధర్మరాజు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి ఏర్పాటు చేసిన అల్పాహార విందులో పాల్గొన్న ధర్మరాజు, ఆత్మీయంగా ముచ్చటించారు. అనంతరం రాష్ట్ర రాజకీయ పరిణామాలు, జిల్లాలో పార్టీ బలోపేతం, కూటమి ప్రభుత్వ సంక్షేమం--అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజలకు ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా చేరేలా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ, సమన్వయంతో ప్రజాసేవలో ముందుకు సాగాలని వారు అభిప్రాయపడ్డారు. అంతకుముందు ఎమ్మెల్యే ధర్మరాజు తన అనుచరులతో కలిసి పలమనేరు మండలంలోని ముసలిమడుగులో ఉన్న ఎలిఫెంట్ క్యాంపును సందర్శించారు. అక్కడ ఏనుగుల సంరక్షణ, సహజ వాతావరణాన్ని పరిశీలిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల శ్రీనివాసులు, జనసేన జిల్లా వైస్ ప్రెసిడెంట్ పూల ప్రభాకర్, జిల్లా సెక్రటరీలు పూల చందుకుమార్, దేవినేని యశ్వంత్, పూల చైతు, కార్పొరేటర్లు పూర్ణ, వెంకటేష్, జనసేన నాయకులు దిలీప్ కుమార్, ఆకుల గజేంద్ర, హరీష్, జిల్లేడు అరుణ్, జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో పీ4 విజయగాథ

## - 761 పేద కుటుంబాలకు జీవనోపాధి

**కుప్పం, జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పేదరిక నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట్‌నర్‌షిప్) కార్యక్రమం కుప్పం నియోజకవర్గంలో విజయవంతంగా అమలవుతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలకు స్థిరమైన జీవనోపాధి కల్పించి, వారి ఆర్థికాభివృద్ధికి చర్యలు చేపడుతున్నారు. 2025 మార్చి 30న ఉగాది సందర్భంగా పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించగా, అదే ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన సర్వేలో కుప్పం నియోజకవర్గంలో 8,904 బంగారు కుటుంబాలను గుర్తించారు. అనంతరం జూన్‌లో ముఖ్యమంత్రి 250 కుటుంబాలను దత్తత తీసుకోగా, ఆగస్టులో మార్గదర్శకులను గుర్తించి, యువ ప్రొఫెషనల్‌ను నియమించారు. అక్టోబర్‌లో ప్రతి మండలానికి స్వచ్ఛంద సంస్థలను కేటాయించి కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. 2026 జూలై నాటికి రూ.5.29 కోట్ల కార్పొరేట్ సామాజిక బాధ్యత (సిఎస్ఆర్) నిధులను సమీకరించి, 761 కుటుంబాలకు జీవనోపాధి అవకాశాలు కల్పించారు. మిగిలిన కుటుంబాలకు కూడా రాబోయే 6 నుంచి 10 నెలల్లో ప్రయోజనాలు అందించేలా కార్యాచరణ కొనసాగుతోంది. చిత్తూరు జిల్లాలో మొత్తం 67,547 బంగారు కుటుంబాలు గుర్తించగా, వాటిలో 8,904 కుటుంబాలు కుప్పం నియోజకవర్గంలోనే ఉన్నాయి. జిల్లాలో జరిగిన మొత్తం 38,844 దత్తతల్లో కుప్పం వాటా 8,904 (23 శాతం) కావడం విశేషం. పీ4 కార్యక్రమం కింద ఇప్పటివరకు 444 కుటుంబాలకు పాల పశువుల పెంపకం, 155 కుటుంబాలకు గొర్రెలు-మేకల పెంపకం, 48 కుటుంబాలకు కుట్టు, వస్త్ర వ్యాపారం, 53 కుటుంబాలకు రిటైల్ దుకాణాలు, 17 కుటుంబాలకు ఆహార వ్యాపారాల ఏర్పాటు కోసం సహాయం అందించారు. అదనంగా పండ్లు, కూరగాయల వ్యాపారం, వాహన రవాణా, ఇనుము పనులు, చికెన్ సెంటర్లు, కొబ్బరి వ్యాపారం, మెకానిక్ సేవలు తదితర రంగాల్లో కూడా లబ్ధిదారులకు చేయూత అందించారు. ఈ జీవనోపాధి కార్యక్రమాల ద్వారా లబ్ధిదారులు నెలకు రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు స్థిర ఆదాయం పొందే అవకాశం ఏర్పడుతోందని అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి దత్తత తీసుకున్న 250 కుటుంబాలతో నేరుగా అనుసంధానం కోసం ప్రత్యేక మొబైల్ అప్లికేషన్‌ను కూడా అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. పీ4 కార్యక్రమం ద్వారా కుప్పం నియోజకవర్గాన్ని పేదరిక నిర్మూలనలో రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# పనిలో ఉంటే.. పట్టేస్తున్నారు..!

ఒక ఎస్సైతో పాటు నలుగురు పోలీస్ సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది సైతం సభ్యులుగా ఉంటారు. ఈ బృందాలు వీరికి కేటాయించిన ప్రత్యేక వాహనాల్లో నిరంతరం తనిఖీలు చేస్తూ బాల కార్మికులు పట్టుబడితే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేస్తారు. కేసు తీవ్రతను బట్టి యజమానులకు జరిమానాలు వంటి శిక్షలు విధిస్తారు. జిల్లాలోని ప్రధాన పట్టణాలతో పాటు పలు మండల కేంద్రాల్లో అనేక పని ప్రదేశాల్లో బాల కార్మికులు అధికంగా ఉంటున్నారు. వీటిలో ప్రధానంగా ఇటుక బట్టీలు, కిరాణా దుకాణాలు, మెకానిక్ షాపులు, హోటళ్లు, టీ స్టాళ్లు, నిర్మాణ స్థలాలు, పలు దుకాణాల్లో అధిక మంది బాల కార్మికులు పని చేస్తున్నారు. అధికారులు వీటిలో తనిఖీలు చేపడుతూ యజమానులపై కేసులు నమోదు చేస్తున్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగంగా ఏటా జులై నెలలో నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ కోసం సంయుక్త తనిఖీ బృందాలను ఏర్పాటు చేశాం. వీరు హోటళ్లు, టీస్టాళ్లు, వర్క్‌షాపులు, గ్యారేజీలు, నిర్మాణ స్థలాలు, పరిశ్రమలు, వ్యాపార సంస్థలు తదితర పని ప్రదేశాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారు. బాల కార్మికులను నియమించుకునే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటాం. అవసరమైతే పీడీ యాక్టు సైతం నమోదు చేస్తాం.

# లయన్స్ క్లబ్‌చే మాతృమూర్తులకు బేబి కిట్ల పంపిణీ



**వి.కోట,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మండల పరిధిలోని కమ్యూనిటీ ఆసుపత్రిలోని మాతృ మూర్తులకు అంతర్జాతీయ సేవా సంస్థ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం తన సేవా కార్యక్రమాలను ఉద్ధృతం చేసింది. ఆదివారం ఉదయం స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలోని బాలింతలకు బేబి కిట్లు, అల్పాహారం, పాలు, పళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ బివి తుకారాం మాట్లాడుతూ... మానవసేవ మాధవసేవలకు సమాన ప్రాధాన్యమిస్తూ, శైశవ దశలోనే సేవాభావాన్ని అలవర్చడమే తమ లక్ష్యమని అన్నారు. సెక్రటరీ ఆర్ రమేష్ బాబు మాట్లాడుతూ... ప్రతినెలా 5వ తేదీ ఆరు సంవత్సరాలుగా క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని మాతృమూర్తులకు ఉపయోగపడే వస్తువులు అందిస్తున్నామని, రాబోయే లయనిస్టిక్ సేవా సంవత్సరంలో మరిన్ని వినూత్న సేవా కార్యక్రమాలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రెజరర్ హర్ష, వైస్ ప్రెసిడెంట్ ఏఎస్‌పి చౌదరి, హరి, తీర్థంకర్, చంద్రశేఖర్, క్లబ్ అడ్మిన్ పునీత్ కుమార్, జనార్ధన్ నాయుడు, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE M.A.C.T-CUM-I ADDL CHIEF JUDGE: CITY CIVIL COURTS AT: SECUNDERABAD.**
**M.V.O.P.NO: 567 of 2025**
**NOTICE**

Putta Renuka v. Ameerpet Balreddy & others

To,

1.Ameerpet Bal Reddy, S/o. Laxma Reddy Aged Major years, Occ: Driver 5-6, Krishna Nagar Colony, APHB Colony, Moula Ali, Hyderabad

2. Banala Manindar Reddy, S/o Banala Bujanga Reddy, Aged Major, Occ: Business 3-5-6, 2-41/1, Thumkunta, Shamirpet, Rangareddy. Hyderabad-500078

WHEREAS the Petitioner have filed the above case against you for compensation under M.V Act and Rules and the same is posted for your appearance on 06.07.2026.

Hence, you are requested to appear before the said Hon'ble Court, at 10.30 AM either in your person or through your Advocate on the said date, otherwise, the matter will be decided in your absence.

**BY ORDER**
**COUNSEL FOR PETITIONER**

**M/s P.Srinivas,**
**M. Dhanalakshmi**
**N. Raju naik**
**K. Sneha**
**M. Sreelatha**
**ADVOCATES**
**H.NO.6-18/1, "SHREE" NIVAS, Sreeram Nagar Colony. Anupuram, Kapra Hyderabad-500 062.**
**Mobile: 9246365011.**

## నేటి మనదేశమ్ సంపాదకీయం

# సర్ పక్రియకు రాజకీయ పార్టీలే సహకరించాలి!

సర్ ప్రక్రియతో ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ పార్టీలు కంగారు పడుతున్నాయి. ఇబ్బడిముబ్బడిగా ఉన్న మద్దతుదారుల ఓట్లు పోతాయన్న భావనలో ఉన్నారు. ముఖ్యంగా ఆంధ్రావారిలో చాలామందికి తెలంగాణలో ఓటు ఉంది. దీనిపై వారు ఆందోళన చెందుతున్నారు. రెండు ఓట్లు ఉంటే తొలగించడం ఖాయం. అలాగే హైదరాబాద్, విజయవాడ లాంటి తదితర పట్టణాల్లో ఉన్నవారికి కూడా అటు సొంతూళ్లు, ఇక్కడా ఓట్లు ఉన్నాయి. వీటిని తొలగిస్తే ఎలా అన్న ఆందోళనలో ఉన్నారు. అన్నింటికి మించి పాతబస్తీ లోనే ఎక్కువ గందరగోళం కనిపిస్తోంది. ఇక్కడ తిష్టవేసిన రోహింగ్యాలతో పాటు, ఇతర దేశాల వారిని గుర్తించడం కొంచెం కష్టమే. ఇకపోతే అధికారులు రోజువారీ సమీక్ష చేస్తూ సర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటి వరకు ఎక్కడా ఎలాంటి పొరపాట్లు రాలేదు. నకిలీ ఓట్లను నిరోధించేందుకు పక్కాగా ఓ వ్యవస్థ అంటూ లేదు. ఆధార్, పాన్ కార్డులకు పర్మినెంట్ నంబర్ ఉంటోంది. కానీ ఓటుకు అలాంటిదేమీ లేదు. అలాంటి పక్కా వ్యవస్త ఉంటే తప్ప ఎన్నిసార్లు సర్ ప్రక్రియ చేపట్టినా నకిలీ ఓట్లు తొలగింపు అసాధ్యమే. ఇకపోతే ఇల్లుమారిన లేదా, చనిపోయిన వారి ఓట్లను ఎలా తొలగిస్తారన్నది కూడా ప్రశ్నే. ఇదిలావుంటే అన్ని రాజకీయ పార్టీలు సమావేశాలు పెట్టి తమ కార్యకర్తలను అప్రమత్తం చేస్తున్నాయి. ఓట్లు తొలగిపోకుండా చూడాలని జాగ్రత్తలు చెబుతున్నాయి. అందుకు బూత్‌లెవల్లో శిక్షణ కూడా ఇచ్చారు. ఓ వైపు ఈ ప్రక్రియ కొనసాగుతుండగానే సమావేశాలు కొనసాగుతున్నాయి. దీనిని బట్టి రాజకీయ పార్టీల్లో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. నకిలీ ఓట్లను తొలగించే విధానాన్ని కేంద్ర ఎన్నికల సంఘం సర్ ద్వారా గత కొన్నేళ్లుగా సంస్కరిస్తోంది. ఇది కొత్తగా బిజెపి ఏలుబడిలో తీసుకువచ్చిందేమీ కాదు. గతంలో యూపిఎ హయాంలోనూ సర్ ప్రక్రియ సాగింది. అయితే అప్పట్లో తూతమంత్రంగా సాగడంతో ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. 'సర్' పక్రియ చట్టబద్ధమేనని, కానీ వాటి కోసం అవలంబించే పద్ధతుల్లో మార్పులు తెచ్చుకోవాలని ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం అన్ని రాజకీయ పార్టీలకు, కేంద్ర ఎన్నికల సంఘానికి హితవు చెప్పింది. ఓటు హక్కు ఒకటే యువత భవిష్యత్‌ను నిర్మించుకునేందుకు ఉన్న ఏకైక ఆయుధమని నమ్ముతుంటాం. ఓటు ఉంటేనే నేతలు ఉంటారు. అధికారం ఉంటుంది. అందుకే ఓట్ల కోసం అభ్యర్థులు, పార్టీలు డబ్బులు విరజిమ్మడం ద్వారా అధికార పీఠం దక్కించుకునేందుకు నానా గడ్డీ కరుస్తుంటారు. ఇప్పుడు సర్ ప్రక్రియ ద్వారా తమవారి ఓట్లు పోకుండా జాగ్రత్త పడడం ఇందులో భాగమే. ప్రజాస్వామ్యంలో ధనస్వామ్యం చొరబడిన తరవాత ప్రజాస్వామ్యం ఇప్పుడు వికటిస్తున్నది. ఈ పరిస్థితుల్లో 'ఓటు' దుర్వినియోగం అవుతోంది. డబ్బులు పెట్టి ఓట్లు కొనసడం అలవాటు చేసుకున్నారు. దొంగ ఓట్లతో జాతర నడిపిస్తున్నారు. స్థానికంగా లేని వారికి ఓటు హక్కు కల్పించడం, ఆ ఓటును ఎవరో వేసేస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో సర్' పేరుతో అసలుసిసలు ఓటర్లను జాబితాలోంచి తీసేస్తున్నారన్న ఆరోపణల మధ్య రాజకీయ పార్టీలు ఓట్లను దక్కించుకునేందుకు జాగ్రత్త పడుతున్నాయి. బీహార్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి, తదితర రాష్ట్రాలకు సర్ ప్రక్రియ పూర్తయిన తరవాతనే ఎన్నికలు జరిగాయి. కొన్ని చోట్ల ప్రభుత్వాలు మారడంతో ఓట్లను తొలగిస్తున్నారన్న ప్రచారం చేపట్టారు. ఇంత ప్రక్షాళన జరిగినా కొన్ని చోట్ల అక్రమంగా తమ ఓట్లు తొలగించారన్న ఆవేదనలు వినిపిస్తూనే ఉన్నాయి. సాధారణ పౌరులెవరికీ 'సర్' పట్ల ఎలాంటి అసంతృప్తి లేదు. ఈ ప్రక్రియలో ఓటు హక్కు కోల్పోయామని ఆందోళన చెందిన ఓటర్లు కూడా ఇప్పుడు ఒక్కక్కరూ ఆందోళన చెందుతున్నారు. ఏ వ్యవస్థలో అయినా లోపభూయిష్టమైన విధానాలకు చెక్ పెట్టాల్సిందే. ఓటు ఉన్నవారు నిర్భయమంగా ఉండాల్సిందే. ఎలాంటి ఆందోళనలు అవసరం లేదు. ఎన్నికల సంఘం కూడా అలాంటి వారిని ఎక్కడా తప్పు పట్టడం లేదు. జాబితాలో తొలగించడం లేదు. అవగాహన లేనివారు మాత్రమే ఆందోళనతో అయోమయంలో పడిపోతున్నారు. ప్రజాస్వామ్యంలో ఓటరు జాబితా ఎంతో విశ్వసనీయత కలిగి ఉండటం అవసరం. రెండు ఓట్లు, ఇక్కడ లేని వారి ఓట్లు, చనిపోయిన వారి ఓట్లు తొలగించేందుకు ఇసికి రాజకీయ పార్టీలు సహకరిస్తే సమస్య సులువుగా పరిష్కారం అవుతుంది. కానీ రాజకీయా పార్టీలు అలా చేయడం లేదు. రాజకీయ పార్టీల చర్యలు ఓటర్లలోనూ గందరగోళంలో పడేసేలా ఉంటోంది. ఓట్లు పోతాయంటూ చేస్తున్న హెచ్చరికలు భయాందోళనకు గురి చేస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారు తమ ఓటు ఎక్కడ పోతుందో అన్న ఆందోళన చెందుతున్నారు. శాశ్వతంగా ఒకే ప్రాంతంలో నివసించే వారిఓట్ల జోలికి ఇసి వెళ్లడం లేదు. కొన్ని చోట్ల తాము వెళ్లినప్పుడు ఓటర్లు అక్కడ లేకపోవడం, తగిన కారణాలు చూపక పోవడంతో తొలగించడం జరుగుతోంది. ఇంటింటికీ వెళ్లి ధృవీకరణ ద్వారా జాబితాను జల్లెడ పడుతున్నారు. ఒకటి కన్నాఎక్కువ ప్రాంతాల్లో పేర్లు నమోదై, వారు మరో చోట నివసిస్తుంటే వారి ఓటు హక్కు ఆ ప్రాంతానికే మార్చుకోవాలి. ఎక్కడ శాశ్వత నివాసం ఉంటుందో అక్కడే ఓటును పొందాలి. అంతేగానీ పలుచోట్ల ఓటును కలిగి ఉండడం కూడా నేరం. ఇలాంటి విషయాలను రాజకీయా పార్టీలు ప్రచారం చేయడం లేదు. రాజకీయ ఎత్తుగడ కోసం ఓట్లు తొలగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నాయి. 'సర్' పూర్తిగా చట్టబద్దమైన పారదర్శక ప్రక్రియ అనడంలో సందేహమే లేదు. కేంద్ర ఎన్నికల సంఘం తరచు సమీక్షలు చేయడం ద్వారా ఓటర్ల గుర్తింపునకు వెసులు బాటుగా అవగాహన కల్పించడం, వారి ఓటుకు చోటు లభించేటట్లు చేయడం అత్యంతావశ్యకం. అవగాహనలోపం వల్ల అర్హులైన ఓటర్లు కూడా తమ 'ఓటుహక్కును దక్కించుకోవడం కోసం అజాగ్రత్తగా ఉండరాదు. రాజకీయ పార్టీలు గ్రామాల వారీగా జాబితాలు ముందుర వేసుకుంటే ఎవరు స్థానికులో ఎవరు కాదో తెలుస్తుంది. ఎవరు ఓటరో కాదో తెలుస్తుంది. చనిపోయిన వారు ఎవరో కూడా వారికి తెలుసు. ఇలాంటి విషయాల్లో ఆయా పార్టీలు నేరుగా ఎన్నికల సంఘానికి సహకరించి, అనర్హత కలిగిన ఓట్లను తొలగించాలి. అప్పుడే ఓటరు సమగ్ర జాబితా రూపొందగలదు.

# 'సర్'ను పటిష్టంగా పూర్తి చేయాలి

## - తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలి
## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్




**మదనపల్లె/ కురబలకోట,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పూర్తిస్థాయి పారదర్శకత, నిష్పాక్షికతతో నిర్వహించి తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం మదనపల్లె మండలం చిప్పిలి గ్రామం, కురబలకోట మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రతి అర్హ ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయడంతో పాటు, కొత్తగా అర్హత పొందిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన వారు, మరణించిన వారి వివరాలను నిబంధనల ప్రకారం నమోదు చేయాలని సూచించారు. సేకరించిన సమాచారాన్ని ఆలస్యం లేకుండా ఆన్‌లైన్‌లో డిజిటలైజేషన్ చేసి, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఓటరు జాబితా ఖచ్చితత్వం ఎన్నికల ప్రక్రియకు ఎంతో కీలకమని, అందువల్ల ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు, ఫిర్యాదులను వెంటనే పరిశీలించి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకొని తమ ఓటరు వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సంబంధిత తహసీల్దార్లు, ఎన్నికల శాఖ అధికారులు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలి



**పీలేరు, జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పీలేరు ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరు భాగస్వామ్యం కావాలని పీలేరు మండలం ముడుపులు వేముల గ్రామ ఇన్చార్జి డాక్టర్ పల్లవోలు హేమచంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనల మేరకు ఆదివారం ముడుపుల వేముల గ్రామంలో జరిగిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమచంద్రా రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలి. తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలి. సర్ ప్రక్రియను విజయవంతం చేయడానికి అధికారులకు ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లాయర్ శంకర్, చంద్రయ్య, 213 బూత్ ఇంచార్జ్ శ్రీనివాసులు, బిఎల్ఏలు, బీఎల్‌వోలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# 'జ్ఞానపీఠ' అవార్డు సాధించిన మూడవ తెలుగు రచయిత రావూరి భరద్వాజ

## - ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి



**కడప, జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కూలీగా, వ్యవసాయ కార్మికునిగా ప్రారంభించి అనేక కష్టాలను అధికమించి, వినూత్న సాహిత్యాన్ని సృష్టించి, అత్యున్నత జ్ఞానపీఠ పురస్కారాన్ని అందుకున్న రావూరి భర ద్వాజ సాహితీ లబ్ద ప్రతిష్టులని వైయస్సార్ జిల్లా రచయిత సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కడప రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో వైయస్సార్ కడప జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో రావూరి భరద్వాజ శత జయంతిని ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ ఆయన జీవితంలో ఎన్నో ఆటు పోట్లు, ఒడిదుడుకులు ఉన్నా స్వయంకృషితో ఎదిగిన గొప్ప సాహితీ వృక్షమని, భరద్వాజ కలం నుండి దాదాపు 37 కథా సంపుటాలు,17 నవలలు, 10 నాటకాలు, 5 బాలల కథా సంపుటాలు, స్మృతి కావ్యాలు వెలుపడ్డాయని, ఆయన సినిమాల్లో తెర వెనుక జరుగు తున్న చీకటి కోణాల్ని స్పృశించి రాసిన 'పాకుడు రాళ్లు' నవలకు జ్ఞానపీఠ సత్కారం లభించిందని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బరాయుడు, నిత్య ప్రభాకర్, కళాకారులు దాసరి సుధాకర్, పసుపులేటి సుధాక ర్,ప్రకాశం, బాల ఓబయ్య, శ్రీని వాసరాజు, వెంకటసుబ్బ య్య,త దితరులు పాల్గొన్నారు.

# హనుమత్ సుందరకాండ టీజర్ విడుదల

## - చిత్ర నిర్మాణ రంగంలోకి నిశ్చితా సేతు



**మదనపల్లె,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** విద్యా రంగంలో వినూత్న ఆలోచనలతో ముందుకు సాగుతున్న విజయభారతి హైస్కూల్ ప్రిన్సిపల్ నిశ్చితా సేతు కొత్తగా చలనచిత్ర రంగంలో కూడా రాణించేందుకు తొలి అడుగు వేశారు. సహచర మిత్ర బృందంతో కలిసి రూపొందిస్తున్న హనుమత్ సుందరకాండ యానిమేషన్ చిత్రంతో నిర్మాతగా సినీ రంగ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా విజయభారతి హైస్కూల్‌లో చిత్ర టీజర్‌ను ఆరు భాషల్లో విడుదల చేశారు. తెరపై హనుమంతుడి అద్భుత సాహసాలు, అత్యున్నత యానిమేషన్ హంగులతో రూపొందించిన ఈ టీజర్ ఆద్యంతం ఆకట్టుకుంది. హనుమ శౌర్యం, భక్తి, పరాక్రమం ప్రతిబింబించే దృశ్యాలు అలరిస్తాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయభారతి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ సేతు, ప్రముఖ వైద్యులు డాక్టర్అనిల్ కుమార్ రెడ్డి, డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు పులి నరేంద్రరెడ్డిలు హాజరు అయ్యారు. చిత్రం యొక్క టీజర్‌ను చూసి ప్రశంసలు కురిపించారు. భారతీయ ఇతిహాస వైభవాన్ని నేటితరానికి చేరువచేసేలా దర్శకుడు సన్నివేశాలను అద్భుతంగా తీర్చిదిద్దారని అభినందించారు. వచ్చే ఏడాది వినాయక చవితికి ఈ చిత్రం విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం తెలిపింది.

# సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి

**కడప,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత ముందండాలని జేబీ ఫౌండేషన్ చైర్మన్ జహంగీర్ భాషా అన్నారు. విపత్తు సమయంలో ప్రాణాలను సైతం పక్కనపెట్టి పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తు జనం కోసం యూత్ వ్యవస్థా పకులు లయన్ పటాన్ ఖాదర్బాషాను వారు ఘనంగా సత్కరించారు. ఆదివారం జేబీ ఫౌండేషన్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా జే కే ను ఘనంగా శాలువాతో సత్కరించి మెమొం టో ఇవ్వడం జరిగింది. జేబీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ జహంగీర్ భాష మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాలు చేయడం చాలా ఆనందకరమైన జెకె యూత్ వారు చేస్తున్న సేవ నిరుపేద ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ యూ బేదుల్లా డాక్టర్ పరమేశ్వరరావు ,జన వికాస్ సేవాసమితి వ్యవస్థాపకులు ఎస్ఎం తాహీర్ స్టాఫ్ పాల్గొన్నారు.

# ఎమర్జెన్సీ హాస్పిటల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కలకడ, జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** కలకడ పట్టణం గుర్రంకొండ రోడ్డులోని కోట రమణ ప్రైవేట్ ఎమర్జెన్సీ హాస్పిటల్‌ను ఘనంగా ప్రారంభించారు. డాక్టర్ హర్షవర్ధన్ నాయుడు ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్‌ను ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కలకడ ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ఈ హాస్పిటల్ ఎంతో ఉపయోగపడుతుంది. నాణ్యమైన వైద్య సేవలతో పాటు పేదలకు అందుబాటు ధరల్లో చికిత్స అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, నల్లారి అభిమానులు, ఆస్పత్రి సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దళిత గ్రామాలలో కుల వివక్షతపై ప్రత్యేక శ్రద్ధ వహించండి

## - సిఐని కలిసిన ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నాయకత్వం




**పీలేరు, జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పీలేరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన బి వెంకటేశ్వర్లును ఎంఆర్పిఎస్, ఎంఎస్‌పి పీలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గండికోట వెంకటేష్, ఎంఆర్‌పిఎస్/ ఎంఎస్‌పి యువ నాయకత్వంతో నూతన సిఐని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండల పరిధిలోని ఎస్సీ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పారదర్శంగా పరిష్కరించాలని మారుమూల గ్రామాల్లో నేటికీ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు అగ్రవర్ణాల చేత అనేక రకాలుగా వివక్షతకు గురవుతున్నారని గ్రామాల్లో అవేర్నెస్ ప్రోగ్రాంలు నిర్వహించి వివక్షతను రూపు మాపాలని కోరారు. సానుకూలంగా స్పందించిన సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మేజర్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఎస్ఐ లోకేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో గ్రామాల్లో వీలైనంత త్వరగా అవగాహన సదస్సు నిర్వహించి చట్టాలపై ప్రజలకు అవగాహన కలిగించి వివక్షత, అసమానతలు రూపుమాపేందుకు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ పీలేరు మండలం అధ్యక్షులు రెడ్డి కుమార్, మహాజన సోషలిస్ట్ పార్టీ(ఎంఎస్‌పి) మండల అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, సీనియర్ నాయకులు బండ్ల వంక పివి రమణ, వెంకటరమణ, మురళి, ఎమ్మార్పీఎస్ యూత్ పీలేరు నియోజకవర్గం అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి నరసింహులు, యువ నాయకులు రాము, లక్ష్మణ్,పవన్, తరుణ్, నరేష్, రూపేస్, హరీష్, సాయి, నాని, హర్ష, చరణ్, సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా డాక్టర్ వై.ఎస్.మునిరత్నం



**మదనపల్లె,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మదనపల్లె పట్టణానికి చెందిన డాక్టర్ వై. ఎస్. మునిరత్నం ఏపీ రాష్ట్ర ఆహారం వినియోగదారులు, హక్కులు, పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అన్ని విధాలుగా సహకరించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా, జనసేన పార్టీ రాయలసీమ కో- కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరికి ధన్యవాదాలు తెలిపారు.

# మిట్స్ డీమ్డ్ టు బి వర్సిటీలో పీహెచ్.డి ప్రవేశ పరీక్ష



**మదనపల్లె/ కురబలకోట, జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** మిట్స్ డీమ్డ టు బి యూనివర్సిటీలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను వివిధ విభాగాలకు సంబంధించిన పీహెచ్.డి ప్రవేశ పరీక్షను నిర్వహించినట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రవేశ పరీక్షకు 133 మంది అభ్యర్థులు హాజరు అయ్యారని చెప్పారు. పరీక్షను పారదర్శకంగా,క్రమశిక్షణతో నిర్వహించడంతోపాటు అభ్యర్థులకు అవసరమైన అన్నిసౌకర్యాలను కల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. పరిశోధనకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ,అత్యాధునిక ప్రయోగశాలలు, అనుభవజ్ఞులైన అధ్యాపకులు, పరిశ్రమలు, ప్రముఖ పరిశోధనా సంస్థలతో భాగస్వామ్యాలు,ఆధునిక పరిశోధనా మౌలిక వసతులతో మిట్స్ డీమ్డ టు బి యూనివర్సిటీ పరిశోధకులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశిష్ట అవకాశాలను అందిస్తోందని తెలిపారు. ప్రవేశ పరీక్ష అనంతరం యూనివర్సిటీ నిబంధనల ప్రకారం ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హత, ప్రతిభ ఆధారంగా తుది ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు ఉపకులపతి తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షను యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్, అసోసియేట్ డీన్ (పీహెచ్.డి ప్రోగ్రామ్స్) డాక్టర్ ఎన్.నంద కుమార్ రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ సాయి కుమార్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

# ఎస్బిఐ స్కాలర్షిప్‌లకు మిట్స్ విద్యార్థులు ఎంపిక



**మదనపల్లె/ కురబలకోట,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఎస్బిఐ ప్లాటినమ్ జూబ్లీ ఆశా మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్షిప్ లకు ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ వీసీ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న పట్నం అల్మాస్, చరణ్ రాయల్ (ఏఐ అండ్ ఎంఎల్), ఆర్ వి. రామ్ చరణ్ (డేటా సైన్స్)లకు ఒక్కొక్కరికి రూ.75 వేలు చొప్పున మొత్తం రూ.2.25 లక్షలు ఉపకార వేతనంగా వచ్చిందన్నారు. విద్యార్థతల్లో ప్రదర్శించిన ప్రతిభ ఆధారంగా ఎస్బిఐ ఫౌండేషన్ వారు ఉపకార వేతనాలు అందిస్తున్నారన్నారు. ముగ్గురు విద్యా ర్థులను ఛాన్సులర్ డాక్టర్ ఎన్. విజయభాస్కరౌచౌదరి, ప్రో- ఛాన్సులర్ ద్వారకనాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదేళ్ల, వీసీ డాక్టర్ సి. యువరాజ్, సీనియర్ మేనేజర్ అథహర్ సమీనా, అధ్యాపకులు అభినందించారు.

# జీఓ నంబర్ 396ను ఉపసంహరించుకోవాలి

## - దస్తావేజు లేఖరులు, స్టాంప్ వెండర్స్ నిరసన

**మదనపల్లె,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రజల ఆస్తులకు పూర్తి భద్రత కల్పించాలని,అందుకోసం తక్షణమే జీవో నంబర్ 396ను రద్దు చేయాలని అంధ్రప్రదేశ్ దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం (మదనపల్లె, అన్నమయ్య జిల్లా శాఖ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం అధ్యక్షులు రంగు గుణశేఖర్, కార్యదర్శి కంగేరి నందా కమిటీ సభ్యులతో కలిసి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట మోకాళ్ళపై కూర్చొని నిరసన తెలిపారు. ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సంఘం నాయకులు మాట్లాడుతూ స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సేవలను ప్రైవేటుపరం చేసే అలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాల ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ప్రజల అస్తుల రక్షణ కోసం వివాదాస్పద జీవో నంబర్ 396ను వెంటనే రద్దు చేయాలన్నారు.అనంతరం సబ్ రిజిస్ట్రార్ గురుస్వామికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో దస్తావేజులేఖర్ల సంఘం మదనపల్లె కమిటీ సభ్యులు మంచినీళ్ల నాగ మునీంద్ర, రంగు రాజేంద్ర, రెడ్డప్ప, లవాని మహమ్మద్ ఖాన్, కరూర్ వెంకటేష్, రామయ్య గుప్తా, సాయిరాం, మచ్చా నారాయణ, చంద్రశేఖర్, సాయి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# సీఎం చొరవతో మొదలైన పారిశ్రామిక విప్లవం

## - స్పెరీ గ్రీన్ కంపెనీ భూమి పూజలో పాల్గొన్న కూరపాటి శంకర్ రెడ్డి



**సత్యవేడు, జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ వల్ల పారిశ్రామిక విప్లవం మొదలైందని సత్యవేడు టిడిపి నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి చెప్పారు. మండల పరిధిలోని చిన్నఈటిపాకం పంచాయతీ, పాలగుంట వద్ద స్పెరీ గ్రీన్ కంపెనీ డైరెక్టర్లు శ్రీయాన్స్ జైన్, రిషబ్ జైన్తో కలిసి స్పెరీ అధునాతన రీసైకిలింగ్, పాలిమర్ తయారీ కంపెనీకి కూరపాటి శంకర్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ పారిశ్రామికీకరణలో రాష్ట్రం దూసుకుపోతున్నట్టు గుర్తు చేశారు. ప్రస్తుతం అమలు చేస్తున్న పారిశ్రామిక పాలసీకి పలువురు పారిశ్రామికవేత్తలు మొగ్గు చూపడం వల్ల పరిశ్రమల స్థాపన వేగవంతమైందన్నారు. తద్వారా చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభించడంతోపాటు, రాష్ట్రానికి సంపద కూడా సృష్టి అవుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల క్రితమే సత్యవేడు మండలం మాదన పాలెం గ్రామానికి సమీపంలో హీరో కంపెనీ యాజమాన్యం కూడా విడి పరికరాల తయారీ పరిశ్రమకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయగా, మరోపక్క ప్రపంచ స్థాయి ఉపాధి అవకాశాల కోసం శ్రీసిటీలో అంతర్జాతీయ విశ్వవిద్యాలయాన్ని రాష్ట్ర మంత్రి లోకేష్ ప్రారంభించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంతకుముందు కూరపాటి శంకర్ రెడ్డి స్థానిక టిడిపి నేతలు కలిసి పాలగుంట వద్దకు చేరుకోగానే స్పెరీ గ్రీన్ కంపెనీ డైరెక్టర్లు శ్రీయాన్స్ జైన్,రిషబ్ జైన్ పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు సాంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం స్పెరీ గ్రీన్ కంపెనీకి టిడిపి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి,కంపెనీ డైరెక్టర్లు కొబ్బరికాయలు కొట్టి భూమిపూజ చేయడం జరిగింది. కాగా పాలగుంట వద్ద మూడున్నర ఎకరాల విస్తీర్ణంలో రూ.50 కోట్ల పెట్టుబడితో అధునాతన రీసైక్లింగ్, పాలిమర్ తయారీ కంపెనీ నిర్మించనున్నారు. కంపెనీ నిర్మాణం పూర్తయితే దాదాపు 150 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తుందని స్పెరీ గ్రీన్ కంపెనీ డైరెక్టర్ శ్రీయాన్స్ జైన్ పేర్కొన్నారు. ఇదేగాక వివిధ ప్రాంతాల్లో మరో 15 కంపెనీలు నడుస్తున్నట్టు ఆయన చెప్పారు. స్పెరీ థర్మకోల్ కంపెనీలోను 270 మంది పనిచేస్తున్నారన్నారు. పైగా కొత్తగా నిర్మిస్తున్న స్పెరీ గ్రీన్ కంపెనీలో పర్యావరణాన్ని పరిరక్షించడం, వనరుల సమర్థవంతమైన వినియోగంలో కీలకంగా మారుతుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో స్పెరీ ఈపీఎస్ డివిజన్ సీఈవో అనుజ్ గుప్త,జనరల్ మేనేజర్ మనోహర్ రెడ్డి, టిడిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, మురళి రెడ్డి, మస్తాన్, టిడిపి మాజీ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, బాలాజీ రెడ్డి, నాగలాపురం వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ జాన్సన్, వైస్ చైర్మన్ మురళి(కోళ్ల చిన్న) చిన్నఈటిపాకం మాజీ సర్పంచ్ గోవిందస్వామి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు వాసు, కృష్ణయ్య యాదవ్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ జడేరి బాబు, సునీల్ జైన్, శ్యాంప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోవింద స్వామి, కాశీ ప్రతాప్ రెడ్డి, వరదయ్యపాలెం టిడిపి మండల అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి శివయ్య,అమాస్ రెడ్డి, డేవిడ్, తులసి రామ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



**సత్యవేడు, జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** సత్యవేడు పట్టణంలోని శ్రీవెంకటేశ్వర హాస్పిటల్ ప్రాంగణంలో మిషన్ ఫర్ విషన్, చెన్నై శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఉచిత కంటి వైద్య శిబిరానికి రోగులనుంచి విశేష స్పందన లభించింది. శ్రీవెంకటేశ్వర ఆస్పత్రి అధినేత డాక్టర్ రాజేంద్రన్ పర్యవేక్షణలో, నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి వంద మంది రోగులు పాల్గొన్నారు. రోగులను చెన్నై శంకర్ నేత్రాలయ వైద్యులు డాక్టర్ అరవింద్, మిషన్ ఫర్ విషన్ కోఆర్డినేటర్ రాము బృందం కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, పలువురికి మందులను పంపిణీ చేశారు. దీంతోపాటు కంటిపొర, దూరపు చూపు తదితర సమస్యలతో బాధపడుతున్న 40 మంది రోగులకు కంటి ఆపరేషన్ చేయడానికి వైద్యులు సిఫార్సు చేశారు. ఇదే గాక కంటి అద్దాలకు సంబంధించి టెక్నీషియన్, రోగులను పరీక్షించి 35 మందికి కంటి అద్దాలకు సిఫార్సు చేయడం జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకుడు మాదరపాకం కిషోర్ కుమార్ రెడ్డి,పలువురు రోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ



**సూళ్లూరుపేట,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ చేతుల మీదుగ 29 మంది లబ్ధిదారులకు రూ.24,49,394 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న వాళ్లను ఆర్థికంగా ఆదుకోవడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉద్దేశమని తెలిపారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో రూ.5 కోట్ల 30 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజల మాటే ప్రాధాన్యం

## - లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన మంత్రి సత్యకుమార్ యాదవ్



**ధర్మవరం,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం, ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ సహాయాన్ని వేగంగా అందించడం ప్రజాప్రతినిధిగా తన బాధ్యతగా భావిస్తున్నానని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం శాసనసభ్యులు సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని ఆదివారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో అర్హులైన లబ్ధిదారులకు మంత్రి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ధర్మవరం నియోజకవర్గానికి చెందిన మొత్తం 37 మంది లబ్ధిదారులకు రూ.16,00,447 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రమాదాలు, ఇతర ఆరోగ్య సమస్యలతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం ఎంతో ఊరటనిస్తుందని మంత్రి పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు వైద్య చికిత్సల కోసం అప్పుల పాలవకుండా వారికి ప్రభుత్వం అండగా నిలవాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి సహాయ నిధి సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను కేవలం వినడమే కాకుండా, వాటి పరిష్కారానికి వేగంగా స్పందించడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రత్యేకత అని మంత్రి పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్సలకు దూరమవుతున్న నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఒక పెద్ద భరోసాగా నిలుస్తోందన్నారు. ధర్మవరం నియోజకవర్గం నుంచి వచ్చే ప్రతి అర్హమైన దరఖాస్తును ప్రత్యేక శ్రద్ధతో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా మంజూరు అయ్యేలా తన కార్యాలయం నిరంతరం కృషి చేస్తోందని వివరించారు. ప్రజలకు ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం నిజమైన లబ్ధిదారులకు చేరుకోవాలన్నదే తమ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారికి ప్రభుత్వ సహాయాన్ని అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదే వేదికపై మంత్రి సత్యకుమార్ యాదవ్ జనతా వారధి కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... జనతా వారధి వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్నాం. ప్రజల విజ్ఞప్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, సాధ్యమైనంత వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం. ప్రజలకు సేవ చేయడమే మా రాజకీయాల లక్ష్యం. ప్రజల సమస్యలను పరిష్కరించడంలోందుబాటులో ఉంటామన్నారు.

# ఇంటింటికీ వెళ్లి ప్రచార కార్యక్రమం నిర్వహించిన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ చైర్మన్



**ఏర్పేడు,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఏర్పేడు మండలం బండారుపల్లి గ్రామంలో సర్, రెండు సంవత్సరాల కాలంలో ప్రజల నమ్మకం జరిగిన అభివృద్ధి సంక్షేమం గురించి ఇంటింటికీ వెళ్లి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఆ సంబంధించి బూత్ కమిటీ కన్వీనర్లు గ్రామ కమిటీ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమైన ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రెడ్డివారి గురువారెడ్డి ఇళ్ల వద్దకు వెళ్లి పూర్తిచేసినటువంటి గణన ఫారంలను సేకరించడం జరిగింది .అనంతరం ఈ సమావేశంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ సర్ కార్యక్రమం గత మాసం 15వ తారీకు నుండి ప్రారంభమైంది. ఇక మిగిలింది తొమ్మిది రోజులు ఉంది గణన ఫారంలను కలెక్ట్ చేయడం అదేవిధంగా 18 సంవత్సరాల వయసు నిండిన వారికి ఓటు హక్కు కల్పించడం తదితర అంశాల గురించి బియల్ఏ చురుగ్గా పనిచేసే బిఎల్బి వాళ్ళతో కోఆర్డినేట్ చేసుకుని మన ఓట్లను కాపాడుకోవాలని గురవారెడ్డి కోరారు. ఈ నెల 15వ తారీకు నుండి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రజలులేకి తీసుకువెళ్లి ఇంటింటికి వెళ్లి మనం చేస్తున్న అభివృద్ధిని సంక్షేమాన్ని వారికి వివరిస్తూ ప్రభుత్వం ద్వారా వారికి ఏవైతే పథకాలు వచ్చాయో వాటిని అంతా మన పార్టీ నాయకత్వం వివరించాల్సిన అవసరం ఉందని విషయాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డితో పాటు గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం యాదవ్, పార్టీ ప్రధాన కార్యదర్శి నాదమునిశెట్టి, బూత్ కమిటీ కన్వీనర్లు శంకర్ రెడ్డి, మునికృష్ణ, పార్టీ నాయకులు మాధవరెడ్డి, ముని కృష్ణారెడ్డి సురేంద్ర రాజు, కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ ఉమెన్స్ అండర్-19 ఇంటర్ డిస్ట్రిక్ట్ వన్డే టోర్నీకి శ్రీకారం

## - అనంతపురం, కర్నూలు జట్ల ఘన విజయాలు



**వాల్మీకిపురం, జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సౌత్ జోన్ ఉమెన్స్ అండర్-19 వన్డే ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం చిత్తూరు జిల్లా వాయల్పాడు సీడీసీఏ-జీవీఎస్‌సీఎస్ గ్రౌండ్స్‌లో ఘనంగా ప్రారంభమైంది. టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి సీడీసీఏ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించి, క్రీడాకారిణులకు క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ టోర్నమెంట్‌ను చిత్తూరు జిల్లా హెడ్ కోచ్ సునీల్ కుమార్ పర్యవేక్షిస్తున్నారు. టోర్నీలో భాగంగా గ్రౌండ్--2లో జరిగిన మ్యాచ్‌లో అనంతపురం జట్టు 92 పరుగుల తేడాతో కడపపై అద్భుత విజయాన్ని నమోదు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన అనంతపురం జట్టు 43 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 263 పరుగుల భారీ స్కోరు సాధించింది. జి. గీతిక 125 బంతుల్లో అజేయంగా 128 పరుగులు చేసి సెంచరీతో మెరిసింది. బి. నేహా 96 బంతుల్లో 77 పరుగులతో అర్ధ సెంచరీ సాధించగా, ఎ. హన్సి రెడ్డి 31 బంతుల్లో అజేయంగా 36 పరుగులు చేసింది. కడప బౌలర్లలో పి. శ్రీవల్లి 1/36, డి. చైత్ర 1/49 వికెట్లు తీశారు. 264 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన కడప జట్టు నిర్ణీత 43 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 171 పరుగులు మాత్రమే చేయగలిగింది. కె. సహస్ర 92 బంతుల్లో 63 పరుగులు చేయగా, వి. ప్రశంష 84 బంతుల్లో అజేయంగా 52 పరుగులు చేసింది. అనంతపురం బౌలర్లలో బి. తేజస్విని 2/25తో రాణించగా, బి. నందిని 1/27, ఎ. మాన్విత 1/25, ఎ. హన్సి రెడ్డి 1/28 వికెట్లు పడగొట్టారు. దీంతో అనంతపురం జట్టు 92 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. మరోవైపు గ్రౌండ్-1లో జరిగిన మ్యాచ్‌లో కర్నూలు జట్టు నెల్లూరుపై ఏకపక్ష విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన నెల్లూరు జట్టు నిర్ణీత ఓవర్లలో 215 పరుగులు చేసింది. ఆ జట్టులో కె. వెంకట సాత్విక రెడ్డి 77 బంతుల్లో 51 పరుగులు, టి. విష్మశ్రీ 66 బంతుల్లో 39 పరుగులు, ఎమ్. మహాలక్ష్మి 18 బంతుల్లో 36 పరుగులు చేశారు. కర్నూలు బౌలర్లలో పి. ప్రవళిక 2/37, వన్షిక 2/35, వై. సుష్మా ఆచారి 1/32 వికెట్లు సాధించారు. 216 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కర్నూలు జట్టు కేవలం 30.2 ఓవర్లలో వికెట్ కూడా కోల్పోకుండా 217 పరుగులు చేసి విజయాన్ని సొంతం చేసుకుంది. ఎమ్. సహస్ర రెడ్డి 92 బంతుల్లో అజేయంగా 118 పరుగులతో సెంచరీ నమోదు చేయగా, ఎస్. రజియా సుల్తానా 96 బంతుల్లో అజేయంగా 66 పరుగులు చేసి అర్ధ సెంచరీ సాధించింది. వీరిద్దరూ తొలి వికెట్‌కు అభేద్యంగా 217 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టుకు ఘన విజయాన్ని అందించారు.

# సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: ఆర్డీవో



**నాయుడుపేట, జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, (సర్) కార్యక్రమాన్ని బూత్ లెవెల్ ఆఫీసర్లు,బూత్ లెవెల్ ఏజెంట్లు సమన్వయంగా పనిచేసి విజయవంతం చేయాలని సూళ్లూరుపేట ఆర్డీవో దేవేందర్ రెడ్డి తెలియజేశారు. ఆదివారం నాయుడుపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బూత్ లెవెల్ ఆఫీసర్స్,బూత్ లెవెల్ ఏజెంట్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (సర్ ) లో ఓటర్లు మాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ఈ నెల 15వ తేదీ చివరి రోజు అయినందున ప్రతి ఒక్క ఓటరు దగ్గర నుండి ఏనుమరేషన్ ఫారంలు తీసుకోవాలని తెలిపారు. బిఎల్ఓ, బిఎల్ఏ సమన్వయంతో పనిచేసి ఈనెల 15వ తేదీ నాటికి సర్ కార్యక్రమాన్ని పూర్తి చేసి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులల్లా, పలువురు బిఎల్ఓలు, బి ఎల్ఏలు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియలో ప్రతి ఓటర్‌కి న్యాయం జరగాలి

## - డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, ఎస్.నిసార్ అహమద్

**మదనపల్లె,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఒక్క ఓటర్‌కి న్యాయం జరగాలని డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, ఎస్. నిసార్ అహమద్‌లు అన్నారు. ఆదివారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ శాసన సభ్యులు డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. నిసార్ అహమద్ అధ్యక్షత వహించారు. సమావేశంలో ఎస్ఐఆర్ పురోగతి, ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, డిజిటైజేషన్, ఓటర్ల ఫిర్యాదులు, క్షేత్రస్థాయి సమస్యలు మరియు పరిష్కార మార్గాలపై చర్చించారు. 100 శాతం ఫారాలు పంపిణీ అయ్యాయని చెబుతున్నారన్న అంశంపై డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి ప్రశ్నిస్తూ, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా నాయకులు, బిఎల్ఏలు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. నిసార్ అహమద్ మాట్లాడుతూ, పార్టీ నాయకులు లకు సహకరిస్తూ గ్రామాలు, వార్డుల వారీగా పర్యటించి ప్రతి కుటుంబాన్ని కలవాలని, ఓటర్ల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించాలని కోరారు. డిజిటైజేషన్ ప్రక్రియను సమర్థవంతంగా పర్యవేక్షించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి, ఎస్ఈసి సభ్యురాలు షమీమ్ అస్లాం, వి ఎస్ రెడ్డి, శ్రీనివాసులు, ప్రసాద్ బాబు గుండ్లూరు రఫీ, వినుతబాయి, సాయిశేఖర్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, సురేంద్ర, శారదా రెడ్డి, కరుణాకర్ రెడ్డి, జన్నే శేషాచలపతి, ఎస్ కె ఇర్ఫాన్, ఎన్ నవాజ్ అలీ ఖాన్, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, శరత్ రెడ్డి, నాగరాజు రెడ్డి , తట్టి నాగరాజు రెడ్డి, నందినితాజ్, పలువురు నాయకులు, బూత్ కమిటీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

# ఇద్దరు ఎమ్మెల్యేలు ఎలిఫెంట్ క్యాంపును సందర్శించారు

**పలమనేరు,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డిని ఆయన స్వగృహంలో పశ్చిమగోదావరి జిల్లా ఉంగుటూరు శాసనసభ్యులు, జనసేన పార్టీ జిల్లా అబ్జర్వర్ ధర్మరాజు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి ఏర్పాటు చేసిన అల్పాహార విందులో పాల్గొన్న ధర్మరాజు, ఆత్మీయంగా ముచ్చటించారు. రాష్ట్ర రాజకీయ పరిణామాలు, జిల్లాలో పార్టీ బలోపేతం, కూటమి ప్రభుత్వ సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రజలకు ప్రభుత్వ పథకాలు మరింత సమర్థవంతంగా చేరేలా చేపట్టాల్సిన చర్యలు తదితర అంశాలపై ఇరువురు నేతలు విస్తృతంగా చర్చించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో నెలకొన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తూ, సమన్వయంతో ప్రజాసేవలో ముందుకు సాగాలని వారు అభిప్రాయపడ్డారు. అంతకుముందు ఎమ్మెల్యే ధర్మరాజు తన అనుచరులతో కలిసి పలమనేరు మండలంలోని ముసలి మడుగులో ఉన్న ఎలిఫెంట్ క్యాంపును సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల శ్రీనివాసులు, జనసేన జిల్లా వైస్ ప్రెసిడెంట్ పూల ప్రభాకర్, జిల్లా సెక్రటరీలు పూల చందుకుమార్, దేవినేని యశ్వంత్, పూల చైతు, కార్పొరేటర్లు పూర్ణ, వెంకటేష్, జనసేన నాయకులు దిలీప్ కుమార్, ఆకుల గజేంద్ర, హరీష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్ధికి, సహకార సంఘాల కృషి

## - పిఎసిఎస్ చైర్మన్ చేకూరు జనార్ధన్ చౌదరి

**రామచంద్రాపురం,జూలై 5 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** దేశానికి వెన్నెముకలైన రైతుల అభివృద్ధికి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాలు పూర్తి సహకారాన్ని అందిస్తాయని రామచంద్రాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ చేకూరి జనార్ధన్ చౌదరి అన్నారు. ఆదివారం సింగల్ విండో కార్యాలయ ఆవరణంలో సహకారంతోనే సమృద్ధి అనే నినాదంతో సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా రైతులకు తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామని, రైతులకు ఉచిత బీమా సౌకర్యం కూడా ఉందన్నారు. జిల్లా సహకార ఆడిట్ ఆఫీసర్ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ కామన్ సర్వీస్ సెంటర్‌ల ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. జిల్లా సహకార అసిస్టెంట్ రిజిస్టర్ నాగభూషణం మాట్లాడుతూ రైతుల అభివృద్ధిలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషెలా సిబ్బంది పని చేయాలని కోరారు. సహకార సంఘాల ద్వారా రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించి సహకార సంఘాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ, సుధాకర్ చంద్ర, సీఈఓ లు భాస్కర్ రెడ్డి, పసపల కన్నయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రతి రంగాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజా పాలన సాగిస్తున్నాం.

**ఉద్దేశపూర్వకంగా బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు**

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ, శాఖ మంత్రి గడ్డం వివేకానంద**



**మంచిర్యాల, జూలై 5, నేటి మనదేశమ్:** రాష్ట్రంలోని ప్రతి రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజా పాలన కొనసాగించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. ఆదివారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలో అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రతి రంగంపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండల కేంద్రంలో మురుగు కాలువ నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని, 143 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరిగిందని తెలిపారు. అర్హులైన పెంకుటిల్లు ఉన్నవారికి, సొంత స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింప చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడం జరుగుతుందని, రేషన్ కార్డులు జారీ చేసి చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించేలా క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్నామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో 36 కోట్ల రూపాయలతో 56 కిలోమీటర్ల మేర రహదారులు, రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో 63 కోట్ల రూపాయల వ్యయంతో రహదారులు నిర్మించడం జరుగుతుందని, భీమారం మండల పరిధిలో 6 కిలోమీటర్ల మేర రోడ్డు పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నిరంతరం త్రాగునీటి సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సుమారు 100 కోట్ల రూపాయల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనంపై కొందరు ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, సోషల్ మీడియాలో అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలలో ఆందోళనలు కలిగిస్తున్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకుని కఠిన చర్యలు చేపడతామని తెలిపారు. చెన్నూర్ పట్టణంలో రహదారి విస్తరణలో వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని, 1 కోటి 60 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి నిధులతో బైపాస్ రోడ్డు నిర్మించడం జరుగుతుందని, 1 కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న 20 షాపులలో పేద వ్యాపారస్తులకు ప్రాధాన్యత ఇచ్చి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 12 కోట్ల రూపాయల సి.ఎస్.ఆర్. నిధులతో చెన్నూర్ నియోజకవర్గంలో రహదారులు, మురుగు కాలువల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటు అన్ని గ్రామాలలో రహదారులు, మురుగు కాలువల వ్యవస్థ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సి.సి. మురుగు కాలువలలో మ్యాజిక్ సోక్ ఫీట్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, తద్వారా భూగర్భ జల శాతాన్ని పెంపొందించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. డి ఎం ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధులతో భీమారంలో అభివృద్ధి పనులు చేపట్టి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మైనారిటీ సంక్షేమ వసతి గృహంలో మధ్యాహ్న భోజనం విషయంలో ఏర్పడిన గందరగోళంలో ఎలాంటి వాస్తవం లేదని, కొంతమంది ఉద్దేశపూర్వకంగా పిల్లలతో అబద్ధాలు చెప్పించారని, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యారంగంలో మంచిర్యాల జిల్లా 3వ స్థానంలో ఉందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆదర్శ పాఠశాలలు ఇతర ప్రభుత్వ సంబంధిత విద్యా సంస్థలలో ఈ సంవత్సరం నో అడ్మిషన్ బోర్డులు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో 3 వేల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరారని తెలిపారు. ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధి ప ప్రత్యేక దృష్టి సారిస్తుందని, విద్యాసంస్థలలో సి.సి. కెమెరాల తో పర్యవేక్షించడం జరుగుతుందని, విద్యార్థులకు 200 శాతం కాస్మోటిక్, 40 శాతం డైట్ చార్జీలు పెంచి అందించడం జరుగుతుందని, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం భోజనశాలలు, అదనపు తరగతి గదులు నిర్మించడం జరుగుతుందని, ఆర్.ఓ. ప్లాంట్లు ఏర్పాటుచేసి శు ద్ధమైన త్రాగునీటిని అందిస్తున్నామని తెలిపారు. అనంతరం చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు నిర్మించుకున్న ఇంటిని జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పుడు మరో 2 వేల ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, అర్హత గల ప్రతి ఒక్కరికి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో పెంకుటిల్లు లేకుండా ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండే విధంగా ప్రభుత్వం అర్హులకు ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తుందని, పెంకుటిల్లు గల అర్జీదారులు చేసుకున్న దరఖాస్తును మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పరిశీలించి ఫోటోలు తీసుకుని అర్హత ప్రమాణాలు పరిశీలించి ఇల్లు కేటాయించాలని తెలిపారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా అరికట్టడంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## జానంపేటలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు..

**లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి**



**మహబూబ్ నగర్ జిల్లా ,జూలై 05 (నేటి మనదేశమ్):** దేవరకద్ర నియోజకవర్గంలోని మూసాపేట్ మండలం జానంపేట గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహాల్లోకి అడుగుపెట్టిన లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలియజేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు మహిళలు మంగళహారతులు, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆ కుటుంబం తరఫున నూతన వస్త్రాలను అందజేసి, వారి ఆనందంలో భాగస్వామ్యులయ్యారు. ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## డిమాండ్ల పరిష్కారంలో మొండివైఖరి వీడాలి

**సింగరేణిలో ఆరో రోజుకు చేరిన అధికారుల రిలే నిరాహార దీక్షలు**



**కొత్తగూడెం ,జూలై 05 (నేటి మనదేశమ్):** : అధికారుల న్యాయమైన డిమాండ్లు, సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం మొండి వైఖరి వీడాలని సీఎంవోఏఐ నాయకులు, వివిధ పార్టీలు, సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సింగరేణి అధికారులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 6వ రోజుకు చేరాయి. కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు సింగరేణి జీఎం కార్యాలయాల ఎదుట దీక్షల్లో కూర్చున్న అధికారులకు పలు పార్టీల నాయకులు సంఘీభావం ప్రకటించారు. మణుగూరులో దీక్షలను సందర్శించి, సంఘీభావం తెలిపిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, సీఐటీయూ రాష్ట్ర నాయకుడు మాచారపు లక్ష్మణరావులు మాట్లాడుతూ అధికారుల న్యాయమైన సమస్యలను యాజమాన్యం త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో సీఎంవోఏఐ నాయకులు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా సింగరేణి అధికారులు రోడ్డెక్కి దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం సంస్థ మనుగడకే ప్రమాదకరమన్నారు. వెంటనే యాజమాన్యం చొరవ తీసుకొని సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. కొత్తగూడెం దీక్షల్లో వివిధ విభాగాల అధికారులు జేజీ రాణాప్రతాప్, ప్రవీణ్‌కుమార్, మల్లికార్జున్, రవికుమార్, సందీప్, మోహన్‌బాబు, ఇల్లెందులో ఆరెం వెంకటేశ్వర్లు, కొల్లూరి నరసింహారావు, బండి రాము, వీసం కృష్ణయ్య, జి.శివప్రసాద్, మణుగూరులో విల్సన్ రాజ్, ముత్యాల సుమన్, మహ్మద్ ముజఫర్, మాదుగుల విజయ్ తదితరులు దీక్షల్లో కూర్చున్నారు. వీరికి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సెంట్రల్ కమిటీ సభ్యుడు ఊకంటి ప్రభాకర్, మాజీ జడ్పీటీసీ పోశం నరసింహారావు, ముత్యం బాబు, యాదగిరి గౌడ్, సకిని బాబురావు మద్దతు తెలిపారు.

## పేదల ఆరోగ్య భద్రతకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెద్దపీట

**ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**రఘునాథపాలెం, ,జూలై 05 (నేటి మనదేశమ్):** పేదల ఆరోగ్య భద్రతకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పెద్దపీట వేసిందని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గుర్తుచేశారు. శనివారం ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి ఇచ్చిన మంజూరైన చెక్కులు పంపిణీ జరిగింది. మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలిసి 33మంది లబ్దిదారులకు రూ.9 లక్షల విలువైన చెక్కులను తాతా మధు అందజేసి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు శ్రీరామ రక్షగా నిలిచాయన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా వేలాది మంది పేద కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిందని, ఆ ప్రభుత్వ ఆశయాలే పార్టీని ప్రజలకు మరింత చేరువ చేశాయన్నారు. కష్టకాలంలో పేదలకు అండగా నిలవడమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో ఖమ్మంరూరల్ బీఆర్ఎస్ నాయకులు బెల్లం వేణుగోపాల్, కనగాల వెంకటరావు, ఉప్పల వెంకటరమణ, ముత్యాల వెంకటప్పారావు, లకావత్ గిరిబాబు, పొట్ల శ్రీనివాస్, కట్లా అజయ్‌కుమార్, బలుసు మురళీకృష్ణ, యలమద్ది రవి, లింగనబోయిన సతీశ్, మహ్మద్ రఫీ, మంచానాయక్, ఇటుకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రెడ్డి సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహణ

**జిల్లా కమిటీలో తాడ్వాయి మండలం నుంచి నలుగురికి ఎంపిక నిర్వహణ**



**కామారెడ్డి,జూలై 05.(నేటి మనదేశమ్ (ప్రతినిధి)** తాడ్వాయి మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో ఆదివారం రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు నాగర్తి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సంఘ సమావేశం నిర్వహించినట్లు తాడ్వాయిమండల రెడ్డి సంఘ అధ్యక్షుడు నవీన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా స్థాయిలో రెడ్డి సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి తాడ్వాయి మండలం నుంచి నలుగురు సభ్యులను జిల్లా కమిటీలో నియమించనున్నట్లు వెల్లడించారు. మండల సంఘ పెద్దల సూచనల మేరకు చురుకుగా పనిచేసే నాయకులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు నాగర్తి చంద్రారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై పలుమార్లు ప్రభుత్వ ప్రతినిధులను కలిసినప్పటికీ ఇప్పటివరకు నిర్ణయం తీసుకోలేదన్నారు. రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు అయ్యే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అనేక కుటుంబాలు ఆర్థికంగా వెనుకబడినవని, కూలి పనులు చేస్తూ తమ పిల్లలను చదివిస్తున్నారని పేర్కొన్నారు. ఈడబ్ల్యూఎస్ సదుపాయాలు సక్రమంగా అమలుకాకపోవడంతో యువత ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సంఘాలను బలోపేతం చేస్తూ ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం కామారెడ్డి జిల్లా కన్వీనర్ జూకంటి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రెడ్డి సంఘాల ఐక్యవేదికను రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడంలో వ్యవస్థాపక అధ్యక్షుడు సంతోష్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గ్రామాల నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయిల వరకు సంఘాలను బలోపేతం చేస్తూ నాయకత్వానికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కామారెడ్డి జిల్లాలో కూడా సంఘాన్ని మరింత పటిష్ఠంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నాగర్తి చంద్రారెడ్డి, జిల్లా కన్వీనర్ జూకంటి మోహన్ రెడ్డిలను తాడ్వాయి మండల రెడ్డి సంఘం తరఫున శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు: రెడ్డి సంఘాల ఐక్యవేదిక రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు నాగర్తి చంద్రారెడ్డిరెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి రాజకుమార్ రెడ్డిరెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి మోతే రాంరెడ్డి రెడ్డి ఐక్యవేదిక కామారెడ్డి జిల్లా అడక్ కమిటీ కన్వీనర్ జూకంటి మోహన్ రెడ్డి రెడ్డి ఐక్యవేదిక అడక్ కమిటీ కామారెడ్డి జిల్లా వర్కింగ్ కన్వీనర్ బాణాల మల్లారెడ్డి రెడ్డి ఐక్యవేదిక అడక్ కమిటీ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్క ప్రతాప్ రెడ్డి రెడ్డి ఐక్యవేదిక అడక్ కమిటీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి అంజిల్ రెడ్డి మోహన్ రెడ్డి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ కందడి ప్రవీణ్ రెడ్డి, తాడ్వాయి మండల రెడ్డి సంఘ అధ్యక్షుడు నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి, కోశాధికారి దేమో రాజిరెడ్డి, కార్యదర్శి పులగం రవీందర్ రెడ్డి, సంఘ పెద్దలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసం కలిగిస్తాయి

**అల్ఫోర్స్ సంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, జూలై 05: నేటి మన దేశ ప్రతినిధి** క్రీడల ద్వారా పోటీ తత్వాన్ని పెంపొందించవచ్చు క్రీడలలో పాల్గొనడం ద్వారా ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని మరియు రోజువారీ కార్యకలాపాలను ఉత్సాహంగా చేపట్టగలుగుతామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో వివిఎన్ఆర్ బ్యాడ్మింటన్ కపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించారని తద్వారా వారు ఉషారుగా ఉండడమే కాకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపతారని వారు చెప్పారు. నేడు ప్రపంచంలో చాలామంది క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా వాటిలో పాల్గొని చక్కటి జీవితాన్ని వారు అనుభవిస్తున్నారని తెలిపారు. ప్రత్యేకంగా యువత క్రీడల పట్ల దృష్టి చారించి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఎంతో మంది క్రీడల ద్వారా ఉద్యోగాలను సంపాదించారని, ఉత్తమమైన స్థానాలలో స్థిరపడి ఉన్నారని వారు గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం లాగే ఏ సంవత్సరం కూడా వివిఎన్ఆర్ బ్యాడ్మింటన్ నిర్వహించడం జరుగుతుందని మరియు ప్రతిభ చూపిన వారికి నగదు ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా ప్రపంచ బ్యాడ్మింటన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ ని కట్ చేసి క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలిపి క్రీడా స్ఫూర్తిని పరిరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి గుంటపల్లి స్వామి , మాస్టర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రెటరీ బాబు , శంకర్ , రాజిరెడ్డి , శంకర్ రావు గారు, రమేష్, శ్రీనివాస్ రెడ్డి , ప్రభాకర్ , నరేష్ , క్రాంతి, వెంకటేష్ .

## పుష్కరాల నాటికి ఆలయాలకు ప్రత్యేక శోభ..

**ముఖ్యమంత్రి ముందుచూపుతో పుష్కర పనులు..**

**రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**



**వెల్గటూర్, జూలై 05(నేటి మన దేశమ్ ప్రతినిధి):** గోదావరి పుష్కరాలకు ముందే గోదావరి తీరంలోని ఆలయాలకు కొత్త శోభ తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలోని శ్రీ కోటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోదావరి పుష్కరాలకు ఏడాది ముందుగానే ఏర్పాట్లు చేయడానికి బడ్జెట్ లో నిధులు కేటాయించారని మంత్రి అన్నారు. గోదావరి తీరం వెంట బాసర నుంచి భద్రాచలం వరకు ఉన్న ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర అభివృద్ధికి నిధులు కేటాయించడంతో పాటు కోటిలింగాలలోని కోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ.10 కోట్లు కేటాయించినట్లు మంత్రి వివరించారు. ధర్మపురి నియోజకవర్గానికి పుష్కర పనుల కోసం రూ.117 కోట్లు కేటాయించగా ఇందులో కోటిలింగాలలో పుష్కర ఘాట్ నిర్మాణానికి రూపాయలు 8 కోట్లు కోటిలింగాల నుండి పాశీగాం వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 8 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ధర్మపురి ఉగ్ర నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 10 కోట్లు కేటాయించగా వెల్గటూర్ నుండి కోటిలింగాల వరకు నాలుగు లైన్ల రహదారి విస్తరణ కొరకు రూ. 20 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. కోటిలింగాలతోపాటు రాజక్క పల్లి వద్ద మిని ట్యాంక్ బండ్ మాదిరిగా నిర్మాణం చేస్తామని మంత్రి తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు.

**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత..** కోటిలింగాల గ్రామానికి చెందిన మంచి కట్ల మణితేజ ఇటీవల కుక్క కాటుకు గురై మరణించగా ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.5లక్షల చెక్కును మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఈ సందర్భంగా మణితేజ కుటుంబ సభ్యులకు మంత్రి అందజేశారు.

**గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి అడ్లూరి..** వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రభుత్వం మంజూరు చేసిన సింగం రాజేశ్వరి - తిరుపతి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలను సందర్శించిన జోనల్ అధికారిణి



**కారేపల్లి :,జూలై 05 (నేటి మనదేశమ్):** ఖమ్మం జిల్లా కారేపల్లి మండల కేంద్రంలోని కవిత ఇంజనీరింగ్ కళాశాల భవనంలో నిర్వహిస్తున్న తెలంగాణ గిరిజన బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలను (ఇల్లందు) ఆదివారం భద్రాద్రి జోనల్ అధికారి పోతుల అపర్ణ సందర్శించారు. ముందుగా వంటశాలకు వెళ్లి నిర్వాహకులతో మాట్లాడి విద్యార్థులకు అందజేస్తున్న మెనూను పరిశీలించారు. అనంతరం తరగతి గదులలోకి వెళ్లి విద్యార్థుల సబ్జెక్టుల వారిగా ప్రతిభను తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు, వసతి గృహాల నిర్వహణను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం, నాణ్యమైన భోజనం సమయానికి అందుతుందో లేదో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్‌లో అన్ని గ్రూపులలో తక్షణ ప్రవేశాలను కల్పించేందుకు సోమవారం ఖమ్మం జిల్లా తిరుమలయపాలెంలో బాలురకు, టేకులపల్లిలో బాలికలకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లిలో బాలురకు, ములకలపల్లిలో బాలికలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గురుకుల సంక్షేమ పాఠశాలలు, కళాశాలల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు. విద్యార్థులకి ఎటువంటి అసౌకర్యాలు కలిగించకుండా తెలంగాణ ప్రభుత్వం మౌలిక వసతులు, నాణ్యత ప్రమాణాలను పాటిస్తుందన్నారు. ఆమె వెంట పాఠశాల ప్రిన్సిపల్ వాణి, వైస్ ప్రిన్సిపల్ రత్నలత, బోధన బోధనేతర సిబ్బంది ఉన్నారు.




## ఎన్టీఆర్ & నెల్సన్... సాధ్యమవుతుందా?



జైలర్ తర్వాత దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ పేరు ఏ స్థాయిలో సౌత్ మొత్తం మారుమ్రోగిపోయిందో అభిమానులు అంత సులభంగా మర్చిపోలేరు. సూపర్ స్టార్ రజనీకాంత్ వరస ఫ్లాపులతో ఉన్నప్పుడు ఆయనకంత పెద్ద బ్లాక్ బస్టర్ ఇవ్వడం చిన్న విషయం కాదు. అందుకే జైలర్ 2 కూడా ఓకే అయిపోయి అక్టోబర్ విడుదలకు రెడీ అవుతోంది. అయితే సితార సంస్థకు తనో కమిట్ మెంట్ ఇచ్చాడు. అది కూడా జూనియర్ ఎన్టీఆర్ హీరోగా ఒక పెద్ద ప్యాన్ ఇండియా మూవీ తీయాలనే ప్లాన్ తో. ఇదంతా గతం. ఇప్పుడు వర్తమానంలోకి వద్దాం. నెల్సన్ దిలీప్ కుమార్ జైలర్ 2 పూర్తి చేసిన వెంటనే రజినీకాంత్ కమల్ హాసన్ మల్టీస్టారర్ పనులు మొదలుపెట్టాలి. ఇది ఆషామాషీ సినిమా కాదు. 38 సంవత్సరాల తర్వాత ఇద్దరు దక్షిణాది లెజెండ్స్ స్క్రీన్ పంచుకోబోతున్నారు. దానికి తగ్గట్టే సెటప్, స్క్రిప్ట్ ఉండాలి. కొంచెం ఎక్కువ సమయం అవసరం పడేలా ఉండటంతో ఈలోగా ధర్మన్ పూర్తి చేసుకుందామని రజని అందులో బిజీ అయ్యారు. డిసెంబర్ కంతా ఫ్రీ అయిపోతారు. ఈ లెక్కన రజని కమల్ మూవీ 2028లో రిలీజ్ అవుతుంది. అంతకన్నా ముందు కష్టమే. ఇక జూనియర్ ఎన్టీఆర్ విషయానికి వస్తే డ్రాగన్ అయిపోయాక త్రివిక్రమ్ తో ప్యాన్ వరల్డ్ ఫాంటసీ మూవీ అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనికి ఎంత సమయం పడుతుందో చెప్పలేం. కమర్షియల్ కథలకే ఎక్కువ టైం తీసుకునే మాటల మాంత్రికుడు ఇప్పుడీ విజువల్ గ్రాండియర్ కి ఎంత సమయం అడుగుతారో తెలియదు. ఇది కూడా ఇంచుమించు 2028 కంటే ముందు వచ్చే ఛాన్స్ లేదు. సో ఈ కలయిక కార్యరూపం దాల్చాలన్నా రెండు సంవత్సరాలకు పైగా వెయిట్ చేయాల్సిందే. నాగవంశీ అయితే ఈ కాంబినేషన్ వదలను అనే పట్టుదల చూపిస్తున్నారు. మరి నెల్సన్ ఏమంటారో చూడాలి. ఎలాగూ జైలర్ 2 ప్రమోషన్స్ టైంలో బయటికి వస్తారు కాబట్టి అప్పుడేమైనా క్లారిటీ ఇస్తారేమో. తమిళ డైరెక్టర్లు ఈ మధ్య తెలుగు స్టార్లతో పని చేయడానికి ఉవ్విల్లూరుతున్నారు. నెల్సన్ కూడా అదే రీతిలో టెంప్ట్ అయినట్టు ఉన్నాడు. తారక్ కోసం ఎలాంటి కథ రాసుకున్నాడో.

## బేబీకి మూడు రెట్లు ఉంటుందా?



చిన్న సినిమాల మీద జనాల్లో ఆసక్తి పెంచేందుకు, వాళ్లను థియేటర్లకు రప్పించేందుకు మేకర్స్ తమ చిత్రాల గురించి కొంచెం ఎక్కువ చేసే చెప్పుకుంటూ ఉంటారు. ఈ శుక్రవారం రిలీజైన రావు బహదూర్ గురించి కూడా టీం చాలా గొప్పగానే చెప్పుకుంది. బాహుబలి, ఆర్ఆర్ఆర్ తరహాలో వేరే ఇండస్ట్రీలు చెప్పుకునే తెలుగు సినిమా ఇదన్నారు. అంతే కాక సత్యదేవ్‌ను కమల్ హాసన్‌కు రీప్లేస్మెంట్ అని కూడా స్టేట్మెంట్ ఇచ్చేశారు. ఐతే రావు బహదూర్ మంచి సినిమానే అయినా, సత్యదేవ్ బాగా పెర్ఫామ్ చేసినా.. సినిమా చూసినపుడు ఆ స్టేట్మెంట్లు అయితే అతిగానే అనిపించాయి. ఇప్పుడు చెన్నై లవ్ స్టోరీ గురించి రచయిత, నిర్మాత సాయి రాజేష్ వ్యాఖ్యలు కూడా ఇలాగే కొంచెం బోర్డర్ దాటేసినట్లు కనిపిస్తున్నాయి. తాను తీసిన బేబీ సినిమాకు చెన్నై లవ్ స్టోరీ మూడు రెట్లు ఉంటుందని ఆయన స్టేట్మెంట్ ఇవ్వడం గమనార్హం. చెన్నై లవ్ స్టోరీ సినిమాను తాను ఇప్పటికే పదిసార్లు చూశానని.. తాను తీసిన బేబీ సినిమాలో ఉన్న ఎమోషన్‌తో పోలిస్తే రెండు రెట్లు కాదు, మూడు రెట్లు గొప్ప సినిమా ఇది అవుతుందనడంలో సందేహం లేదని సాయిరాజేష్ అన్నాడు. ఈ సినిమాను ప్రేక్షకులు సూపర్ హిట్ చేస్తారా, బ్లాక్ బస్టర్ చేస్తారా అన్నది వాళ్ల చేతుల్లో ఉందని.. కానీ మంచి సినిమా తీయడం మాత్రం తమ చేతుల్లో ఉందని.. తాము మాత్రం చాలా గొప్ప సినిమా చేశామని చాలా నమ్మకంగా చెప్పగలమని సాయి రాజేష్ అన్నాడు. మరో నిర్మాత ఎస్కేఎన్ మాట్లాడుతూ.. ఒక మెగా అభిమానిగా తనకు జులై 24 చాలా స్పెషల్ అని.. ఆ రోజే ఇంద్ర, తొలి ప్రేమ సినిమాలు రిలీజై బ్లాక్‌బస్టర్లు అయ్యాయని.. అదే కోవలో చెన్నై లవ్ స్టోరీ కూడా పెద్ద సక్సెస్ అవుతుందని.. ముందు రోజు రాత్రే ఈ చిత్రానికి పెయిడ్ ప్రిమియర్స్ పెద్ద ఎత్తున వేస్తామని చెప్పాడు. కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ జంటగా నటించిన చెన్నై లవ్ స్టోరీకి రవి నంబూరి దర్శకత్వం వహించాడు. మరి సాయి రాజేష్ చెబుతున్నంత గొప్పగా చెన్నై లవ్ స్టోరీ ఉంటుందా.. బేబీని మించిన సినిమా అవుతుందా అన్నది చూడాలి.

## 'అబ్సెషన్' గురించి అంత మాట అనేశారేంటి వంశీ



మొన్నటిదాకా ఒక చిన్న సినిమా ప్రపంచ సినీ ప్రియులను ఊపేయడం అబ్సెషన్ విషయంలోనే జరిగింది. అతి తక్కువ బడ్జెట్ తో రూపొంది వందల కోట్ల వసూళ్లను మంచి నీళ్లు తాగినంత ఈజీగా రాబట్టిన ఈ సైకో డ్రామా హైదరాబాద్ లో చాలా రోజులు హౌస్ ఫుల్స్ తో నడిచింది. జిల్లా కేంద్రాల్లో పెద్ది వల్ల ఒకటి రెండు వారాలు ఆలస్యంగా విడుదలైనా కలెక్షన్లు కురిపించుకుంది. తెలుగు డబ్బింగ్ లేకుండా చాలా చోట్ల సబ్ టైటిల్స్ వేయ కుండా ఇంత మొత్తం రాబట్టడం మాములు విషయం కాదు. అయితే నిర్మాత నాగవంశీ దీన్ని అనాలిసిస్ చేసిన కోణం ఇంకోలా ఉంది. లెనిన్ ప్రమోషన్లలో భాగంగా మా ప్రతినిధికిచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టెక్నికల్ అంశాల కోసం మనోళ్లు అబ్సెషన్ చూడలేదని, ఒక అమ్మాయిబ్ సైకోగా మారి ప్రియుడిని వేధిస్తే ఎలా ఉంటుందో చూద్దామని వచ్చారని కొత్త నిర్వచనం ఇచ్చారు. ఇలా అంటే తన మీద సోషల్ మీడియాలో అటాక్ జరుగుతుందని చెప్పడం గమనార్హం. గతంలో క్రిస్టోఫర్ నోలన్ సినిమాల గురించి వంశీ చేసిన కామెంట్స్ వైరలయ్యాయి. నాణేనికి రెండు వైపులా తరహాలో నాగవంశీ చెప్పిన దాంట్లో తప్పు ఒప్పు రెండూ ఉన్నాయి. భాష అర్థం కాకపోయినా అందులో అంత గొప్పగా ఏముందో అని చూసిన ఆడియన్స్ భారీగా ఉన్నారు. ఊహించని ట్విస్టులతో హీరోయిన్ చేసే మర్డర్లకు థ్రిల్ అయినవాళ్ళు బోలెడు. ఇంకోవైపు సౌండ్ డిజైన్, కెమెరా వర్క్, దర్శకుడి ఆలోచనా విధానంకు అబ్బురపడి చూసినవాళ్లు ఎక్కువే. సో ఇదేదో ఆషామాషీ హిట్టుగా తీసుకునే మూవీ అయితే ఖచ్చితంగా కాదు. అబ్సెషన్ ఎందరికో స్ఫూర్తిగా నిలిచింది. తక్కువ ఖర్చులో అద్భుతాలు చేయొచ్చని అర్థమయ్యాక చాలా మంది ఫిలిం మేకర్స్ ఇప్పుడా దారిలోనే వెళు తున్నారు. స్టార్ క్యాస్టింగ్ లేకుండా కేవలం మౌత్ టాక్ తో ఒక సినిమా ఇంత పెద్ద స్థాయికి వెళ్లడం ఒక రిఫరెన్స్ గా మారింది. గత రెండు నెలల్లో ఎందరో టాలీవుడ్ బాలీవుడ్ సెలబ్రిటీలు పలు సందర్భాల్లో అబ్సెషన్ ప్రస్తావన తెచ్చి మరీ దాని గొప్పదనాన్ని పంచుకున్నారు. అన్నట్టు అబ్సెషన్ 2 ఉంటుందా లేదాని మూవీ లవర్స్ ఎదురుచూస్తున్నారు.

## దీపిక బాటలో కాజల్... కొన్ని గంటలే...!



రోజుకు 8 గంటలకు మించి పని చేయనంటూ ఈ మధ్య దీపిక పదుకొనే ఫిలిం మేకర్స్‌కు కండిషన్ పెట్టడం ఎంత చర్చనీయాంశం అయిందో తెలిసిందే. దీని వల్ల ఆమె కల్కి-2, స్పిరిట్ లాంటి క్రేజీ ప్రాజెక్టులకు దూరం కావాల్సిన పరిస్థితి కూడా తలెత్తిందని వార్తలు వచ్చాయి. ఐతే ఈ కండిషన్ విషయంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. సినిమా షూటింగ్ అన్నది ఎందరో డేట్లతో ముడిపడి ఉంటుంది, ఇంకా ఎన్నో ఇబ్బందులు ఉంటాయి కాబట్టి.. టైమింగ్స్ విషయంలో మరీ అంత పర్టికులర్‌గా ఉంటే ఎలా అనే ప్రశ్నలు వేశారు కొందరు. మరి కొందరేమో దీపిక పద్ధతి కరెక్టే అని వాదించారు. సినిమా నటులకు వ్యక్తిగత జీవితాలు ఉండవా.. ప్రతిరోజూ కాంప్రమైజ్ అవుతూ పోతే కష్టం కదా అన్న వాదన వినిపించింది. హీరోయిన్లలో కొందరు దీపికకు మద్దతుగా గళం విప్పారు. ఇప్పుడు కాజల్ అగర్వాల్ కూడా అదే తరహాలో మాట్లాడుతోంది.

తాను కూడా వర్కింగ్ అవర్స్ విషయంలో ఇప్పుడు చాలా పర్టికులర్‌గా ఉంటున్నట్లు ఆమె చెప్పింది. ఒకప్పుడు తాను రౌండ్ ద క్లాక్ పని చేశానని.. టైమింగ్స్ చూసుకునేదాన్ని కాదని.. కానీ ఇప్పుడు మాత్రం అలా పని చేయలేనని చందమామ స్పష్టం చేసింది. ఇప్పుడు తనకు పెళ్లయి ఒక కుటుంబం ఉందని, కొడుకు ఉన్నాడని.. వాళ్ల కోసం సమయం కేటాయించాల్సిందే అని.. కాబట్టి రోజూ ఇన్ని గంటలే పని చేస్తానని, ఆదివారాలు షూటింగ్‌కు రానని ముందే అగ్రిమెంట్లో స్పష్టం చేస్తున్నానని కాజల్ వెల్లడించింది. ఆర్టిస్టులు ఇలా కోరుకోవడం తప్పేమీ కాదని ఆమె అభిప్రాయపడింది. అన్ని రంగాల్లో పని వేళలు ఉన్నప్పుడు సినీ రంగంలో మాత్రం ఎందుకు ఉండకూడదని ఆమె పేర్కొంది. పెళ్లి తర్వాత కాజల్ కెరీర్ కొంచెం నెమ్మదించగా.. ఇటీవల ఆమె నందమూరి బాలకృష్ణ కొత్త సినిమాతో మళ్లీ వార్తల్లోకెక్కింది. హిందీలో కాజల్ నటించిన ది ఇండియా స్టోరీ ఈ నెల 24న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# బిజినెస్ న్యూస్



## ఆ కంటెంట్‌ను వెంటనే తొలగించండి

### : మెటాకు కేంద్రం ఆదేశాలు..




చిన్నారులపై లైంగిక వేధింపులను ) ప్రేరేపించేలా ఉన్న ఇన్‌స్టాగ్రామ్ ప్రకటనల విషయంలో కేంద్ర ప్రభుత్వం మెటా (వీమ్మె)కు నోటీసులు జారీ చేసినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. వేధింపులను పోత్సహించేలా ఇన్‌స్టాలో ఉన్న ప్రకటనలు (Child Abuse Advertisements), కంటెంట్‌ను వెంటనే తొలగించాలని ఆదేశించింది. ఈ విషయం పై 7రోజుల్లోగా వివరణ ఇవ్వాలని పేర్కొంది. వివరణ ఇవ్వడంలో విఫలమైతే.. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఇలాంటి ప్రకటనలకు ఎలా ఆమోదం ఇచ్చారని కేంద్రం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఆరోపణలు వెలుగులోకి వచ్చినప్పటి నుంచి ఎటువంటి దిద్దుబాటు చర్యలు తీసుకున్నారో తెలియజేయాలని మెటా (వీమ్మె)ను ఆదేశించింది. థర్డ్ పార్టీ కంటెంట్ అయినప్పటికీ ప్రకటనల ద్వారా మెటాకే ఆదాయం వస్తుంది కాబట్టి.. ఈ ఆరోపణలు నిజమని తేలితే ఆ సంస్థనే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది.

## హోండా కారుపై రూ.2.15 లక్షల డిస్కౌంట్!



జూలై 2026 నెలలో హోండా కార్స్ ఇండియా.. ఎంపిక చేసిన కొన్ని కార్లపై ఆకర్షణీయమైన డిస్కౌంట్లను, ప్రయోజనాలను ప్రకటించింది. ఇందులో నగదు తగ్గింపు, ఎక్స్ఛేంజ్ బోనస్, కార్పొరేట్ బెనిఫిట్స్ వంటి ప్రయోజనాలు ఉన్నాయి. అయితే ఈ ఆఫర్స్ కేవలం జూలై 31 వరకు మాత్రమే అందుబాటులో ఉంటాయి. హోండా ఎలివేట్ కారుపై కంపెనీ గరిష్టంగా రూ.2.15 లక్షల డిస్కౌంట్ అందిస్తోంది. ఇందులో రూ. 40,000 వరకు నగదు తగ్గింపు, రూ. 30,000 వరకు ఎక్స్ఛేంజ్ ప్రయోజనం, కార్పొరేట్ ఆఫర్లు, లాయల్టీ ప్రయోజనాలు ఉన్నాయి. సాధారణంగా హోండా ఎలివేట్ ధరలు రూ. 11.60 లక్షల నుంచి రూ. 16.16 లక్షల మధ్య ఉన్నాయి. అయితే ఇది దేశీయ విఫణిలో హ్యుందాయ్ క్రెటా , కియా సెల్టోస్ , టాటా సియెర్రా, మారుతి విక్టోరిస్, మారుతి గ్రాండ్ విటారా, రెనాల్ట్ డస్టర్‌లకు ప్రత్యర్థిగా ఉంటుంది. సెడాన్ల విభాగంలో కొత్త హోండా అమేజ్ కొనుగోలుపై రూ. 67,000 వరకు ప్రయోజనాలు లభిస్తున్నాయి. హోండా అమేజ్ సెకండ్ జనరేషన్ మోడల్ మీద రూ. 58,000 వరకు డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నాయి. అయితే హోండా సిటీ ఫేస్‌లిఫ్ట్ కొనుగోలుపైన ఎలాంటి తగ్గింపులు లేదు. ఎందుకంటే ఈ కారు ఇటీవలే షోరూమ్‌లలోకి వచ్చింది. చీశీవ: కంపెనీ అందించే డిస్కౌంట్స్ లేదా ప్రయోజనాలు నగరాన్ని బట్టి మారుతూ ఉంటాయి. కాబట్టి కొనుగోలుదారులు మీరు కొనే కారుపై ఎంత డిస్కౌంట్ లభిస్తుంది అనే వివరాలను ఖచ్చితంగా తెలుసుకోవడానికి సమీపంలోని డీలర్షిప్ సందర్శించాలి.

## వాతావరణ నష్టాలకు 'సర్వత్ర సురక్ష' భరోసా



వాతావరణ మార్పులు, ప్రకృతి విపత్తుల వల్ల తలెత్తే ఆర్థిక నష్టాల నుంచి బీమాదారులకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వ రంగంలోని ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ సరికొత్త పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. 'సర్వత్ర సురక్ష పారామెట్రిక్ పాలసీ' పేరుతో ఈ బీమా పాలసీని విడుదల చేసింది. సంప్రదాయ బీమా పద్ధతులకు, ఆధునిక రిస్క్ మేనేజ్‌మెంట్ పరిష్కారాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడమే ఈ పథకం ముఖ్య లక్ష్యమని సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ జోషి వెల్లడించారు.

అందరికీ ప్రయోజనం.. వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాల ప్రభావానికి గురయ్యే వ్యక్తులు, రైతులు, వ్యాపార, విద్యా/ప్రభుత్వ సంస్థలు, వివిధ వర్గాలకు అన్ని రకాల రక్షణలు కల్పించే ఈ పాలసీ ఎంతో అనుకూలంగా ఉంటుందని జోషి పేర్కొన్నారు. వాతావరణంలో ఆకస్మిక మార్పుల వల్ల నష్టపోయే పాలసీదారులకు సకాలంలో ఆర్థిక సహాయాన్ని అందించి, వారు త్వరగా కోలుకునేలా చేయడానికి ఈ పాలసీని రూపొందించినట్లు వివరించారు.

క్లెయిం చెల్లింపులు ఇలా..

ఈ పారామెట్రిక్ బీమా విధానంలో క్లెయిముల చెల్లింపు ప్రక్రియ అత్యంత వేగంగా జరుగుతుంది. కనీస పత్రాలతో, ఎంతో సులభంగా, పారదర్శకంగా త్వరితగతిన క్లెయిములు పరిష్కారం కావడం ఈ పాలసీ ప్రత్యేకత. ఈ పాలసీ కింద చెల్లింపులు.. వాతావరణాన్ని కొలిచే నిర్దిష్ట ప్రమాణాల ఆధారంగా ఉంటుంది. ఉష్ణోగ్రత, వర్షపాతం, గాలి వేగం లాంటి కొలవదగిన అంశాలను బీమా నిబంధనల్లో పేర్కొంటారు. ముందుగా నిర్ణయించుకున్న ప్రకృతి విపత్తుల తీవ్రత (అతి భారీ వర్షపాతం, తుపాను, భూకంపం వంటివి) ఒప్పందంలో పేర్కొన్న పరిమితికి చేరిన వెంటనే, క్లెయిం మొత్తం నేరుగా అందుతుంది. ఇందులో వాస్తవంగా జరిగిన నష్టంతో సంబంధం లేకుండా, ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారమే చెల్లింపులు జరుగుతాయి.

## ఐఫోన్ కొనేందుకు ఇది మంచి సమయం!




అమెజాన్ ప్రైమ్ డే సేల్ సందర్భంగా.. యాపిల్ ఐఫోన్ 16పై భారీ ధర తగ్గింపును ప్రకటించారు. ప్రారంభంలో రూ.79,900 ధరతో విడుదలైన 128+దీ వేరియంట్ ఇప్పుడు రూ.62,900కే అందుబాటులో ఉంది. అంటే వినియోగదారులకు నేరుగా రూ.17,000 వరకు తగ్గింపు లభిస్తోందన్నమాట. అంతేకాకుండా.. అర్హత కలిగిన క్రెడిట్ కార్డులతో కొనుగోలు చేస్తే అమెజాన్ పే క్యాష్‌బ్యాక్ రూపంలో రూ.3,145 వరకు తిరిగి పొందే అవకాశం ఉంది. దీంతో ఈ ఫోన్ రూ.59,755లకు లభిస్తుంది. ఈ సేల్‌లో అమెజాన్.. ఐఫోన్ 16పై సుమారు 21 శాతం డిస్కౌంట్ అందిస్తోంది. అదనంగా ఎంపిక చేసిన క్రెడిట్ కార్డులు, ఎస్‌బీఐ డెబిట్ కార్డులపై రూ.1,750 వరకు ఇన్‌స్టంట్ డిస్కౌంట్ కూడా లభిస్తుంది. అంతే కాకుండా.. పాత స్మార్ట్‌ఫోన్‌ను ఎక్స్ఛేంజ్ చేస్తే, దాని మోడల్, కండిషన్లను బట్టి గరిష్టంగా రూ.41,050 వరకు ఎక్స్ఛేంజ్ విలువ పొందే అవకాశం ఉంది. దీంతో కొత్త ఐఫోన్‌ను మరింత తక్కువ ధరకు కొనుగోలు చేయవచ్చు. ఈ ఆఫర్‌ను పొందాలంటే అర్హత కలిగిన క్రెడిట్ కార్డుతో కొనుగోలు చేయాలి. క్యాష్‌బ్యాక్ మొత్తం కొనుగోలు పూర్తైన తర్వాత అమెజాన్ పే బ్యాలెన్స్ రూపంలో జమ అవుతుంది. ఒకవేళ వినియోగదారుల వద్ద పాత స్మార్ట్‌ఫోన్ ఉంటే, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌ను కూడా కలిపి మరింత ఆదా చేసుకోవచ్చు. అలాగే ఒకేసారి మొత్తం చెల్లించలేని వారు ఎంపిక చేసిన బ్యాంక్ కార్డులపై నో-కాస్ట్ ఈఎంఐ సదుపాయాన్ని కూడా ఉపయోగించుకోవచ్చు. ఫీచర్ల విషయానికి వస్తే.. ఐఫోన్ 16లో 6.1 అంగుళాల సూపర్ రెటినా XDR OLED డిస్‌ప్లే ఉంటుంది. ఇందులో యాపిల్ ాా18 చిప్‌సెట్ ఉండటంతో వేగవంతమైన పనితీరు లభిస్తుంది. యాపిల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లకు కూడా ఈ ఫోన్ సపోర్ట్ చేస్తుంది. ఫోటోగ్రఫీ కోసం 48 మెగాపిక్సెల్ ఫ్యూజన్ మెయిన్ కెమెరా, 12 మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ కెమెరా, సెల్ఫీలు, వీడియో కాల్స్ కోసం 12 మెగాపిక్సెల్ ట్రూడెప్త్ ఫ్రంట్ కెమెరాను అందించారు. ఇంకా ఈ స్మార్ట్‌ఫోన్ 5+ కనెక్టివిటీ, ఖూదీ టైప్-సీ పోర్ట్, ఖ68 డస్ట్ అండ్ వాటర్ రెసిస్టెన్స్, మ్యాగ్‌సేఫ్ వైర్‌లెస్ ఛార్జింగ్ వంటి ఆధునిక ఫీచర్లతో వస్తుంది. ఒకసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే గరిష్టంగా 22 గంటల వీడియో ప్లేబ్యాక్ అందుతుందని యాపిల్ పేర్కొంది. మొత్తం మీద అమెజాన్ ప్రైమ్ డే సేల్‌లో లభిస్తున్న భారీ తగ్గింపులు, క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్ ఆఫర్లు, నో-కాస్ట్ ఈఎంఐ వంటి ప్రయోజనాలతో ఐఫోన్ 16 కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది మంచి అవకాశం.

# వైభవంగా శ్రీ రాముల వారి విగ్రహ ప్రతిష్ట

## దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి
## వెంకటాద్రిపాలెం గ్రామంలో ఘనంగా విగ్రహాల ప్రతిష్ఠాపన



**మిర్యాలగూడ జూలై 05 (నేటి మనదేశమ్ ప్రతినిధి)**దేవాలయాలు ఆధ్యాత్మికతకు, భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాల పరిరక్షణకు నిలయాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం కేశవనగర్ కాలనీలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయాయంలో శ్రీ రాముల మరియు శ్రీ గణపతి స్వామి విగ్రహాలు ప్రతిష్టాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ రాముల వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. దేవాలయాలు ప్రజల్లో భక్తి, నైతిక విలువలు, సామాజిక ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధి ద్వారా గ్రామాలు, పట్టణాల్లో ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలోపేతం అవుతుందని, భావితరాలకు మన గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను అందించేందుకు దేవాలయాలు వేదికలుగా నిలుస్తాయని అన్నారు.అనంతరం దీూ= బ్రదర్స్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని మీూా -దీూ= గారు ప్రారంభించి, స్వయంగా భక్తులకు అన్నప్రసాదం అందజేశారు... ఈ సేవా కార్యక్రమాన్ని భక్తులు, స్థానిక ప్రజలు అభినందిస్తూ దీూ= బ్రదర్స్ సేవా కార్యక్రమాలను ప్రశంసించారు...ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు మరియు స్థానికులు పాల్గొన్నారు...

# జర్నలిస్టుల సంక్షేమానికి సమష్టి కృషి అవసరం

## హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ




**కామారెడ్డి/హైదరాబాద్, జూలై 05. (నేటి మనదేశమ్ ప్రతినిధి)** జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు, మీడియా యాజమాన్యాలు, పాత్రికేయ సంఘాలు సమన్వయంతో పనిచేయాలని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లోని హైబిట్స్ లో గల తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియం రాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.నిజాయితీ, నిబద్ధతతో వార్తలను




ప్రజలకు అందించే పాత్రికేయుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా జర్నలిస్టులు తమ నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని సూచించారు. జర్నలిస్టులకు ఆరోగ్య బీమా, గృహ వసతి, పెన్షన్, ప్రమాద బీమా వంటి సంక్షేమ పథకాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు సానుకూలంగా స్పందించాలని కోరారు.రైల్వే పాసుల పునరుద్ధరణ అంశాన్ని మళ్లీ కేంద్రం దృష్టికి తీసుకెళ్తా...జర్నలిస్టులకు గతంలో అమలులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీ పాసుల పునరుద్ధరణ అంశాన్ని మరోసారి కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హామీ ఇచ్చారు. రాష్ట్ర జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో మాట్లాడిన ఆయన, ఈ అంశాన్ని గతంలోనూ కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారు. జర్నలిస్టుల వృత్తిపరమైన అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే పాసుల సౌకర్యాన్ని పునరుద్ధరించాలని మరోసారి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, వారి వృత్తిపరమైన సౌకర్యాల కోసం తనవంతు కృషి కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన జర్నలిస్టు ప్రతినిధులు తమ సమస్యలు, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు సంక్షేమ కార్యక్రమాల అమలుకు సంఘటితంగా కృషి చేయాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర టీజెఏ అడ్వయిజరి కమిటీ చైర్మెన్ ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ టి జే ఏ ను ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందని, అన్ని జిల్లాలో అక్రిడిటేషన్ కమిటీలు వేశామని, డిఎంఏసీ. కమిటీలు జిల్లాలో టి జే ఏ సభ్యత్వం పెంచాలన్నారు. టి జే ఏ ను ప్రభుత్వం గుర్తించినందుకు ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎన్ యూ జే (ఐ) కృషి చేస్తుందని ఎన్ యూ జే (ఐ) జాతీయ ఉపాధ్యక్షుడు ఉక్కల్కర్ రాజేందర్ నాథ్ మాట్లాడుతూ అన్నారు. జర్నలిస్ట్ రైల్వే పాస్ ల గురించి పలుమార్లు కేంద్రం మంత్రుల దృష్టికి తీసుకెళ్ళాం అన్నారు. టి జే ఏ అక్రిడిటేషన్ జిల్లా కమిటీలకు పలు సూచనలు చేసారు. టి జే ఏ కు తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు ఇచ్చినందుకు సీఎం.రేవంత్ రెడ్డి కి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, టి జే ఏ కు ప్రభుత్వ గుర్తింపు కోసం సహకారం అంధుబచిన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కు కృతజ్ఞతలు తెలిపారు.టి జే ఏ రాష్ట్ర అధ్యక్షులు రమణ రావు మాట్లాడుతూ రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీ సభ్యునిగా అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ వచ్చేలా చేస్తున్నాం అన్నారు. సమిష్టి కృషి వల్ల ప్రభుత్వం టి జే ఏ ను గుర్తించిందన్నారు. జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై తమ దృష్టికి తేవాలన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీల సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ నిజమోద్దీన్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి ఉంటుందన్నారు. తెలంగాణ తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్. ఏ ఎస్ రావు జర్నలిస్తుల సంక్షేమం పై మాట్లాడారు. ఈ సమావేశంలో ఎన్ యూ జే (ఐ )కార్యవర్గ సభ్యుడు ధన్నారపు రాజలింగం మాట్లాడుతూ జర్నలిస్టులంతా ఏకతాటిపై వచ్చి ఉప్పల లక్ష్మణ్ ఆధ్వర్యంలో టి జే ఏ యొక్క కార్యక్రమాలను విస్తరింప చేయాలని తెలిపారు, టిజేఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరీ, టి జేఏ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు ఖాసీం, కార్యదర్శి నాగస్వామి, కోశాధికారి ఖలీల్ అహ్మద్, టి జే ఏ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు చింతల నీలకంఠం, పలు జిల్లాల డిస్ట్రిక్ట్ అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు.జూదం గెలిపించేది డబ్బు కాదు... ఓడిపోయేది జీవితం

# ఫార్మాసిటీ కాలుష్యంపై సరస్వతి కవుల పోరాటం.. స్పందించని ప్రజాప్రతినిధులు



**(యాచ్రారం):,జూలై 05 (నేటి మనదేశమ్):** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని ఫార్మాసిటీ ప్రాజెక్టు వల్ల ఏర్పడే కాలుష్య ప్రభావాలపై ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ, గ్రామాల భవిష్యత్తు కోసం సామాజిక కార్యకర్త సరస్వతి కావుల చేస్తున్న ఉద్యమం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి కాకపోయినా, గ్రామాల భూమి, నీరు, గాలి కాలుష్యానికి గురికాకుండా కాపాడాలనే లక్ష్యంతో ఆమె ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. గ్రామాల్లో సమావేశాలు నిర్వహిస్తూ, ఫార్మాసిటీ వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే పర్యావరణ, ఆరోగ్య సమస్యలపై ప్రజలనుచైతన్యపరుస్తున్నారు.అయితే, ప్రజల సమస్యలపై స్పందించాల్సిన ప్రజాప్రతినిధులు ఈ అంశంపై మౌనంగా ఉండడం పట్ల ఆయా గ్రామల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, గ్రామాల భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై నాయకులు స్పందించాలని వారు కోరుతున్నారు.ఫార్మాసిటీ వల్ల భూగర్భ జలాలు, వ్యవసాయ భూములు, ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడే అవకాశాలు ఉన్నాయని పర్యావరణ నిపుణులు ఇప్పటికే హెచ్చరిస్తున్న నేపథ్యంలో, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సామాజిక కార్యకర్తలు సూచిస్తున్నారు.గ్రామాల భవిష్యత్తు కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి రైతులు, మహిళలు, యువతతో పాటు ప్రజాసంఘాలు, ప్రజాప్రతినిధులు కూడా మద్దతు ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో మంత్రి వాకిట

## శ్రీహరిని కలిసిన ఖాదర్ గోరి బ్రదర్స్



**షాద్ నగర్ ,జూలై 05 (నేటి మనదేశమ్):** అమరచింత దర్గా ఉరుసులో ఏళ్లుగా అన్నదానం చేస్తున్న ఖాదర్ గోరి సేవలను అభినందించిన మంత్రిషాద్‌నగర్: షాద్‌నగర్ పర్యటనకు వచ్చిన రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాలాభివృద్ధి, క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రి వాకిట శ్రీహరిని స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఖాదర్ గోరి బ్రదర్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖాదర్ గోరితో పాటు హైదర్ గోరి, కొత్తపేట ఉస్మాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిట శ్రీహరి మాట్లాడుతూ, అమరచింతలో జరిగే హజ్రత్ రాజావలి దర్గా ఉరుసు సందర్భంగా ఖాదర్ గోరి ఎన్నో సంవత్సరాలుగా నిరంతరంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ప్రతి సంవత్సరం దూరం నుంచి వచ్చి భక్తులకు సేవ చేయడం సామాజిక సేవకు నిదర్శనమని అన్నారు.ఖాదర్ గోరి మాట్లాడుతూ, అమరచింత దర్గా అభివృద్ధి, ఉరుసు నిర్వహణ విషయంలో మంత్రి వాకిట శ్రీహరి ఎప్పటికప్పుడు సహకరిస్తూ వస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో కూడా మంత్రి ఆశీస్సులు, సహాయ సహకారాలు తమకు అందించాలని కోరారు. ఈ సమావేశానికి అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్కు ఖాదర్ గోరి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సమావేశం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# ఎల్లారెడ్డిలో జూదంపై పోలీసుల ఉక్కుపాదం

## - ఐదుగురు పట్టివేత, రూ.21,350 నగదు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం
## యువత జూదానికి దూరంగా ఉండాలి... లక్ష్యాల వైపు అడుగులు వేయాలి -
## - జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర




**కామారెడ్డి,జూలై 05.(నేటి మనదేశమ్ ప్రతినిధి)**ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి విశ్వసనీయ సమాచారం మేరకు ఎల్లారెడ్డి యస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు దాడి నిర్వహించి, అక్రమంగా జూదం (గేమింగ్) ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.దాడిలో నిందితుల వద్ద నుంచి రూ. 21,350/- నగదుతో పాటు 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎల్లారెడ్డి పోలీసులు తెలిపారు.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ..."జూదం అనేది కేవలం చట్టవిరుద్ధమైన చర్య మాత్రమే కాదు... అది కుటుంబాలను, భవిష్యత్తును, వ్యక్తిత్వాన్ని నాశనం చేసే ప్రమాదకరమైన వ్యసనం. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో జూదానికి అలవాటు పడిన వారు చివరకు అప్పులపాలై కుటుంబాల్లో కలహాలు, ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నారు. కష్టపడి సంపాదించిన ఒక్క రూపాయి విలువ, జూదంలో గెలిచే వెయ్యి రూపాయల కంటే ఎంతో గొప్పది. యువత తమ సమయాన్ని విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు మరియు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలపై వెచ్చించి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి. చట్టవిరుద్ధ మార్గాలు ఎప్పటికీ శాశ్వత విజయాన్ని ఇవ్వవు. నిజాయితీ, కృషి, క్రమశిక్షణ మాత్రమే జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయి." అని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు.జూదం, గేమింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనడం నేరమని, ఇటువంటి కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాజాన్ని వ్యసనాల బారిన పడకుండా కాపాడటంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# జగిత్యాల పట్టణ మేదరి సంఘం నూతన అధ్యక్షుడిగా చింత రమేష్,



**జగిత్యాల, జూలై 05(నేటి మన దేశమ్ ప్రతినిధి)::**జగిత్యాల పట్టణ మేదరి సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం స్థానిక హనుమాన్‌వాడలో సంఘ భవనంలో నిర్వహించబడ్డాయి. ఎన్నికల ప్రక్రియను కనికరపు శ్రీనివాస్, చింత నరేష్, పిల్లి శ్రీనివాస్, చింత సంతోష్, చింత రాజమల్లు, మదిరే కృష్ణ చైతన్యలు ఎన్నికల అధికారులుగా పర్యవేక్షించారు.అధ్యక్ష పదవికి ముగ్గురు అభ్యర్థులు పోటీ చేయగా, చింత రమేష్‌కు అత్యధికంగా 128 ఓట్లు లభించాయి. చింత గంగారాంకు 79 ఓట్లు, చింత గంగాధర్‌కు 44 ఓట్లు రావడంతో సమీప ప్రత్యర్థిపై 49 ఓట్ల మెజారిటీతో చింత రమేష్ జగిత్యాల పట్టణ మేదరి సంఘం అధ్యక్షుడిగా విజయం సాధించారు.ప్రధాన కార్యదర్శి పదవికి జరిగిన ఎన్నికల్లో చింత రాజేశం, కనికరం భీమయ్య పోటీ చేయగా, కనికరం భీమయ్య 40 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.నూతన కార్యవర్గంలో కోశాధికారిగా చింత భీమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రచార కార్యదర్శిగా బొమ్మిడి దశరథం, ఉపాధ్యక్షులుగా వేముల వంశీకృష్ణ, పిల్లి కిషన్ కుమార్, చింత సురేష్, వేముల సునీల్, పోతు కృష్ణ, మీడియా అధ్యక్షుడిగా చింత నరేష్, సహాయ కార్యదర్శులుగా చింత రాజు, వేముల రాజేష్, పోతు మహేష్, పట్టణ ఉద్యోగ సంఘం అధ్యక్షుడిగా గైని లచ్చన్న ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఊలే రాజన్న, సంగ గంగాధర్, పిల్లి బాలకృష్ణ, నాగురి హరీష్ తదితరులు ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ, మేదరి సంఘం అభివృద్ధి, సభ్యుల సంక్షేమం, యువతకు ప్రోత్సాహం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన సభ్యునికి అందేలా కృషి చేస్తామని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి అందరి సహకారంతో ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, సంఘ ఐక్యతకు ప్రాధాన్యతనిస్తూ సభ్యుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు.ఈ ఎన్నికల కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షణ అధికారులు చింత రాజనర్సు, చింత భీమయ్య, జిల్లా అధ్యక్షులు ఇందూరి గంగాధర్, గైని శ్రవణ్, గైని లచ్చన్న, పిల్లి బాలకృష్ణ, వేముల నర్సింగం, వేముల రాజేశం తదితరులు పాల్గొని నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

# నిర్మాణంలో పనులను ఎమ్మెల్యే తో కలిసి పరిశీలించిన ఏఎంసీ చైర్మన్...



**ఆదిలాబాద్ జులై 04 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** పట్టణంలో నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి,వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే పాయల్ శంకర్ తో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ఈ రోజు పరిశీలించారు.ఆర్ అండ్ బి ప్రధాన ఇంజనీర్ (సీఈ) వనజ,ఇతర స్థానిక అధికారులతో కలిసి వారు పనుల పురోగతిని సమీక్షించారు.నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి,నిర్ణీత గడువులోగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.భారీ వర్షాల కారణంగా పనుల పురోగతికి కొంత అంతరాయం ఏర్పడిందని,వర్షాలు తగ్గిన వెంటనే పనులను మరింత వేగంగా కొనసాగిస్తామని ఈ సందర్భంగా అధికారులు వివరించారు.ఈ ప్రాజెక్టులు పూర్తయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు ప్రజల రాకపోకల తో పాటు మార్కెట్ యార్డుకు వచ్చే రైతులకు మరింత సులభతరం అవుతాయని నాయకులు తెలిపారు.

# నందిగామ హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే జిఎంఆర్..



**పటాన్చెరు ,జూలై 05 (నేటి మనదేశమ్):** పటాన్చెరు మండలం నందిగామ గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన జీర్ణోద్దారణ, గణపతి నవగ్రహ సహిత బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలలో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాలలో ఆధ్యాత్మిక భావం పెంపొందించడంలో దేవాలయాలు ముఖ్య పాత్ర పోషిస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని కోరారు. నూతన దేవాలయాల నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, గోపాల్, లక్ష్మణ్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ మోర్చా నేత సంటి మహేష్ కు బీజేపీ నేతల బోనాల శుభాకాంక్షలు



**వేములవాడ, జూలై 5: నేటి మన దేశమ్ ప్రతినిధి** మాల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి నిర్వహించిన బోనాల వేడుకల్లో బీజేపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి సంటి మహేష్ నివాసానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శులు ప్రతాప రామకృష్ణ, రేగుల మల్లికార్జున్ వెళ్లి బోనాల శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రతాప రామకృష్ణకు సంటి మహేష్ శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సంటి అంజిబాబు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# 23వసారి రక్తదానం చేసిన షేక్ అలీం

**రాజన్న సిరిసిల్ల, జూలై 5: నేటి మన దేశమ్ ప్రతినిధి** రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని, యువత మానవత్వంతో ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని రెడ్ డ్రాప్ సభ్యుడు మోతె రాజిరెడ్డి పిలుపునిచ్చారు. వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కోనరావుపేట మండలం కనగర్తి గ్రామానికి చెందిన తుమ్మనపల్లి శ్రీనివాస్‌కు ఏ పాజిటివ్ రక్తం అవసరమని సమాచారం అందడంతో తెలంగాణ యువచైతన్య ఫౌండేషన్ సభ్యుడు షేక్ అలీం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకులో 23వసారి రక్తదానం చేశారు.ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ, రక్తదానం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం లభిస్తుందని, అలాంటి అవకాశాన్ని ఎప్పుడూ వదులుకోవద్దన్నారు. "నువ్విచ్చే ఒక్కో రక్తపు బొట్టు మరో ప్రాణానికి ఆయువుపట్టు" అని పేర్కొన్నారు. షేక్ అలీంను ఆయన అభినందించారు.కార్యక్రమంలో బ్లడ్ బ్యాంకు సిబ్బంది హరి, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి చదరంగం పోటీలలో విజేతలు



**విజయనగరం, జూలై 05 (నేటి మనదేశమ్)** : విజయనగరం జిల్లా స్థాయి ఓపెన్ మరియు ఉమెన్ సెలక్షన్లు విజయనగరం అర్ ఎస్ అకాడమీ లో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో బాలికల విభాగంలో ఏ.జాస్మిన్, అర్. వి మాధురి మోక్షిత, నితీష, పరిణిత వరుసగా మొదటి నాలుగు స్థానాల్లో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. వీరు ఈనెల 11, 12 తేదీలలో నిడద వోలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఓపెన్ విభాగంలో కె హితేష్, చంద్రమౌళి, జిగ్నేష్, హిమాన్షు వరుసగా మొదటి నాలుగు స్థానాలలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. వీళ్ళు ఈనెల 18, 19 తేదీలలో నంద్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. ఈ పోటీలకు ఎడి ఎన్ ఎస్ వి ప్రసాద్ చీఫ్ ఆర్బిటార్గ వ్యవహరించారు. ట్రెజరర్ హిమ బిందు, ఉష పాల్గొన్నారు.

పోటీలో పాల్గొన్న అందరికీ శ్రీ చెస్ అసోసియేషన్ సీఈవో జ్వాలాముఖి టోర్న మెంట్ డైరెక్టర్ ఏపీ వివిఎన్ఎస్ మూర్తి, ఆర్ఎస్ అకాడమీ డైరెక్టర్ రమేష్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు మెడల్స్ అందజేయడం జరిగింది.

## వైసీపీ నాయకులు అల్లూరికి ఘన నివాళి




**భీమునిపట్నం జూలై 05 నేటి మనదేశమ్ :** అల్లూరి సీతా రామరాజు జయంతి సందర్భంగా వై యస్ ఆర్ సి పి భీమిలి 3వార్డ్ సీనియర్ నాయకులు ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు ఆర్థిక, ప్రకృతి వనరులను బ్రిటిష్ వారి దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన ఆ మహనీయుడి స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో వై సి పి సీనియర్ నాయకులు కదిరి.ఎల్లాజీ యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంభుక్త ప్రభాకర్ నాయుడు, తలాడ.నవీన్,పి.సాయి, కె.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## భీమందొరపాలెంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త చిన్న శ్రీను



**భీమునిపట్నం జూలై 05 నేటి మనదేశమ్ :** ఆనందపురం మండలం భీమందొరపాలెం గ్రామంలో నిర్వహించిన శ్రీ విఘ్నేశ్వర స్వామి, సుబ్రహ్మణ్య స్వామి సమేత శ్రీ సీతారాముల వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో లిగౌరవ విజయనగరం జిల్లా జడ్పీ ఛైర్మన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివార్ల దివ్య ఆశీస్సులు పొందారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు చిన్న శ్రీను కి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతీకలని అన్నారు. గ్రామ దేవాలయాలు ప్రజల్లో భక్తి, సామరస్యం, ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# నగరంలో మరో వస్త్ర నందనం వకుళ సిల్క్స్ ప్రారంభం





**విశాఖపట్నం,జూలై 05 (నేటి మనదేశమ్) :** విశాఖ నగరంలోని అత్యంత రద్దీ వాణిజ్య కూడలి జగదాంబ జంక్షన్ ఏరియాలో మరో అద్భుతమైన వస్త్రాల షోరూం వకుళ సిల్క్స్ నేడు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమలో గౌరవ అతిథులు గా పాల్గొన్న పేరొందిన రాజకీయ నాయకులూ శ్రీ దువ్వాడ శ్రీనివాస్ మరియు మరో ప్రముఖ వ్యక్తి మాధురి గారు వకుళ సిల్క్స్ ను లాంచనంగా ప్రారంభించారు. ఈ ప్రాంతంలో భారీ షోరూం ఆవిష్కరణ వేడుక ఒక గొప్ప పండుగ వాతావరణంను తలపించింది. షోరూమ్‌ను రంగురంగుల పూల అలంకరణలు, సాంప్రదాయ అలంకరణలు, రంగురంగుల దీపాలం కరణలుతో ప్రారంభోత్సవం ఒక చిరస్మరణీయ దృశ్యంగా నిలిచేలాగా అద్భుతంగా రూపొందించారు. రిబ్బన్ కటింగ్ అనంతరం, వ్యాపారానికి శ్రేయస్సు, విజయం కలగాలని ఆకాంక్షిస్తూ సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తనూజ పుట్టస్వామి, బిగ్ బాస్ రన్నరప్ ఫేమ్ ముఖ్య అతిథిగా హాజరు కావటంతో మరింత ఉత్సాహం నెలకొని వందలాది మంది ఉత్సాహభరితమైన అభిమానులు గుమిగూడి, బిగ్గరగా కేకలు వేస్తూ, సెల్ఫీలు తీసుకుంటూ, చప్పట్లతో ఆమెకు స్వాగతం పలకడంతో అక్కడ అత్యంత సందడి వాతావరణం నెలకొంది. అనేకమంది కొనుగోలుదారులు, ఫ్యాషన్ ప్రియులు, కుటుంబాలు, శ్రేయోభిలాషులు షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. వకుళ సిల్క్స్ ప్రారంభోత్సవం సందర్భంగా దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ, విశాఖపట్నానికి ప్రపంచ స్థాయి వస్త్ర అనుభవాన్ని నగరానికి తెచ్చిన వకుళ సిల్క్స్‌ను అభినందించి, యాజమాన్యానికి అపారమైన విజయం చేకూరాలని ఆకాంక్షించారు. వినియోగదారులకు అసాధారణమైన విలువను అందిస్తూ, సాంప్రదాయ భారతీయ హస్తకళకు అంకితమైన ఒక సుందరమైన కేంద్రాన్ని స్థాపించినందుకు వకుళ సిల్క్స్ బృందాన్ని మాధురి అభినందించారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న బిగ్ బాస్ రన్నరప్ తనుజ పుట్టస్వామి మాట్లాడుతూ ఈ ప్రతిష్టాత్మక వకుళ సిల్క్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నందు ఆనందాన్ని వ్యక్తం పరుస్తూ, షోరూమ్ వైభవాన్ని ప్రశంసించారు. ఆమె అభిమానులను ఆత్మీయంగా పలకరిస్తూ, షోరూం లోని సిల్క్ కలెక్షన్లలోని గొప్ప వైవిధ్యాన్ని అభినందించారు. వకుళ సిల్క్స్ ఒక ఇష్టమైన షాపింగ్ గమ్యస్థానంగా మారాలని ఆమె శుభాకాంక్షలు తెలిపారు.భారతదేశంలోని ప్రఖ్యాత నేత కేంద్రాల నుండి సేకరించిన ప్రీమియం సిల్క్ మరియు డిజైనర్ చీరలు కాంచీపురం, బనారసి, ఉప్పాడ, గద్వాల్ , ధర్మవరం, పోచంపల్లి , పైఠానీ , మైసూరు, టస్సర్, చందేరి, మహేశ్వరి వంటి పట్టు చీరలు, సాఫ్ట్ సిల్క్ చీరలు, సెమీ సిల్క్ చీరలు, టిష్యూ సిల్క్ చీరలు, కోటా పట్టు చీరలు, చేనేత పట్టు చీరలు, పెళ్లికూతురు పట్టు చీరల కలెక్షన్స్, డిజైనర్ పార్టీ వేర్ చీరలు, ఫ్యాన్సీ చీరలు ఎన్నెన్నో ఈ షోరూం నందు అందుబాటులో ఉన్నాయి. ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని, విస్తృత శ్రేణి పట్టు వస్త్రాలపై 20% నుండి 60% వరకు ప్రత్యేకమైన డిస్కౌంట్‌లను అందిస్తోంది. వినియోగదారులు ఈ పరిమిత-కాల ప్రారంభోత్సవ ఆఫర్లు సద్వినియోగం చేసుకోవలసినదిగా షోరూం నిర్వాహకులు కోరుచున్నారు. సమగ్రమైన పట్టు చీరల గమ్యస్థానం అందుబాటులోకి రావటంతో చాలా మంది కొనుగోలుదారులు ఆనందం వ్యక్తపరిచారు. రాబోయే కాలంలో నిరంతర పండుగ ఆఫర్‌లు, ప్రత్యేకమైన బ్రైడల్ కలెక్షన్‌లు మరియు అద్భుతమైన ఖాతాదారుల సేవను అందిస్తామని వకుళ సిల్క్స్ యాజమాన్యం హామీ ఇచ్చారు.

## శంకుపర్తి గిరిజన రైతుల భూముల అక్రమాలపై విచారణ జరపాలి

### – అనంతగిరి జనసేన మురళి డిమాండ్



**అనంతగిరి, జూలై 05 నేటి మనదేశమ్ :** జాయింట్ కలెక్టర్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేసినట్లు వెల్లడి – న్యాయం జరగకపోతే ధర్నాలు, ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరిక అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం గుమ్మకోట పంచాయతీ పరిధిలోని శంకుపర్తి గ్రామంలో గిరిజన రైతుల భూముల అక్రమాలపై తక్షణమే సమగ్ర విచారణ చేపట్టి బాధిత రైతులకు న్యాయం చేయాలని అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి డిమాండ్ చేశారు. ఈ మేరకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, శంకుపర్తి గ్రామ రైతుల తరఫున మండల జనసేన పార్టీ ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. భూ అక్రమాలకు సంబంధించి జిల్లా జాయింట్ కలెక్టర్‌కు, అలాగే జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి ఇప్పటికే రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.అనంతగిరి మండల రెవెన్యూ అధికారి వెంటనే స్పందించి విచారణ చేపట్టి, భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న గిరిజన రైతులకు న్యాయం చేయాలని కోరారు. సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుని బాధిత రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను పట్టించుకోకపోతే మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని మురళి హెచ్చరించారు. గిరిజన రైతులను మోసగించే ప్రయత్నాలు, భూ కబ్జాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, బాధిత రైతులకు జనసేన పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. అదేవిధంగా గిరిజనేతర పంచాయతీల్లో కూడా అనేక భూ అక్రమాలు, కుంభకోణాలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చాయని, వాట న్నింటినీ దశలవారీగా ప్రజల ముందుకు తీసుకువచ్చి బహిర్గతం చేస్తామని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి తెలిపారు.

## వర్షాకాలంలో గిరిజన విద్యార్థుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

### రాష్ట్ర జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్




**అనంతగిరి నేటి మనదేశమ్, పాడేరు, జూలై 05 :** అల్లూరి సీతారామరాజు జిల్లా బ్యూరో ,)గిరిజన ప్రాంతాల్లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. పాడేరులో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్య భద్రత కోసం అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ప్రభుత్వ, గిరిజన సంక్షేమ పాఠశాలల్లో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స అందించాలని కోరారు. మారుమూల గిరిజన గ్రామాల్లోని విద్యార్థులకు దోమతెరలు పంపిణీ చేయడంతో పాటు, పాఠశాలలు, హాస్టళ్లు, గ్రామాల్లో వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుద్ధ్యం, సురక్షిత తాగునీరు, దోమల నియంత్రణ, సీజనల్ వ్యాధుల నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, వైద్య సిబ్బంది, అవసరమైన మందులు, నిర్ధారణ కిట్లు, అత్యవసర వైద్య సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లు, గ్రామాల పరిసరాల్లో క్రమం తప్పకుండా ఫాగింగ్, యాంటీ లార్వల్, పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గిరిజన సంక్షేమ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి స్వచ్ఛమైన, సురక్షితమైన వేడి తాగునీటిని నిరంతరం అందుబాటులో ఉంచాలని, అవసరమైన ఆరోగ్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తు రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని పేర్కొన్న కిడారి శ్రావణ్ కుమార్, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించి ప్రతి గిరిజన కుటుంబానికి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వెంకట రమణ రాజు, శశిభూషణ్ నాయుడు, పాండురంగ స్వామి, టీడీపీ ఎస్టీ సెల్ కార్యదర్శి సుబ్బారావు, మాజీ క్లస్టర్ ఇన్‌చార్జి కళావతి, మాజీ యూనిట్ ఇన్‌చార్జిలు లక్ష్మణ్, నరేంద్ర, టీడీపీ నాయకులు అచ్చిబాబు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు



**రంపచోడవరం, జూలై 05 నేటి మనదేశమ్ :** గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా జనసైనికులు పని చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు పిలుపునిచ్చారు. పోలవరం జిల్లా రంపచోడవరం ఆర్కా రెసిడెన్సీలో జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ, పంచాయితీ, మండల, నియోజకవర్గ స్థాయి కమిటీలను నియామకానికి సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు. దీంతోపాటు వారితో ఆయన వ్యక్తిగతంగా మాట్లాడారు.

రెండు రోజులపాటు నిర్వహించిన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను పార్టీ కేంద్ర కార్యాలయానికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసి చూపించిందన్నారు.

## కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి : సిఐటియు

**అచ్చుతాపురం :** రాష్ట్రవ్యాప్తంగా పెరిగిన ధరలకు అనుగుణంగా షెడ్యూల్డ్ పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల కనీస వేతనాన్ని ?26,000కు పెంచాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శంకర్, కార్యదర్శి ఆర్. రాము డిమాండ్ చేశారు. మండల సిఐటియు సమన్వయ కమిటీ సమావేశం మండల కన్వీనర్ కే.సోమునాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చట్టప్రకారం ప్రతి ఐదేళ్లకు ఒకసారి వేతన సవరణ చేయాల్సి ఉన్నప్పటికీ, 2007 నుండి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, టిడిపి, వైసిపి మరియు ప్రస్తుత కూటమి ప్రభుత్వాలు కార్మికుల వేతనాలను పెంచలేదని వారు విమర్శించారు. కార్మికులకు కనీస వేతనం ?26,000 ఇవ్వాలని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పినప్పటికీ నేటికీ అమలు చేయడం లేదని, అదే సమయంలో కర్ణాటక, తెలంగాణ, నోయిడా వంటి ప్రాంతాల్లో వేతనాలు పెంచారని వారు గుర్తు చేశారు. మన ప్రాంతంలోని బ్రాండిక్స్, ఫార్మా, ఫెర్రో అల్లాయిస్ వంటి పరిశ్రమల కార్మికులతో పాటు ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం, వివోఏ, వీఆర్‌ఏ పిలుపునిచ్చారు.

## గ్రామీణ ప్రాంతంలో అత్యవసర వైద్యశాల ఏర్పాటు సంతోషకరం

### ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

**కలకడ:** గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేలా అత్యవసర వైద్యశాలను ఏర్పాటు చేయడం సంతోషకరమని పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం డాక్టర్ కోట హర్షవర్ధన్ నాయుడు ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, నల్లారి అభిమానులు ఆయనకు శాలువాలతో సన్మానం చేసి, పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. మండల కేంద్రమైన కలకడ-గుర్రంకొండ రోడ్డులోని చరపల్లి రాజా నాయుడు నూతనంగా నిర్మించిన గృహంలో ఏర్పాటు చేసిన "కోట రమణ ఎమర్జెన్సీ వైద్యశాల"ను ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం అందించేందుకు కలకడలో ఈ ఎమర్జెన్సీ వైద్యశాలను ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ, సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకోలేని పేద ప్రజలకు ఈ ఆసుపత్రి ఎంతో ఉపయోగకరంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం!





**మానకొండూర్ ,జూలై 05 (నేటి మనదేశమ్):** మానకొండూర్ నియోజకవర్గ అభివృద్ధికి పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క రూ.58 కోట్ల నిధులు మంజూరు చేయడంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఆదివారం నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల్లో సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి సీతక్క, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా హైబ్రిడ్ ఆన్యుటీ మోడల్(హామ్) విధానంలో రోడ్ల నిర్మాణాలకు రూ.11,540 కోట్ల తో మానకొండూరు నియోజకవర్గం ఆరు మండలాల్లో 75.67 కిలోమీటర్ల వరకు 19 రోడ్డు పనుల నిర్మాణానికి రూ.58.29 కోట్లు మంజూరయ్యాయి.మానకొండూర్ మండల కేంద్రంలో పల్లె స్టేజిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి,తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్,గన్నేరువరం మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్,బెజ్జంకి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్ ఆయా మండలాల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఆయన మాట్లాడుతూ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పేదలు,గిరిజనులు,మహిళల అభ్యున్నతికి సీతక్క అహర్నిశలు కృషి చేస్తున్నారని,మానకొండూర్ నియోజకవర్గం పై ప్రత్యేక అభిమానంతో భారీ నిధులు కేటాయించారని,నిధుల మంజూరులో ఎమ్మెల్యే కవ్వంపల్లి నియోజకవర్గ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టడంతో మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారాన్నారు

# ఎస్ఐఆర్‌పై ప్రతి ఓటరికి అవగాహన కల్పించడమే లక్ష్యం

## - మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు



**వేములవాడ, జులై 05: నేటి మన దేశమ్ ప్రతినిధి**ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రతి ఓటరికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడమే తమ లక్ష్యమని వేములవాడ మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు తెలిపారు.ఆదివారం వేములవాడ మున్సిపాలిటీలోని 15వ వార్డులో ఆయన ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాదని పేర్కొన్నారు. ప్రతి అర్హత కలిగిన ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో పరిశీలించుకోవడంతో పాటు అవసరమైన సవరణలు చేసుకునేలా అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియపై అపోహలు, సందేహాలకు తావులేకుండా ప్రజలకు సరైన సమాచారం అందించడం ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల బాధ్యత అని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లకు ఈ ప్రక్రియపై వివరాలు తెలియజేస్తూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్ఐఆర్‌కు సంబంధించిన సమాచారం, మార్గదర్శకాలు, అవసరమైన సహాయం అందుబాటులో ఉంటుందని చెప్పారు. ఓటర్లకు ఏవైనా సందేహాలు ఉంటే విధుల్లో ఉన్న సిబ్బంది (బీఎల్ఏలు) వెంటనే నివృత్తి చేసి అవసరమైన సహకారం అందిస్తారని పేర్కొన్నారు.ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొని తమ ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని పుల్కం రాజు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఎల్‌వోలు, బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణలో అర్హుల ఓట్లు తొలగిపోకుండా అప్రమత్తంగా ఉండాలి- పొలాస నరేందర్



**వేములవాడ, జూలై 5: నేటి మన దేశమ్ ప్రతినిధి** ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అట్టడుగు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన నిరక్షరాస్యులు, వృద్ధులు, నిరుపేదలు, రోజువారీ కూలీలు, వలస కార్మికులు, రైతులు, అర్హులైన యువత ఓటు హక్కు కోల్పోకుండా బీసీ సంఘాలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇన్‌చార్జి పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు.ఆయన ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ ప్రక్రియ గత నెల 25న ప్రారంభమై ఈ నెల 24 వరకు కొనసాగుతుందని తెలిపారు. ముసాయిదా ఓటర్ల జాబితా జూలై 31న ప్రచురించనున్నారని, దానిపై అభ్యంతరాలు, దరఖాస్తులు జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు స్వీకరిస్తారని చెప్పారు. అనంతరం విచారణ, పరిష్కార ప్రక్రియ పూర్తిచేసి అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల చేయనున్నట్లు వివరించారు.దేశంలో ప్రతి పౌరుడికి ఒకే ఓటు ఉండాలన్న ఉద్దేశంతో డూప్లికేట్ నమోదులు తొలగించడం, మరణించిన వారి పేర్లు తొలగించడం, పేర్లలో పొరపాట్లు సవరించడం, చిరునామా మార్పులు నమోదు చేయడం, కొత్త ఓటర్లను చేర్చడం వంటి లక్ష్యాలతో చేపట్టిన ఈ ప్రక్రియను బీసీ సాధికారిత సంఘం స్వాగతిస్తోందని పేర్కొన్నారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సంపూర్ణంగా జరిగేందుకు బీఎల్‌వోలు, రాజకీయ పార్టీల బీఎల్ఏలతో పాటు బీసీ సంఘాలు, విద్యావంతులు, మేధావులు భాగస్వాములు కావాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా అవగాహన కల్పించి, ఎవరూ ఓటు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

# శివాలయ పరిసరాల్లో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమం

## భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడమే లక్ష్యం



**కామారెడ్డ్, జూలై 05. (నేటి మనదేశమ్ ప్రతినిధి)**సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో గల శివాలయ ఆవరణలో దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో పెరిగిన పిచ్చి మొక్కలు, కలుపు మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి ఆలయ పరిసరాలను పూర్తిగా పరిశుభ్రం చేశారు.వర్షాకాలంలో పాములు, విషపురుగులు మరియు దోమలు వంటి వాటి సంచారం పెరిగే అవకాశం ఉండటంతో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులు పరిశుభ్రమైన, ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు పేర్కొన్నారు.ఆలయ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఆలయ పవిత్రతను కాపాడేందుకు గ్రామస్థులు, భక్తులు ఎల్లప్పుడూ సహకరించాలని కమిటీ సభ్యులు కోరారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి పరిశుభ్రత కార్యక్రమాలను నిరంతరం నిర్వహించి ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పంట విస్తీర్ణానికి అనుగుణంగా యూరియా బుకింగ్ చేసుకోవాలి.

## : జిల్లా కలెక్టర్ అంకిత్.

## యూరియా బుకింగ్ యాప్‌లో సవరించిన మార్గదర్శకాలు నేటి నుంచి అమలు.

## - రైతులు దశలవారీ బుకింగ్ విధానాన్ని అనుసరించాలి.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 05, (నేటి మనదేశమ్)**,రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా ఎరువుల సరఫరాను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు యూరియా బుకింగ్ యాప్లో పలు మార్పులు చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటన లో తెలిపారు. సవరించిన ఈ మార్గదర్శకాలు నేటి నుంచి జరిగే అన్ని యూరియా బుకింగ్‌లకు అమల్లోకి వస్తాయని చెప్పారు.యూరియా బుకింగ్‌ను పంట విస్తీర్ణానికి అనుగుణంగా దశలవారీ విధానంలో నిర్వహించేలా ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. రెండు ఎకరాల వరకు సాగు చేసే రైతులు తమ పంటకు అవసరమైన మొత్తం యూరియాను ఒకేసారి బుక్ చేసుకుని పొందవచ్చని అన్నారు . రెండు ఎకరాలకు పైగా ఐదు ఎకరాల వరకు సాగు చేసే రైతులు పంట అవసరానికి అనుగుణంగా యూరియాను రెండు విడతలుగా బుక్ చేసుకోవాలని సూచించారు. ఐదు ఎకరాలకు పైగా సాగు చేసే రైతులకు యూరియా మూడు విడతలుగా 40 శాతం, 30 శాతం, 30 శాతం నిష్పత్తిలో బుకింగ్ అయ్యే విధంగా యాప్‌లో మార్పులు చేసినట్లు తెలిపారు.రెండు యూరియా బుకింగ్‌ల మధ్య కనీసం 20 రోజుల వ్యవధి తప్పనిసరిగా ఉండేలా నిబంధన అమలు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు.రైతులు ఎలాంటి అపోహలకు లోనుకాకుండా ప్రభుత్వం రూపొందించిన సవరించిన మార్గదర్శకాల ప్రకారం యూరియా బుకింగ్ చేసుకోవాలని, అవసరానికి మించి యూరియాను బుక్ చేసేందుకు ప్రయత్నించవద్దని సూచించారు. జిల్లాలో యూరియా ఎరువుల లభ్యతకు ఎలాంటి ఇబ్బంది లేదని, రైతులందరికీ అవసరమైన మేరకు ఎరువులు అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. ఏవైనా సందేహాలు ఉంటే సమీప వ్యవసాయ విస్తరణ అధికారి లేదా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని, రైతులందరూ యూరియా బుకింగ్ యాప్‌లో అమలులోకి వచ్చిన సవరించిన విధానాన్ని తప్పనిసరిగా అనుసరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు.

# చేనేత సహకార సంఘం ఛైర్మన్‌కు పద్మశాలి యువజన సంఘం సన్మానం



**వేములవాడ, జూలై 5: నేటి మన దేశమ్ ప్రతినిధి** వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపురం శ్రీ మార్కండేయ పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో వేములవాడ చేనేత సహకార సంఘం నూతన ఛైర్మన్‌గా ఎన్నికైన సీనియర్ న్యాయవాది నాగుల సత్యనారాయణను ఘనంగా సన్మానించారు .తిప్పాపురం పద్మశాలి ముద్దుబిడ్డగా పేరొందిన నాగుల సత్యనారాయణ చేనేత సహకార సంఘం ఛైర్మన్‌గా ఎన్నిక కావడం పట్ల సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి అభినందనలు తెలియజేసి, చేనేత కార్మికుల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నాగుల వెంకటేశం, రాపెల్లి సురేష్, ఉపాధ్యక్షుడు లింగం రాకేష్, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ, నాగుల సుదర్శన్, శీలం శ్రీను, రాపల్లి ప్రకాష్, నాగుల నరేందర్, గుండేటి అంజయ్య, దూస రవి, నాగుల సాయిరాం, అన్నదాస్ వెంకటేష్-కస్తూరి, అన్నదాస్ రాజు-లత, నాగుల వంశీతో పాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

# రైతు భరోసాతో జిల్లా రైతుల జీవితాలలో వెలుగులు

## 175.23 కోట్ల రూపాయలతో 1 లక్ష 19 వేల 979 మంది రైతు కుటుంబాలకు అండగా నిలిచిన తెలంగాణ ప్రభుత్వం



**ఆసిఫాబాద్,జూలై 05(నేటి మనదేశమ్ ప్రతినిధి):** వ్యవసాయం కేవలం వృత్తి మాత్రమే కాదు, వేలాది కుటుంబాల జీవనాధారం. అలాంటి రైతు కుటుంబాలకు ప్రతి పంట సీజన్‌లో ఆర్థిక ధైర్యాన్ని అందిస్తూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో మరోసారి విజయవంతమైంది. వానాకాలం--2026 సీజన్‌లో జిల్లాలోని 1,19,979 మంది రైతుల ఖాతాల్లో 175.23 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం నేరుగా జమ కావడంతో రైతు కుటుంబాలలో ఆనందం వెల్లివిరిసింది.ఒకప్పుడు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయడానికి అప్పులు చేయాల్సిన పరిస్థితుల్లో ఉన్న రైతులకు ఇప్పుడు సీజన్ ప్రారంభానికి ముందే ప్రభుత్వం నేరుగా పెట్టుబడి సహాయాన్ని అందించడం వల్ల వ్యవసాయ పనులు ఆలస్యం కాకుండా ప్రారంభమవుతున్నాయి. గ్రామాల్లో రైతులు ఆర్థిక ఇబ్బందులు లేకుండా వ్యవసాయ పనులలో నిమగ్నమవుతున్నారు. ఈ పథకం ద్వారా అందుతున్న సహాయంతో రైతులు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనుగోలు చేసి సకాలంలో సాగు పనులు చేపడుతున్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా బ్యాంకు ఖాతాలలో నిధులు జమ కావడం వల్ల రైతులకు పూర్తి ప్రయోజనం చేకూరుతోంది.జిల్లాలోని గిరిజన, చిన్న, సన్నకారు రైతులకు ఈ పథకం ఎంతో భరోసాను కల్పిస్తోంది. పెట్టుబడి కోసం అధిక వడ్డీకి అప్పులు తీసుకోవాల్సిన అవసరం తగ్గి, రైతులు ప్రశాంతంగా వ్యవసాయం చేసుకునే పరిస్థితి ఏర్పడింది. రైతు భరోసా ద్వారా అందుతున్న నిధులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కూడా ఊతమిస్తూ స్థానిక వ్యాపారులకు ప్రయోజనం చేకూరుస్తున్నాయి.రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమనే విషయాన్ని రైతు భరోసా మరోసారి నిరూపించింది. రైతు శ్రమకు విలువనిస్తూ, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు గ్రామీణాభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 67.44 లక్షల మంది రైతులకు 7,135.77 కోట్ల రూపాయలు రైతు భరోసా విడుదల కాగా, అందులో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కూడా విశేషంగా లబ్ధి పొందింది. ఈ సహాయం రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని పెంచడమే కాకుండా, వానాకాలం సాగును విజయవంతంగా ప్రారంభించేందుకు కీలకంగా మారింది.రైతు భరోసా పథకంపై జిల్లా కలెక్టర్ కె.హరిత మాట్లాడుతూ రైతుల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తూ రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయూత అందిస్తుందని తెలిపారు. రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వ నిబద్ధతకు రైతు భరోసా పథకం నిలువెత్తు నిదర్శనమని, "రైతు బాగుంటే గ్రామం బాగుంటుంది - గ్రామం బాగుంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది" అనే నినాదంతో ప్రభుత్వం ముందుకు సాగుతుండగా, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో రైతుల ముఖాల్లో కనిపిస్తున్న చిరునవ్వులే ఈ పథకం విజయానికి అసలైన నిదర్శనమని తెలిపారు.

## మూడోసారి మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని మర్యాదపూర్వకంగా కలిసిన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 5 పినపాక నియోజకవర్గం నేటి మన దేశమ్ ప్రతినిధి**,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా వరుసగా మూడోసారి ఎన్నికైన సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ని మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి మరోసారి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, ముఖ్యంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతంతో పాటు మండల ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వరుసగా మూడోసారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వానికి -- ప్రజలకు, అలాగే పార్టీకి -- ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీని కరకగూడెం మండలంలో మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో సమన్వయంగా పనిచేయాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పార్టీ అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు..



**పాపన్న్‌పేట, జులై: 05 (నేటి మన దేశమ్)** పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముప్పారం దుర్గయ్య,పుత్రిక నికిత--ఆనంద్‌ల వివాహం ఆదివారం లక్ష్మీ నగర్ లోని ఎస్ ఆర్ ఓ ఫంక్షన్ హాలులో జరగ ఈ వివాహ వేడుకకు మెదక్ బీఆర్ఎస్ పార్టీ,మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి. తిరుపతిరెడ్డి, మండల నాయకులతో కలసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో,ఆనందంగా కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

## చేనేత ఐక్యవేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శిగా అనుబత్తుల వేణు




**కోదాడ ,జూలై 05 (నేటి మనదేశమ్):** తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కోదాడకు చెందిన అనుబత్తుల వేణు నియమితులయ్యారు. చౌటుప్పల్‌లో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి సహకార సభ్యుల సమావేశంలో చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ముఖ్యఅతిథిగా హాజరై వేణుకు నియామక పత్రాన్ని అందజేశారు. కోదాడ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గొర్రె రాజేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా రాపోలు వీరమోహన్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమానికి, ఐక్యతకు కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు కొంగరి నరసింహారావు, రుద్ర నాగలక్ష్మి మరియు సంఘ ప్రతినిధులు, సహకార సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తేలికపాటి వర్షం.. గుంతలమయంగా రహదారి



**శంకరపట్నం ,జూలై 05 (నేటి మనదేశమ్):** తేలికపాటి వర్షానికే రోడ్లు గుంతలమయంగా మారుతుండటంతో శంకరపట్నం మండలం కరీంపేట ప్రధాన రహదారిపై ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై వర్షపు నీరు నిలవడంతో గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు,బాటసారులు ప్రమాదాల బారిన పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.అధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

## ఖమేనీ అంత్యక్రియల్లో
## 14 నెలల చిన్నారి పార్థివదేహం.. కంటతడి పెట్టిన సందర్శకులు



ఇరాన్ దివంగత సుప్రీం నేత ఆయతొల్లా అలీ ఖమేనీ అంత్యక్రియల కార్యక్రమాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఆయన భౌతిక కాయాన్ని రాజధాని టెహ్రాన్‌లోని గ్రాండ్ మొసల్లా మసీదులో ఉంచారు. దేశ విదేశీ ప్రతినిధులు, అధికారులు ఆయన భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఖమేనీ అంత్యక్రియల్లో 14 నెలల చిన్నారి శవపేటిక అందరినీ తీవ్ర భావోద్వేగానికి గురిచేసింది. టెహ్రాన్‌లోని గ్రాండ్ మొసల్లా ప్రాంగణానికి ఖమేనీ భౌతికకాయంతో పాటు, యుద్ధం తొలి దశలో ఆయనతో పాటే ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యుల శవపేటికలను కూడా తీసుకు వచ్చారు. మృతుల్లో ఖమేనీ అల్లుడు, కుమార్తె, కోడలితో పాటు 14 నెలల వయసున్న మనవరాలి పార్థివ దేహం కూడా ఉండటం అక్కడికి వచ్చిన ప్రజలను, విదేశీ ప్రతినిధులను కంటతడి పెట్టించింది. ఖమేనీ కుటుంబ సభ్యుల మృతితో ఇరాన్‌లో విషాద ఛాయలు అలుముకోగా, అంత్యక్రియలకు హాజరైన లక్షలాది మంది ప్రజలు, దేశ విదేశాల ప్రతినిధులు వారికి ఘన నివాళులర్పించారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా దాడి చేశాయి. ఈ దాడిలో ఖమేనీ సహా కుటుంబ సభ్యులు, కీలక నేతలంతా హతమయ్యారు.

దాదాపుగా 100 రోజులకు పైగా అంత్యక్రియలు జరపకుండా ఉంచారు. ప్రస్తుతం ఇరాన్-అమెరికా మధ్య శాంతి చర్చలు నెలకొన్న నేపథ్యంలో తాజాగా అంత్యక్రియలు చేపట్టారు. జూలై 9న ఖమేనీ అంత్య క్రియలు జరగనున్నాయి.

# ఒక్కదెబ్బతో ఇరాన్ నేతలందరినీ చంపేసేవాళ్లం: ట్రంప్





ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఖమేనీ అంత్యక్రియల అనంతరం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. తాము అనుకుంటే ఖమేనీ అంత్యక్రియల సమయంలోనే అక్కడున్న నాయకులందరినీ ఒక్కదెబ్బతో చంపేవాళ్లమని.. కానీ తమతో చర్చలు జరపడానికి ఎవరూ ఉండరనే కారణంతో వారిని వదిలేశామని అన్నారు. ఆ దేశంలోని మిగిలిన నాయకత్వాన్ని నిర్మూలించగలనని.. కానీ అలా చేయాలని తాను అనుకోవట్లేదని పేర్కొన్నారు.

ఖమేనీ అంత్యక్రియల్లో వేలాది మంది ఇరానియన్లు కన్నీరు పెట్టుకోవడంపై ట్రంప్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆ దేశ ప్రజలు ఖమేనీని ద్వేషిస్తున్నారని ఇంత కాలం తాను అనుకున్నట్లు తెలిపారు. తాను అనుకున్నదే నిజమై ఉండొచ్చని.. అంత్యక్రియల సమయంలో ప్రజలు మొసలి కన్నీరు కార్చి ఉంటారని అన్నారు. ఇరాన్ విషయంలో చర్చలు జరపడానికి ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తనతో సమావేశం కావాలని అభ్యర్థించారని ట్రంప్ తెలిపారు. తాను నాటో సదస్సు నుంచి వచ్చిన తర్వాత.. వచ్చే వారంలో చర్చలు జరిగే అవకాశం ఉందని చెప్పారు. తామిద్దరం చాలా బాగా కలిసిపోతామన్నారు. కానీ తమలో బాస్ ఎవరో నెతన్యాహుకు తెలుసని తనను తాను ఉద్దేశించి ట్రంప్ పేర్కొన్నారు. శుక్రవారం ఇద్దరు నేతలు మాట్లాడుకున్నారని.. అమెరికాలో త్వరలో భేటీ కావాలని నిర్ణయించుకున్నారని నెతన్యాహు కార్యాలయం తెలిపింది.

## మమతా బెనర్జీకి మరో షాక్..
### ఆ పార్టీ అధ్యక్షురాలు రాజీనామా



కోల్‌కతా : మమతా బెనర్జీకి వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల అనంతరం టిఎంసికి చెందిన ఎంపీలు, పలువురు ఎమ్మెల్యేలు రాజీనామా చేశారు. తాజాగా అదేబాటలో ఆ పార్టీ అధ్యక్షురాలు చంద్రిమ భట్టాచార్య కూడా శనివారం రాజీనామా చేశారు. ఆ పార్టీకి చెందిన అన్ని పదవులకూ ఆమె రాజీనామా చేస్తున్నట్లు శనివారం ప్రకటించారు. అలాగే టిఎంసికి చెందిన వివిధ బ్యాంకు అకౌంట్లకు సంబంధించిన బాధ్యతల నుంచి కూడా ఆమె తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఇకపై పార్టీకి సంబంధించిన అంశాల్లో తన పేరును ప్రస్తావించ కూడదని, మమత తరఫున తనను సంప్రదించ కూడదని కూడా చంద్రిమ ఎన్నికల సంఘాన్ని కోరింది. అయితే మమతకి ఎంతో సన్నిహితంగా ఉండే ఈమె తన రాజీనామాకు గల కారణమేంటో వెల్లడించకపోవడం గమనార్హం.

## ముంబైని వణికిస్తున్న వర్షాలు..
### చెట్టు కూలి ఓ వ్యక్తి మృతి..



ముంబయి : దేశ ఆర్థిక రాజధాని ముంబై భారీ వర్షాలతో అతలాకుతలమైంది. గడిచిన 24 గంటల్లో కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైంది. రోడ్లపై నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. వాహనాల రాకపోకలు స్తంభించి పోయాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇంకా వర్షం కురిసే అవకాశం ఉండడంతో వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ సూచన చేసింది. ముంబైలో కురుస్తున్న ఈ భారీ వర్షాలు ఓ వ్యక్తి ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. కుర్లా ప్రాంతంలో ఆదివారం ఉదయం భారీ చెట్టు ఒక్కసారిగా కూలిపోవడంతో 63 ఏళ్ల వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. అతడు మరణించినట్టు వైద్యులు ధ్రువీకరించారు. థానే, పాల్ఘర్, నవీ ముంబై, పుణె ప్రాంతాల్లో పరిస్థితులు అధ్వాన్నంగా మారాయికాగా, రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ భద్రతా కాన్వాయ్‌కు పెద్ద ప్రమాదం తప్పింది ముంబైలోని బాంద్రా ప్రాంతంలో ఓ భారీ వృక్షం కాన్వాయ్ ఎదుట కూలిపోయింది. దీంతో ఆ ప్రాంతంలో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అధికారులు వెంటనే అప్రమత్తమై చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## కేతన్ అగర్వాల్
## ఇంట్లో మరో విషాదం..



పుణెలో యువ రియల్టర్ కేతన్ అగర్వాల్ హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అతడి ఇంట్లో మరో విషాదం నెలకొంది. కేతన్ తాత దేవీచంద్ అగర్వాల్ (71) మృతి చెందారు. మనవడు మరణించినప్పటి నుంచి ఆయన ఆరోగ్య పరిస్థితి దిగజారినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. ఈ క్రమంలోనే శనివారం రాత్రి గుండెపోటు తో మృతి చెందినట్లు తెలిపారు. మరోవైపు కేతన్ హత్య కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. కేతన్‌తో నిశ్చితార్థం అనంతరం నిందితురాలు సియా స్నాప్‌చాట్‌లో తన స్నేహితురాలికి పంపిన మెసేజ్ దర్యాప్తులో కీలకంగా మారింది. అందులో సియా తన స్నేహితురాలిని పెళ్లికి ఆహ్వానిస్తూ.. అతిథులకు ఇచ్చే ఎంట్రీ టికెట్ బుక్ చేయడానికి ఆధార్ కార్డ్ పంపాలని కోరింది. అసలు జరగని పెళ్లి కోసం టికెట్లు బుక్ చేస్తున్నా నంటూ అందులో నిందితురాలు పేర్కొన్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో కేతన్‌ను ఎలాగైనా వదిలించుకోవాలని పెళ్లి కుదిరినప్పటి నుంచే.. సియా ప్రయత్నిస్తోందనడానికి ఆధారం దొరికిందని పోలీసులు భావిస్తున్నారు. కేతన్‌ను పెళ్లి చేసుకోవడానికి సియా ఇష్టపడకపోయినా.. వివాహం చేసు కోవాని కుటుంబసభ్యులు ఒత్తిడి చేయడంతో ఆమె ఈ దారుణానికి పాల్పడి ఉంటుందన్నారు. మరిన్ని విషయాలు తెలుసుకోవడానికి సియా, చేతన్‌ల ఫోన్ కాల్స్, చాట్స్, ఇతర డేటాను పరిశీలిస్తున్నామన్నారు. ప్రస్తుతం నిందితులు పోలీసుల కస్టడీలో ఉన్నారు.

## ట్రంప్‌నకు 321 వజ్రాల ఉంగరం



బ్రసెల్స్: అమెరికా 250వ స్వాతంత్ర్యోత్సవం సందర్భంగా బెల్జియంకు చెందిన వజ్రాల పరిశ్రమ... అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఓ అరుదైన బహుమతి అందజేసింది. 321 వజ్రాలు, 56 రత్నాలు, పచ్చలు పొదిగిన బంగారు ఉంగరాన్ని ఆయనకు పంపించింది. ట్రంప్ పేరును సూచించే టి అక్షరం, అమెరికా పతాకంలోని నక్షత్రాలు, చారలు ప్రముఖంగా కనిపించేలా ఈ ఉంగరాన్ని రూపొందించారు. వజ్రాల పరిశ్రమకు ప్రసిద్ధిగాంచిన యాంట్వెర్ప్ నగరంలో ఉంగరం తయారైంది. "ఈ అమూల్య ఉంగరాన్ని బహూకరించిన నా యాంట్వెర్ప్ మిత్రులకు కృతజ్ఞతలు" అని ట్రంప్ ప్రతిస్పందించారు.

## భక్తుల విశ్వాసానికి విఘాతం



దిల్లీ: అయోధ్యలోని రామ మందిరం విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆరెస్సెస్) శుక్రవారం తొలిసారి స్పందించింది. దుర దృష్టకరమైన విరాళాల చోరీని అసాధారణ ఘటనగా పరిగణించాలంది. దోషులుగా తేలినవారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది. "కోట్ల మంది భక్తుల త్యాగాలతో నిర్మితమైన అయోధ్య ఆలయంలో విరాళాల చోరీ ఉదంతం యావత్తు సమాజాన్ని, రామ భక్తుల్ని తీవ్రంగా కలచివేసింది. వారి విశ్వాసాన్ని తీవ్రంగా దెబ్బతీసింది. మాకు తీవ్ర ఆవేదనను, ఆగ్రహాన్ని కలిగించింది" అని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబలే పేర్కొన్నారు. నిందితులను గుర్తించి వారికి కఠిన శిక్షలు పడేలా సిట్ దర్యాప్తు కొనసాగాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని బలోపేతం చేయాలని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టుకు సూచించారు. దత్తాత్రేయ హోసబలే శుక్రవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. 'దర్యాప్తు కొనసాగుతున్న తరుణంలో హిందూ సమాజం సంయమనం పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనను ఆసరాగా చేసుకొని హిందూ ధర్మాన్ని, హిందూ సమాజాన్ని అపఖ్యాతిపాలు చేయాలని యత్నించే హిందూ వ్యతిరేక, దేశ వ్యతిరేక శక్తుల కుట్రల్ని తిప్పికొట్టాలని హోసబలే పిలుపునిచ్చారు. రామాలయ బాధ్యతలను పర్యవేక్షిస్తోన్న శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు కీలక సమావేశం ఈ నెల 6న జరగనుంది. ఈ భేటీలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, ట్రస్టీ అనిల్ మిశ్రాలకు షోకాజ్ నోటీసులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు ఆలయ వర్గాలు వెల్లడించాయి. విరాళాల చోరీపై దర్యాప్తు వేగవంతం చేసిన సిట్... గత ఐదేళ్ల కాలంలో ట్రస్ట్ నిర్వహించిన అన్ని ఆర్థిక లావాదేవీలను మరింత లోతుగా పరిశీలించాలని నిర్ణయించినట్లు తెలిసింది.

## ఉగ్రవాదుల జాబితాలో సయీద్ అల్లుడు



న్యూఢిల్లీ : మోస్ట్ వాంటెడ్ టెర్రరిస్టు, లష్కరే తాయిబా అధినేత హాఫీజ్ మహమ్మద్ సయీద్ అల్లుడు ఖలీద్ వాలీద్‌ను కేంద్ర హోం శాఖ 'ఉపా' చట్టం కింద ఉగ్రవాదిగా ప్రకటించింది. ఐదుగురు జవాన్లు సహా ఆరుగురిని 2016లో బలిగొన్న పాంపోర్ ఉగ్రదాడి వాలీద్ పనేనని భద్రతా బలగాలు గుర్తించాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే) అడ్డాగా కశ్మీర్‌లోని బలగాలపై దాడులకు పథకాలు రచించే వాలీద్‌ను 2012లోనే అమెరికా ఉగ్రవాదిగా ప్రకటిం చింది. ఇతనితోపాటు పాక్, పీవోకే కేంద్రంగా పనిచేస్తున్న మరో 22 మంది టాప్ కమాండర్లతో ఉగ్రవాద జాబితాను కేంద్ర హోం శాఖ విడుదల చేసింది. ఈ జాబితాలో ఆరుగురు భారత జాతీయులు కూడా ఉన్నారు. అయోధ్య రామాలయం, నాగ్‌పూర్ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం వద్ద భారీ పేలుళ్లకు కుట్ర చేసిన కేసులో ప్రధాన నిందితుడు, జైషే మహమ్మద్ అధినేత మసూద్ అజహార్ ముఖ్య అనుచరుడు ముసాదిక్‌ను కూడా కేంద్రం ఉగ్ర జాబితాలో చేర్చింది. జాబితాలోని భారత జాతీయుల్లో... ఫిర్దోస్ అహ్మద్ భట్ ఆయుధాల అక్రమ తరలింపులో కీలకంగా ఉన్నాడు. హరూన్ రషీద్ గవాయి లష్కరే తాయిబాలో చేరి మిలిటెంట్లకు అవసరమైన సహకారం అందిస్తున్నాడు. బిలాల్ అహ్మద్ మీర్ జిహాదీ కార్యకలాపాలను యువతలోకి తీసుకెళ్లడంలో కీలకంగా వ్యవహస్తున్నాడు. అబీద్ ఖయూమ్ లోనే లష్కరే కోసం విరాళాలు సేకరిస్తున్నాడు. నజీర్ అహ్మద్ గుజ్జార్ జమ్మూ యువతను లక్ష్యంగా చేసుకుని పనిచేస్తున్నాడు.

## 9 ఏళ్లకే భాగవత ప్రవచనకర్తగా..
## బాలిక సరికొత్త రికార్డ్



గోరఖ్‌పూర్: ఆధ్యాత్మిక జ్ఞానాన్ని సంపాదించడం, అందులో ప్రావీణ్యం పొందడం అంత సులువు కాదు. అలాంటి అసాధారణ మార్గంలో పయనించి అద్భుత ప్రతిభతో 9 ఏళ్ల చిన్నారి శ్వేతిమ మాధవ్ ప్రియ ప్రపంచ రికార్డు సాధించింది. ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌కు చెందిన శ్వేతిమ అంతర్జాతీయ భాగవత ప్రవచనకర్తగా ఆసియా బుక్ ఆఫ్ వరల్డ్‌లో చోటు సాధించింది. ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కురాలిగా గుర్తింపు పొందింది. 2017 ఫిబ్రవరి 16న జన్మించిన శ్వేతిమ.. చిన్న వయసు నుంచే ఆధ్యాత్మిక అంశాలను ఆసక్తిగా తిలకించడం మొదలుపెట్టింది. ఆరేళ్ల వయసులోనే శ్రీమద్భాగవత కథ చెప్పడం ప్రారంభించింది. ఇప్పటి వరకు 36 వారాల పాటు భాగవత కథా ప్రవచనాలు చెప్పడంతో పాటు, 100కు పైగా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాలు, నైతిక విలువల సందేశాన్ని ప్రజలకు చేరవేసింది. శ్వేతిమ చెప్పే భాగవత కథలు, ఆధ్యాత్మిక ప్రవచనాలకు పెద్ద సంఖ్యలో అభిమానులు ఉన్నారు.

## 2, 3 నెలల తర్వాతే పెట్రో ధరల తగ్గింపు
### కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పురి



న్యూఢిల్లీ : అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినప్పటికీ, దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించే పరిస్థితి లేదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురి స్పష్టం చేశారు. కనీసం మరో 2, 3 నెలల పాటు ముడిచమురు ధరలు ఇదేస్థాయిలో కొనసాగితేనే ధరల తగ్గింపుపై పునఃసమీక్షించే అవకాశం ఉందన్నారు. గురువారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం భారత రిఫైనరీలు రెండు నెలల క్రితం అధిక ధరలకు కొనుగోలు చేసిన చమురునే శుద్ధి చేస్తున్నాయని చెప్పారు. "తగ్గిన ప్రస్తుత ముడిచమురు ధరలు మరో 2, 3 నెలలు ఇలాగే కొనసాగితే అప్పుడు పరిస్థితిని సమీక్షిస్తాం. అయితే ధరలు తగ్గుతాయని ఇప్పుడే చెప్పడం ఊహాజనితమే అవుతుంది" అని మంత్రి అన్నారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పెరిగినప్పటికీ, దేశీయ ప్రభుత్వరంగ చమురు సంస్థలు ఆ భారాన్ని ప్రజలపై వేయలేదని తెలిపారు. దీంతో అవి జూన్ నెలాఖరు నాటికి రూ. 74,781 కోట్ల మేరకు నష్టపోయాయని వెల్లడించారు.

## రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్‌ను ఆర్‌టిఐ పరిధిలోకి తీసుకురావాలి : ఎంపి జాన్‌బ్రిట్టాస్



న్యూఢిల్లీ : రామజన్మభూమి తీర్థక్ష?త్ర ట్రస్ట్‌ను ఆర్‌టిఐ పరిధిలోకి తీసుకురావాలని సిపిఐ(ఎం) ఎంపి జాన్ బ్రిట్టాస్ సూచించారు. ఈ అంశంపై కేంద్రహోంమంత్రికి లేఖ రాశారు. ఈ వైఖరిని పున:పరిశీలించాలని ఆ లేఖలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ ట్రస్ట్‌ను కేంద్ర ప్రభుత్వం స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థగా ప్రకటించినంత మాత్రాన ఆర్‌టిఐ పరిధికి వెలుపల ఉంచలేమని ఆయన అన్నారు. ప్రభుత్వం ఆమోదించిన పథకం ద్వారా ఈ ట్రస్ట్ ఏర్పాటైందని, పార్లమెంటరీ చట్టం కింద సేకరించిన భూమిని కలిగి ఉందని అన్నారు. అలాగే ఈట్రస్ట్ పాలనాయంత్రాంగంలోకి ప్రభుత్వ ప్రతినిధులైన ఐఎఎస్ అధికారులను నామినేట్ చేశారని అన్నారు. ఆర్‌టిఐ చట్టంలోని సెక్ష?న్ 2(హెచ్) ప్రకారం.. సదరు ట్రస్ట్ " ప్రజా ప్రాధికార సంస్థ" కాదని పేర్కొంటూ సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ (సిఐసి) గతేడాది జూన్6న ఆదేశాలు ఇచ్చిందని అన్నారు. ఆ ఆదేశాలను ప్రస్తావిస్తూ.. ఆ నిర్ణయం ప్రధానంగా కేంద్ర హోంశాఖ తీసుకున్న వైఖరిపైనే ఆధారపడి ఉందని బ్రిట్టాస్ పేర్కొన్నారు. అలాగే, ఈ విషయంలో తన వైఖరి పున: పరిశీలించాలని ఆయన శాఖను కోరారు. ఈ సమస్య కేవలం ఒక ఆర్‌టిఐ దరఖాస్తుకు మాత్రమే పరిమితం కాదని బ్రిట్టాస్ వాదించారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ప్రభుత్వం ఆమోదించిన పథకం ద్వారా ఏర్పాటై, కేంద్ర ప్రభుత్వం నుండి ఆస్తిని పొందిన ఒక ట్రస్ట్, ఆర్‌టిఐ చట్టం నిర్దేశించిన జవాబుదారీతనం పరిధికి వెలుపల ఉండాలా అని ప్రశ్నించారు.అయోధ్య భూ వివాదానికి సంబంధించి 2019 నవంబర్ 9న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనంతరం చేపట్టిన ప్రభుత్వ చర్యలతోనే ఈ ట్రస్ట్ ఏర్పాటైందని అన్నారు.

# టీపీసీసీ ఓబీసీ డిపార్ట్ మెంట్ అన్ని స్థాయిల కమిటీలు



**ఆసిఫాబాద్,జూలై 05(నేటి మనదేశమ్ ప్రతినిధి):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ డిపార్ట్ మెంట్ అన్ని స్థాయిల కమిటీలు 6 తేదీ తర్వాత అందరిని సమన్వయం చేసుకుంటూ వేయడం జరుగుతుందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ డిపార్ట్ మెంట్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముత్తినేని రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ డిపార్ట్ మెంట్ ఓబీసీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అబ్జర్వర్ గా రాష్ట్ర చైర్మన్ వీర్లపల్లి శంకర్, కన్వీనర్లు లు డాక్టర్ కేతూరి వెంకటేష్, జూలూరు ధనలక్ష్మి లు నియమించడం జరిగిందన్నారు. ఈనెల 6వ తేదీన హైదరాబాద్ లోని గాంధీభవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు. అనంతరం జిల్లా లోని ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యేలు ముఖ్య నాయకులతో సమన్వయం చేసుకుంటూ టిపిసిసి ఓబిసి డిపార్ట్మెంట్ జిల్లా స్థాయి మండల స్థాయి గ్రామస్థాయి కమిటీలను నియమించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఆసక్తి కలిగిన వారి నుండి దరఖాస్తులు తీసుకొని హైదరాబాద్ గాంధీభవన్ అర్హులైన వారికి కమిటీలో అవకాశం కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ఓబీసీలను బలోపేతం చేయడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# శ్రీ వాసవి మాత ప్రయాణ ప్రాంగణం భూమి పూజ...





**ఆసిఫాబాద్,జూలై 05(నేటి మనదేశమ్ ప్రతినిధి):** కొమురం భీం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో రెబ్బెన మండలంలోని ఇందిరానగర్ గ్రామపంచాయతీ పరిధిలో నేషనల్ హైవే పక్కకి జిల్లా ఆర్యవైశ్య మహాసభ గౌరవ అధ్యక్షులు గుల్బం చక్రపాణి ఆధ్వర్యంలో శ్రీ వాసవి మాత ప్రయాణ ప్రాంగణం భూమి పూజ నిర్వహించడం జరిగినది. ఈ యొక్క భూమి పూజ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక కిరణ్ కుమార్ - పద్మావతి దంపతులచే ఇందిరానగర్ శ్రీ కనక దుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళీ దేవస్థాన ప్రధాన అర్చకులు దేవార వినోద్ స్వామి చే భూమి పూజ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ సభ్యులు మాట్లాడుతూ బస్సు షెల్టర్ నిర్మాణానికి దాదాపుగా రెండు లక్షల 50 వేలు రూపాయలు వ్యయంతో ప్రజల సౌకర్యార్థం రెబ్బెన మండల ఆర్యవైశ్య మహాసభ సహకారంతో నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి సహకరించిన ఇందిరానగర్ గ్రామ ప్రజలకి ఆర్యవైశ్య మహాసభ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో రెబ్బెన మండల ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు చిలువే రమేష్, మండల కోశాధికారి గోలి వెంకటేష్, రెబ్బెన మండల ఆర్యవైశ్య సభ్యులు కొలిపాక రమేష్, పుల్లూరు రమేష్,శ్రీ సిద్ధంశెట్టి లోకేష్, కోట నాగేశ్వరరావు,కొలిపాక వంశీకృష్ణ, మరియు ఇంద్రనగర్ మాజీ సర్పంచ్ దుర్గంతిరుపతి, మోడెమ్ తిరుపతి గౌడ్, మరియు ఇంద్ర నగర్ గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది...

# మారుతీ నగర్, మధురానగర్ కాలనీలలో పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్..

**సమస్యల పరిష్కారానికి హామీ..**



**అమీన్పూర్ ,జూలై 05 (నేటి మనదేశమ్):** అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని ప్రతి కాలనీని అభివృద్ధికి ప్రతీకగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తూ.. నిధులు కేటాయిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం బీరంగూడ డివిజన్ పరిధిలోని మారుతి నగర్, మధురా నగర్ కాలనీలో పర్యటించి.. ప్రజలతో నేరుగా సమావేశమయ్యారు. కాలనీలలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా కాలనీలు రోజురోజుకి అభివృద్ధి చెందిన మూలంగా పెరుగుతున్న జనాభాకి అనుగుణంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్లు పునర్నిర్మానం చేయాలని వారు ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరారు. ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పన కోసం నిధులు కేటాయిస్తున్నామని ఆయన తెలిపారు. పై రెండు కాలనీలలో ప్రధాన సమస్యలైన యుజిడి, వర్షపు నీటి కాలువలు, సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించాలని ఇంజనీరింగ్ విభాగం ఈఈ సురేష్ ను ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. అతి త్వరలో వీటి నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తామని హామీ ఇచ్చారు. బీరంగూడ శివాలయం కమాన్ వద్ద డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిఈ వెంకటరమణకు సూచించారు. నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే ప్రజల సమస్యలు అవగతమవుతాయని అధికారులకు తెలిపారు. ప్రతి కాలనీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల సైతం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్, సీనియర్ నాయకులు జగదీష్, రమేష్ గౌడ్, సునీత, లక్ష్మీకాంత్ రెడ్డి, దాసు, మల్లేష్, ఆయా కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

# రైతు భరోసా విడుదలపై సంబరాలు

**-సీఎం,మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం**



**ఆదిలాబాద్ జులై 05 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** రైతు భరోసా నిధుల విడుదలను స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి.కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం క్యాంపు కార్యాలయ ఆవరణలో కార్యక్రమం జరగగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా నిధులు విడుదల చేయడం ద్వారా రైతులకు పెద్ద భరోసా కల్పించిందని తెలిపారు.రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.ఎకరానికి రూ.12 వేల రైతు భరోసా,రుణమాఫీ వంటి పథకాలు రైతులకు అండగా నిలుస్తున్నాయని అన్నారు.రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో జమ కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు,జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి,నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి,మునిగెల విఠల్,దాసరి ఆశన్న ,ఎం.ఏ. షకీల్,తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి..

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్**




**.ఆసిఫాబాద్,జూలై 05(నేటి మనదేశమ్ ప్రతినిధి):** ఏఐటియుసి జిల్లా నాలుగో మహాసభలు ఈనెల 26వ తేదీన ఆసిఫాబాద్లోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో జరుగుతాయని,జిల్లాలోని కార్మికులు,కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ పిలుపునిచ్చాడు.ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ డిపో కమిటీ సమావేశం యూనియన్ ఉపాధ్యక్షులు జాడి లక్ష్మణ్ గారి అధ్యక్షతన ఆసిఫాబాద్లోని ఎస్టియు భవన్లో జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో వెంటనే విలీనం చేసి, అపాయింట్మెంట్ డేట్ ను ప్రకటించి,ఆర్టీసీ కార్మికుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు,గుర్తింపు సంఘం ఎన్నికలు వెంటనే నిర్వహించాలని, ఆర్టీసీ కార్మికులపై అధికారుల వేధింపులు వెంటనే ఆపాలని,రోజురోజుకీ ఆర్టీసీ కార్మికులపై అధికారుల వేధింపులు ఎక్కువ అవుతున్నాయని అధికారులు వేధింపులు ఆపాకుంటే ఏఐటీయూసీఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. జజూ ఎన్నికలు నిర్వహించాలని,బ్రీత్ ఎనలైజర్ మిషన్ తో కార్మికులను ఇబ్బందులకు గురి చేయొద్దని,ప్యాసింజర్స్ గ్రీటింగ్స్ తో కార్మికుల మనోభావాలను దెబ్బతీయొద్దని అన్నారు.ఆర్టీసీ కార్మికులకు కనీస పెన్షన్ 25000/-చెల్లించాలని,ఋణల పేరుతో యాజమాన్యం కార్మికులను శ్రమదోపిడి గురి చేస్తుందని,లీవులు కూడా ఇవ్వడం లేదని ఆ పద్ధతి వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు,ఎంప్లాయిస్ యూనియన్ సలహాదారుడు దివాకర్ గౌడ్,చైర్మన్ మల్లికార్జున్, డిపో సెక్రటరీ ఏల్పుల అశోక్ సహాయ కార్యదర్శి నరేష్,సునీల్,సుప్రీత్, గా.తిరుపతి, రాజలింగ్, వెంకటేశు తోపాటూ తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**బొల్లారంలో ఘనంగా పోచమ్మ, నల్ల పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు**







**బొల్లారం - జులై 5- నేటి మన దేశమ్** దేవాలయాలు ఆధ్యాత్మికతకు, భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాల పరిరక్షణకు నిలయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం బొల్లారం డివిజన్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ, నల్ల పోచమ్మ ఆలయాల్లో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. దేవాలయాలు ప్రజల్లో భక్తి, నైతిక విలువలు, సామాజిక ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధి ద్వారా గ్రామాలు, పట్టణాల్లో ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలోపేతం అవుతుందని, భావితరాలకు మన గొప్ప సంస్కృతి, సంప్రదాయాలను అందించేందుకు దేవాలయాలు వేదికలుగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భజరంగ్‌లాల్‌ను పరామర్శించిన ఏఎంసీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి



**ఆదిలాబాద్ జూలై 05 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** ప్రముఖ సీనియర్ వ్యాపారవేత్త భజరంగ్‌లాల్ అగ్రవాల్‌ను ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి శనివారం పరామర్శించారు.ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్న భజరంగ్‌లాల్ అగ్రవాల్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,ఆయన త్వరగా పూర్తిస్థాయిలో కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా భజరంగ్‌లాల్ అగ్రవాల్ కుమారుడు,యువ వ్యాపారవేత్త ప్రతిక్ అగ్రవాల్‌తో పాటు దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్,బోరంచు శ్రీకాంత్ రెడ్డికి పూల బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం వారు పరస్పరం ఆప్యాయంగా పలకరించుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

# మందమర్రి లోని 10వ వార్డు ఓటర్లకు ఎస్ ఐ ఆర్ సమగ్ర సవరణ.



**మందమర్రి ,జూలై 05 (నేటి మనదేశమ్):** మందమరి పట్టణంలో గల పదవ వార్డులోని 46వ బూతులు ఓటర్లకు ఎస్ ఐ ఆర్. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముగించారు. చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు అలాగే గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు మందమర్రి పట్టణంలో ఓటరుకు సమన్వయంగా అధికారులు ఇచ్చిన పత్రాలను ఎలా పూజించాలో వారు వివరిస్తూ ఇంటింటికి తిరుగుతూ ఓటర్కు అర్థమయ్యేలా వివరిస్తూ పత్రాలను అందజేశారు. ఎవరైనా మిస్ అయితే ఆన్లైన్లో ఓటు హక్కు అప్లై చేసుకునే అవకాశం కూడా ఉందని దానిని పోటు రాని ప్రతి ఒక్క వ్యక్తి నమోదు చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని వారు వివరించారు. జులై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు ఉన్న అభ్యర్థులు అధికారుల వద్దకు వచ్చి వారి సలహాల మేరకు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. ఎస్ ఐ ఆర్. సమగ్ర సర్వే పైన ఎవరు అపోహలు పెట్టుకోవద్దని ఏమన్నా డౌట్స్ ఉంటే అధికారుల వద్దకు వచ్చి సలహాలు సూచనలు తీసుకోవాల్సిందిగా వారు ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ కాంగ్రెస్ మహిళా టౌన్ ప్రెసిడెంట్ గడ్డం రజిని ఎండి. శమీమా లక్ష్మి అలాగే వార్డు సభ్యులు. తదితరులు పాల్గొన్నారు,

# మహిళలు సాధికారత వైపు అడుగులు వేయాలి.

**నిరక్ష్యరాస్యతను రూపు మాపాలి.**

**-వయోజన విద్యాశాఖ రాష్ట్ర సంచాలకులు ఏ శ్రీనివాస్ రెడ్డి.**



**మందమర్రి ,జూలై 05 (నేటి మనదేశమ్):** మహిళలు మహిళా సాధికారత వైపు అడుగులేయాలని వయోజన విద్యాశాఖ రాష్ట్ర సంచాలకులు ఏ శ్రీనివాసరెడ్డి అన్నారు. వయోజన విద్యాశాఖ జిల్లా ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మంచిర్యాల సఖి వారి సహకారంతో వంద రోజుల్లో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న శిక్షకులకు కుట్టు శిక్షణ పరీక్షను శనివారం స్థానిక సి ఈ ఆర్ క్లబ్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏ శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం సభా కార్యక్రమాలు ఆయన మాట్లాడుతూ మహిళలు కొట్టు శిక్షణ నైపుణ్యాలను పెంచుకొని పూర్తిస్థాయిలో వినియోగం చేసుకోని ఆర్థికంగా ఎదగాలని ఆయన అన్నారు. మహిళలు చదువు నిర్లక్ష్యం చేయరాదని మధ్యలో మానేసిన చదువుకునేందుకు ఓపెన్ 10వ తరగతి ఓపెన్ ఇంటర్ ఓపెన్ డిగ్రీ లు పూర్తి చేసేందుకు ప్రయత్నించాలని ఆయన కోరారు. చదువుకున్న మహిళలు చదువురాని వారికి స్వచ్ఛందంగా విద్యను నేర్పించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. అనంతరం పరీక్ష పత్రాలను విడుదల చేసారు. వయోజన విద్యాశాఖ నిజామాబాద్ జిల్లా డైరెక్టర్ పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో జిల్లా కలెక్టర్ మరియు అధికారుల సహకారంతో ఈ శిక్షణ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు 100 రోజులు విజయవంతంగా నడిచాయని వారు పేర్కొన్నారు. మహిళలను సాధికారత వైపు మళ్లించేందుకు కుట్టు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. మహిళల్లో నైపుణ్యాలను పెంపొందించేకునేందుకు శిక్షణ కార్యక్రమాలను వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నామని మంచిర్యాల ప్రాజెక్టు ఆఫీసర్ ఎం. శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమానికి సఖి క్లబ్ అడ్మినిస్ట్రేటర్, డిఆర్పి బండ శాంకరి, సుమన్ లు అధ్యక్షత వహించగా కుట్టు శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, ఆర్గనైజర్ ఉప్పులేటి నరేష్, శిక్షకురాలు ఉప్పులేటి శారద తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పోచమ్మ, మహాలక్ష్మి విగ్రహ ప్రతిష్ఠాపనలు..

**-ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్**

**ఆదిలాబాద్ 05 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** పట్టణంలోని ఖుర్షీదుపూర్‌లో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన,ధోబీ కాలనీలో మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలను ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో



పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు.ఈ కార్యక్ర మాలకు ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చే శారు.ఈ సం దర్భంగా ప్రజలంతా ఆయురారోగ్యాలు,సుఖశాంతులు ,సిరిసంపదలతో జీవించాలని ఆకాంక్షించారు.జిల్లాలో పాడిపంటలు సమృద్ధిగా పండుతూ రైతులు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే పాయల్ శంకర్‌ను శాలువాతో సత్కరించారు.కార్యక్రమంలో నాయకులు ఎగ్రాల నరేష్, సాయి,భరత్,సచిన్,గంగాధర్,ఆదిత్య ,దేవన్న ,సంతోష్ ,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ప్రజాప్రభుత్వం మేర(దర్జీ) కులానికి అండగా ఉంటుంది

## - ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య

**నా గెలుపు లో కీలకంగా మేర(దర్జీ) కులం ఉంది - బీర్ల అయిలయ్య**




**యాదాద్రి భువనగిరి ,జూలై 05 (నేటి మనదేశమ్):** యాదగిరిగుట్ట పట్టణంలో నిర్మించిన మేరు కుల సంక్షేమ భవనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు,మేర కార్పొరేషన్ చైర్మన్ వెంకట్ రాజాం ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బీర్ల అయిలయ్య గారికి మేరు కుల సంక్షేమ భవనం ట్రస్ట్ చైర్మన్ పురుషోత్తం ట్రస్ట్ సభ్యుల తో కలసి ఘన స్వాగతం పలికారు..అనంతరం భవనంలో నిర్మించిన బ్యాంకెట్ హాల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు..ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ.. మేరకుల సోదరులు ఎంతో కష్టపడి ఈ యొక్క మేర సంక్షేమ భవనం నిర్మాణం చేసుకోవడం చాలా గొప్ప విషయం అన్నారు... ఈ ప్రజా ప్రభుత్వంలో అన్ని కులాలకు పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ ప్రజా పాలన లో మేరకుల కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ నియమించడం చాలా సంతోషం అన్నారు గత ప్రభుత్వాలు మేరకులాన్ని పట్టించుకోలేదని ఈ ప్రజా ప్రభుత్వంలో పెద్ద పీట వేస్తున్నారు తెలిపారు..మేరకుల ట్రస్టు సభ్యులు కోరిన విధంగా ఈ భవనం సమీపంలో సిసి రోడ్డు నిర్మాణానికి 10 లక్షల రూపాయలు నిధులు ఇస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో మేర కార్పొరేషన్ కు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.మేరు కుల దర్జీ వృత్తి మన సంస్కృతి, సంప్రదాయాలను, వస్త్రధారణను కాపాడుతున్న గొప్ప వృత్తి అన్నారు.ప్రతి పండుగ, పెళ్లి, శుభకార్యంలో దర్జీల సేవలు ఎంతో ముఖ్యమైనవని,ఆధునిక కాలంలో రెడీమేడ్ దుస్తుల వల్ల దర్జీలకు సవాళ్లు పెరిగినా, నాణ్యతతో కూడిన కుట్టు పనికి ఎప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు.యువత ఆధునిక ఫ్యాషన్ డిజైనింగ్, డిజిటల్ టైలరింగ్, బుటిక్ నిర్వహణ వంటి కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు.మహిళలు కూడా కుట్టు శిక్షణ ద్వారా స్వయం ఉపాధి సాధించి కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడవచ్చన్నారు.ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, రుణాలు, కుట్టు మిషన్ల పంపిణీ వంటి పథకాలను వినియోగించుకోవాలన్నారు,మన వృత్తిని గౌరవంగా భావించి, నాణ్యమైన సేవలతో కొత్త తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు..మేరు సమాజ అభివృద్ధికి విద్య, నైపుణ్యం, ఐక్యత, స్వయం ఉపాధి అనే నాలుగు స్తంభాలు బలోపేతం చేయాలన్నారు.

# భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వైద్య సిబ్బందిని వెంటనే నియమించాలి.. సీపీఐ(ఎం) ధర్నా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 06, (నేటి మనదేశమ్),**భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది కొరతను వెంటనే భర్తీ చేసి ఆసుపత్రి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ మాట్లాడుతూ, ప్రజలు రోగాల బారిన పడితే ఆసుపత్రికి వస్తారని, ప్రస్తుతం ఆసుపత్రికే “రోగం” వచ్చిందని విమర్శించారు. 65 మంది వైద్యులు ఉండాల్సిన ఆసుపత్రిలో కేవలం 18 మంది మాత్రమే, 55 మంది నర్సింగ్ సిబ్బంది ఉండాల్సిన చోట 20 మంది మాత్రమే విధులు నిర్వహించడం వల్ల ప్రజలకు నాణ్యమైన వైద్యం అందడం లేదని అన్నారు.సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రులు ఏజెన్సీ వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. 200 పడకల ఆసుపత్రిలో సర్జన్ లేకపోవడంతో అత్యవసర శస్త్రచికిత్సల కోసం రోగులను కొత్తగూడెంకు తరలించాల్సిన పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.సీపీఐ(ఎం) భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ, గతంలో రాష్ట్ర నాయకులు ఆసుపత్రి సమస్యలపై ప్రభుత్వానికి లేఖ రాసినా స్పందన లేదని విమర్శించారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఆసుపత్రి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారిల్లి సంతోష్ కుమార్, డి. సీతాలక్ష్మి, ఇరుప అనసూయ, నాదెండ్ల లీలావతి, జీవనజ్యోతి, కనకశ్రీ, కొలగాని రమేష్, ఎస్.డి. ఫిరోజ్, సంద్ర భూపేంద్ర, చుక్క మాధవరావు, అజయ్ కుమార్, చట్ల శ్రీనివాసరావు, ఏ. రత్నం, కుంజ శ్రీనివాస్, డీవైఎఫ్ఐ నాయకులు సతీష్ బాబు, ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్రతో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్ ఎఫ్ ఏ ఈ ఈ. 8వ అఖిల భారత మహాసభలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎంపీ పోరిక బలరాం నాయక్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :జూలై 5: పినపాక నియోజకవర్గం (నేటి మన దేశమ్ ప్రతినిధి)** కొత్తగూడెం జిల్లాఅశ్వాపురం గౌతమి నగర్ లోని తరంగిణి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ఎంప్లాయీస్ (ఎన్ ఎఫ్ ఏ ఈ ఈ) 8వ అఖిల భారత మహాసభ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లిఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, దేశ అభివృద్ధిలో అణుశక్తి రంగ ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ఎంప్లాయీస్ ( ఎన్ ఎఫ్ ఏ ఈ ఈ ) సేవలను ఆయన అభినందించారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తున్న ఎన్ ఎఫ్ ఏ ఈ ఈ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.అలాగే, అశ్వాపురంలోని హెవీ వాటర్ ప్లాంట్‌కు సంబంధించిన స్థానిక సమస్యలను, స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాల్సిన అవసరాన్ని మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వ స్థాయిలో చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రస్తావించిన హెవీ వాటర్ ప్లాంట్‌కు సంబంధించిన స్థానిక సమస్యలను కేంద్ర ప్రభుత్వంతో పాటు సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సంక్షేమం, స్థానిక ప్రజల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ముఖ్య నాయకులు, అశ్వాపురం మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, ఎంప్లాయిస్, తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్‌లో సీఎస్ఆర్ నిధులతో ఓపెన్ జిమ్ ప్రారంభం



**కరీంనగర్, జూలై 5: నేటి మన దేశమ్ ప్రతినిధి** నగరంలోని రెండో డివిజన్ పరిధిలోని తీగలగుట్టపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న అపార్ట్‌మెంట్ ఆవరణలో సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో, మలయప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవం అనంతరం మేయర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య పరిరక్షణతో పాటు యువతలో శారీరక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ప్రతి కాలనీలో ఇలాంటి సౌకర్యాలు అవసరమని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నిరంతరం సహకరిస్తున్నారని పేర్కొన్నారు.మలయప్ప ఫౌండేషన్ సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.కార్యక్రమంలో అపార్ట్‌మెంట్ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్టాండ్‌లో అపరిశుభ్రతపై సీపీఎం ధర్నా

**వారం రోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే ఆర్ఎం కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరిక**



**మహబూబ్‌నగర్ ,జూలై 05 (నేటి మనదేశమ్):** మహబూబ్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్‌లో నెలకొన్న అపరిశుభ్ర పరిస్థితులు, దుర్వాసన, ట్రాఫిక్ సమస్యలపై ఆదివారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులు బస్టాండ్‌ను సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించి, సమస్యల పరిష్కారానికి సంబంధించిన వినతిపత్రాన్ని కంట్రోలర్ ఆంజనేయులుకు అందజేశారు.ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ.. నూతనంగా నిర్మించిన కాంప్లెక్స్ కింద మద్యం సేవించే వారి అడ్డాగా మారడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బస్టాండ్ ఆవరణ మొత్తం అపరిశుభ్రంగా మారి, మరుగుదొడ్లు, బాత్‌రూమ్‌ల నుంచి మురుగు నీరు బయటకు రావడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోందని తెలిపారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.బస్టాండ్‌లో గుంతలు ఏర్పడి ప్రమాదాలకు నిలయంగా మారిందని, జగ్జీవన్‌నగర్, అంబేద్కర్‌నగర్ వైపున బహిరంగ మూత్ర, మల విసర్జన కారణంగా కాలనీవాసులు, ప్రయాణికులు దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న మూత్రశాలలను తొలగించి పరిశుభ్రత చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.క్యాంటీన్ నుంచి వెలువడే మురుగు నీరు, మూసుకుపోయిన డ్రైనేజీలు, వర్షపు నీరు కలిసి బస్టాండ్‌ను దుర్వాసనకు కేంద్రంగా మార్చాయని విమర్శించారు. అలాగే బస్టాండ్ ముందు అధిక సంఖ్యలో ఆటోలు నిలిపివేయడం, ముఖ్యంగా రేవా హోటల్ వద్ద ఆటోలను నిలపడం వల్ల ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారి బస్సుల రాకపోకలకు ఆటంకం కలుగుతోందని పేర్కొన్నారు.ఆర్టీసీ యాజమాన్యం, ట్రాఫిక్ పోలీసులు, రెవెన్యూ, సివిల్ పోలీసు అధికారులు వెంటనే స్పందించి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. వారం రోజుల్లో సమస్యలను పరిష్కరించకుంటే ఆర్ఎం కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు నల్లవెల్లి కురుమూర్తి, సీనియర్ నాయకులు కమరలి, వరద గాలన్న, రాజ్‌కుమార్, భాస్కర్, రవి, కృష్ణ, ఎల్లప్ప, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి

**- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**- ఘనంగా అంబేద్కర్ సంఘం బోనాల ఉత్సవం..**



**, రాజన్న సిరిసిల్ల, జులై 05: నేటి మన దేశమ్ ప్రతినిధి** వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పోచమ్మ బోనాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక కౌన్సిలర్లు కుమ్మరి శంకర్, కుమ్మరి శిరీష--శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం ప్రతినిధులతో కలిసి ఆయన బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుల్కం రాజు వార్డు ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పశు సంపద వృద్ధి చెంది, పట్టణంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలతో పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్థానిక భక్తులు, అంబేద్కర్ సంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తుమ్ మధు, ఏఎంసీ వైస్ చైర్మన్, స్థానిక నాయకులు, వార్డు ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తుమ్ మధు, కుమ్మరి శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనకరపు రాకేష్, కాంగ్రెస్ నాయకులు మైలారం రాము, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ

**-జిల్లాలో 1,44,945 మంది రైతులకు రూ.243.56 కోట్ల సాయం- కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ జులై 05 (నేటి మన దేశమ్ ప్రతినిధి.**రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సాగు ప్రారంభ దశలో ఆర్థిక చేయూత అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న రైతు భరోసా వానాకాలం 2026 పథకం కింద పెట్టుబడి సాయాన్ని అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసినట్లు కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 1,44,945 మంది రైతుల ఖాతాల్లో రూ.243.56 కోట్ల పెట్టుబడి సాయం జమ చేసినట్లు వెల్లడించారు.అలాగే రైతులకు అవసరమైన సమాచారం సకాలంలో చేరేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నియోజకవర్గాల వారీగా ఆదిలాబాద్‌లో 39,161 మంది రైతులకు రూ.66.04 కోట్లు,బోథ్‌లో 77,736 మంది రైతులకు రూ.125.95 కోట్లు, ఖానాపూర్‌లో 62,632 మంది రైతులకు రూ.75.30 కోట్లు జమ చేసినట్లు వివరించారు.రైతు భరోసా పథకం అమలులో పారదర్శకతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు.క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తకుండా వ్యవసాయ, రెవెన్యూ ,బ్యాంకింగ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న ఆయన,పథకాల ప్రయోజనాలు పూర్తిగా రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

# రోమా వాసనతో గంజాయి గుట్టురట్టు

**-రామ్‌నగర్‌లో గంజాయి స్వాధీనం.. యువకుడిపై కేసు నమోదు**



**ఆదిలాబాద్ జూలై 05 (నేటి మన దేశమ్ ప్రతినిధి.**నార్కోటిక్ జాగిలం ‘రోమా’ చాకచక్యంతో పట్టణంలో గంజాయి నిల్వ బయటపడింది.రామ్‌నగర్ ప్రాంతంలో పోలీసులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 13 ప్యాకెట్లలో ఉన్న సుమారు 39 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని ఓ యువకుడిపై కేసు నమోదు చేశారు.జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సీసీఎస్ బృందం ఆదివారం నార్కోటిక్ జాగిలం ‘రోమా’తో కలిసి రామ్‌నగర్ ప్రాంతంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టింది.ఈ సందర్భంగా రోమా వాసన ఆధారంగా ఓ ఇంటిని గుర్తించగా,గోడెం ఆకాశ్ నివాసంలో సోదాలు నిర్వహించారు.తనిఖీల్లో 13 ప్యాకెట్లలో సుమారు 39 గ్రాముల గంజాయి లభ్యమవడంతో వాటిని స్వాధీనం చేసుకుని నిందితుడిపై కేసు నమోదు చేశారు.అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్-100 లేదా 8712659973 వాట్సాప్ నంబర్‌కు తెలియజేయాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ తనిఖీల్లో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్,మావల ఎస్సై రాజశేఖర్ రెడ్డి,నార్కోటిక్ జాగిలం హ్యాండ్లర్ రమేష్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం..



**పాపన్నపేట, జూలై: 05 (నేటి మన దేశమ్)**అప్రోచ్ రోడ్ నిర్మాణానికై నిధులు మంజూరు చేసిన మెదక్ ఎమ్మెల్యే పాలాభిషేకం చేసిన మండల నాయకులు కార్యకర్తలు. మండల పరిధిలోని ముద్దాపురం గ్రామం పరిధిలో మెదక్,కామారెడ్డి,జిల్లాలను కలుపుతూ మంజీరా నదిపై కట్టిన బ్రిడ్జి ఏళ్లుగా వృధాగా మారింది కామారెడ్డి వైపు అప్రోచ్ రోడ్డు పూర్తికాగా. నిధులు లేక మెదక్ జిల్లా వైపు మధ్యలోనే నిలిచి పోయింది దీంతో బ్రిడ్జి పై రాకపోకలు లేక కోట్లలో ప్రజాధనం వృధా అయ్యింది మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన ప్రభుత్వం పాపన్నపేట మండలం వైపు అప్రోచ్ రోడ్ నిర్మాణానికై 22.50 కోట్ల నిధులు మంజూరు చేయడంతో ఆదివారం మండల కేంద్రం లోని ప్రధాన చౌరస్తా వద్ద మండల అధ్యక్షులు నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పని నేడు ప్రజాప్రభుత్వం చేసిందని అంతేకాకుండా ఏడుపాయల ఆలయానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. మున్నందు ఎమ్మెల్యే మైనపల్లి గారి నాయకత్వం మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ మల్లప్ప, నాయకులు శ్రీకాంత్ తప్ప, గౌస్ పాషా, వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published and Owned by K.S. Rangasayi and published from # 5-5-426, M.J. Road, Hyderabad and
Printed at SKYLINE PRESS, # D.No. 5-5-426, M.J. Road, Hyderabad - 500 001 . Ph: 24734846, 9701891645, E-mail: netimanadesam96@gmail.com